సామవేద భాష్యమ్

సంస్కృతభాష్యం, ఆంధ్రటీకాతాత్పర్యం, ఆంగ్లభావార్థసహితం



షష్ఠ సంపుటము

వేదధర్మ ప్రచార ట్రస్టు (రి)

హైదరాబాద్ - 500 060. ఆం.ప్ర.


వేదమాత
ఋగ్వేదము
వేదమాత
యజుర్వేదము
ఓమ్
అగ్ని మహర్షి
వాయు మహర్షి
వేదమాత
సామవేదము
వేదమాత
అథర్వణవేదము
ఆదిత్య మహర్షి
అంగిరస మహర్షి



వేదమాత



గాయత్రీమహామంత్రము - గురుమంత్రము

ఋషిః - విశ్వామిత్రః, దేవతా - సవితా, ఛందః - గాయత్రీ, స్వరః - షడ్జః ॥



ఓం భూర్భువస్స్వః । తత్సవితుర్వరేణ్యం

భర్గో దేవస్య ధీమహి । ధియో యో నః ప్రచోదయాత్ ॥

ఋ.3.62.10., యజు.3.35, 22.9, 30.2, 36.3, సామ.1462.



భావార్థము:- ఓ సచ్చిదానంద స్వరూపా! నీ దివ్యము వరేణ్యమునైన శుద్ధవిజ్ఞాన స్వరూపమును మేము నిత్యము మా హృదయమున ధ్యానింతుము. మాకు సద్బుద్ధినిచ్చి సత్కర్మల నాచరించునట్లు అనుగ్రహింపుము.

సకల జ్ఞాన-వర ప్రదాయిని 'వేదమాత' ప్రార్థన

ఓం స్తుతా మయా వరదా వేదమాతా ప్రచోదయన్తాం। పావమానీ ద్విజానాం ఆయుః ప్రాణం ప్రజాం పశుం కీర్తిం ద్రవిణం బ్రహ్మవర్చసం మహ్యం దత్త్వా వ్రజత బ్రహ్మలోకమ్ ॥ అథర్వ 19-71-1

భావార్థము:- వరములనిచ్చు ఓ వేదమాతా! మేము నిన్ను ప్రతినిత్యము మా హృదయమునందు ధ్యానించెదముగాక! నీవు మాకు దివ్యజీవనమగు ఆయువును, ప్రాణమును, సత్సంతానమును, పాడిపంటలను, కీర్తిని, ధనమును మరియు బ్రహ్మవర్చస్సును ఇచ్చి తదనంతరము శాశ్వతమగు బ్రహ్మలోకమును అనగా మోక్షానందమును ప్రసాదించుము.

వేదం - జీవన నాదం

మానవులందరూ వేదమును చదువవచ్చును

ఓం యథేమాం వాచం కల్యాణీ మావదాని జనేభ్యః ।

బ్రహ్మరాజన్యాభ్యాం శూద్రాయ చార్యాయ చ స్వాయ చారణాయ ॥ యజు. 26-2

పరమేశ్వరుడు ఇట్లు ఉపదేశించుచున్నాడు. ఓ మానవులారా! నేను ఎట్లు ఈ సమస్త మానవులకొరకు సంసార సుఖమును, ముక్తిజ్ఞానమును ప్రసాదించునట్టి కళ్యాణప్రదమగు ఋగ్వేదాది చతుర్వేదవాణిని ఉపదేశించుచున్నానో అటులనే మీరును ఈ చతుర్వేదములను సంపూర్ణముగా అధ్యయనం చేసి అందరికీ ఉపదేశింపుడు. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర, అతిశూద్రులకును, వారి సేవకులకును, అన్ని వర్ణముల స్త్రీలకును అనగా మానవులందరికిని ఈ నాలుగు వేదములను ప్రసాదించితిని. అనగా మానవులందరు కుల, మత, ప్రాంత, వర్ణ, వర్గాది భేదములు లేకుండా వేదములను చదువుచు - చదివించుచు, వినుచు - వినిపించుచు జ్ఞానవిజ్ఞానములను వృద్ధిపరచుకొంటూ సదా దుఃఖములనుండి దూరులై అమృతానందమును పొందవలయునని అర్థము.

వేదధర్మ ప్రచార ట్రస్టు ప్రచురణలు

సంపూర్ణ 'సామవేద భాష్యమ్' : 6 సంపుటములు (3000 పుటలు)

ప్రథమ ముద్రణ :

శాలివాహన శకం	: 1934 శ్రీ నందననామ సం॥ర కార్తీక మాసం
క్రీ.శ.	: డిసెంబర్, 2012
విక్రమాబ్దము	: 2070
దయానందాబ్దము	: 189
ప్రథమ ముద్రణ ప్రతులు	: 2012 (5000 సెట్లు)
సర్వ హక్కులు	: వేద ధర్మ ప్రచార ట్రస్టు (రి), హైదరాబాద్
ముద్రణ	: దత్తసాయి గ్రాఫిక్స్, లకిడికాపూల్, హైదరాబాద్ - 4 ఫోన్ : 040-23305235, సెల్ : 9849500235.
బైండింగ్	: కోరుడు సంపత్, స్వప్న బైండింగ్ వర్క్స్, దిల్‌సుఖ్‌నగర్, 9949302259
వెల	: రూ॥ 1500/- (6 సంపుటములకు కలిపి) (పోస్టేజి అదనము)

తిరుమల-తిరుపతి దేవస్థానముల వారి పేపరు సహాయముతో ముద్రించబడినది

ప్రతులకు :

1. **వేదధర్మ ప్రచార ట్రస్టు (రి),**
ఆర్యసమాజమందిరం, 2-127, బాదం కాంప్లెక్స్ చైతన్యపురి క్రాస్‌రోడ్డు,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ - 500060. సెల్ : 94412 00322; 98495 83929

2. **విశాలాంధ్ర బుక్ హౌస్** (అన్ని బ్రాంచిలలో) హైదరాబాద్,
విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, అనంతపురం, హన్మకొండ,
కాకినాడ, తిరుపతి. ఫోన్ : 040-24744580

ओ३म्

विद्यामार्तण्डेन आचार्य रामनाथवेदालङ्कारेण निर्मितम्

सामवेद भाष्यम्

संस्कृतान्ध्राङ्ग्लभाषासमन्वितम्

षष्ठो भागः

आन्ध्रानुवादकः
'चतुर्वेदभाष्यानुवादभास्करः'
श्री वेदानन्द सरस्वती स्वामी

परिष्कर्ता - सम्पादकश्च
सिद्धान्तालङ्कारः, विद्याभूषणः, आर्षविद्याविनोदः
आचार्य मर्रि कृष्णारेड्डी, M.A., M.Ed., Ph.D.

वेदधर्म प्रचार ट्रस्ट, हैदराबाद-60.
2012





THE SAMAVEDA BHASHYAM

with

Vidyamartanda Ramanatha Vedalankara's Commentary

VOLUME - 6

Translated in English by:

Acharya DHARMA DEVA VIDYAMARTANDA VIDYA VACHASPATI

Translated in to Telugu

By


Shri VEDANANDA SARASWATI SWAMI

Editor

Acharya MARRI KRISHNA REDDY, M.A; M.Ed, Ph.D

Veda Dharma Prachara Trust, Hyderabad-60.

2012






విద్యామార్తండేన ఆచార్య రామనాథవేదాలంకారేణ నిర్మితమ్

సామవేద భాష్యమ్

(సంస్కృతభాష్యం, ఆంధ్రటీకాతాత్పర్యం, ఆంగ్లభావార్థసహితం)

షష్ఠ సంపుటము

అనువాదకర్త

'చతుర్వేదభాష్యానువాదభాస్కర' - శతాధికగ్రంథకర్త

శ్రీ వేదానంద సరస్వతీస్వామి

(పండిత లోక మలహరి సిద్ధాంతాచార్యులు)

పరిష్కర్త - సంపాదకులు


సిద్ధాంతాలంకార, విద్యాభూషణ, ఆర్షవిద్యావినోద

ఆచార్య మట్టి కృష్ణారెడ్డి, M.A., M.Ed., Ph.D.

తిరుమల-తిరుపతి దేవస్థానముల వారి పేపరు సహాయముతో ముద్రించబడినది

వేదధర్మ ప్రచార ట్రస్టు (రి), హైదరాబాద్-60

2012




సామవేద భాష్యమ్

షష్ఠ సంపుటము




౧౫౨౯. ఋషిః - కేతురాగ్నేయః । దేవతా - అగ్నిః । ఛన్దః - గాయత్రీ । స్వరః - షడ్జః.

అథ పునరపి పరమేశ్వరో నృపతిశ్చ ప్రార్థ్యతే.

౧౨ ౩ ౨ ౩౧ ౨ ౩ ౧ ౨ర ౩౧౨
౧౫౨౯. ఆగ్నే స్థూరం రయిం భర పృథుం గోమన్త మశ్వినమ్ ।
౩౨ఉ ౩౧౨ ౩౨
అఙ్ధి ఖం వర్తయా పవిమ్ ॥ ౩ ॥

౩ ౨ ౩౨ ౩ ౨ ౧౨ర ౩౧౨
ప.వి:– ఆ । అగ్నే । స్థూరమ్ । రయిమ్ । భర । పృథుమ్ । గోమన్తమ్ । అశ్వినమ్।
౩ ౨ ౩౧ ౨ ౩౨
అఙ్ధి । ఖమ్ । వర్తయ । పవిమ్ ॥ ౩ ॥

పదార్థః-హే **అగ్నే** అగ్రనాయక జగదీశ్వర రాజన్ వా! త్వమ్ **గోమన్తమ్** అన్తః ప్రకాశయుక్తం ధేనుపృథివ్యాదియుక్తం వా, **అశ్వినమ్** ప్రాణసమ్పద్ యుక్తం ప్రశస్త తురంగమయుక్తం వా, **పృథుమ్** సువిశాలమ్, **స్థూరమ్** సుస్థిరమ్ **రయిమ్** ఐశ్వర్యమ్ **ఆభర** ఆహర. **ఖమ్** హృదయాకాశం రాష్ట్రాకాశం వా **అఙ్ధి** తామసికతామపసార్య నిర్మలం కురు. అన్తః శత్రూణాం బాహ్యశత్రూణాం వా విధ్వంసనాయ **పవిమ్** పవిత్రభావం వజ్రాయుధం వా **వర్తయ** ప్రయుంక్ష్వ. ॥ ౩॥

భావార్థః-యథా జగదీశ్వరః సర్వానాన్తరాన్ విఘ్నాన్ శత్రూంశ్చ వినాశ్యాన్తరాత్మానం పవిత్రం కరోతి తథైవ రాష్ట్రస్య రాజా బాహ్యానుపద్రకారిణో హత్వా రాష్ట్రం నిష్కణ్టకం కుర్యాత్. ॥ ౩ ॥

౧౫౨౯. ఈ మంత్రములో మరల పరమేశ్వరుడు మరియు రాజు విషయమే కలదు.

పదార్థము :-(అగ్నే) అగ్రనాయకుడవగు ఓ పరమాత్మా, లేక రాజా! నీవు (గోమన్తమ్) అంతఃప్రకాశముతో గూడిన, లేక గోసంపదలు, పృథివి మున్నగువానితో (అశ్వినమ్) ప్రాణసంపాదనతో గూడిన, లేక శ్రేష్ఠమగు అశ్వములతో గూడిన (పృథుమ్) అతివిశాలమగు (స్థూరమ్) అతిస్థిరమగు (రయిమ్) ఐశ్వర్యములను (ఆభర) ప్రదానమొనర్చుము (ఖమ్) హృదయాకాశమును, లేక రాష్ట్రమును ఆకాశమును (అఙ్ధి) తామసికత్వమును త్రుంచివేసి నిర్మలమొనర్చివేయుము. అంతఃశత్రువులను, మరియు బాహ్యశత్రువులను విధ్వంసమునకై (పవిమ్) పవిత్రత, లేక శస్త్రాస్త్రములను (వర్తయ) ప్రయోగమొనర్చుము.॥ ౩ ॥

భావార్థము :-పరమేశ్వరు డెటుల ఆంతరిక విఘ్నములు, శత్రువులను నష్టమొనర్చి అంతరాత్మను పవిత్రమొనర్చునో, అటులనే రాష్ట్రముయొక్క రాజు బాహ్య ఉపద్రవకారులను నష్టమొనర్చి రాష్ట్రమును నిష్కంటక మొనర్చవలెను.॥ ౩ ॥

1529. O God! bring us wealth of knowledge secure, also vast wealth in horses and in kine or the wealth of power of the senses of perception and action. Purify our heart and make our speech impressive and effective. || 3 ||

౧౫౩౦. ఋషిః - కేతురాగ్నేయః । దేవతా - అగ్నిః । ఛన్దః - గాయత్రీ । స్వరః - షడ్జః.

అథ పునస్తమేవ విషయమాహ.

౨ ౩ ౧౨ ౩ ౨ ౩ ౧ ౨ర
౧౫౩౦. అగ్నే నక్షత్రమజరమా సూర్యం
౩ ౨ ౨ ౩ ౨ ౩ ౧ ౨
రోహయో దివి । దధజ్జ్యోతిర్జనేభ్యః ॥ ౪ ॥

౧ ౨ర ౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౧ ౨ర ౩
ప.వి:- అగ్నే । నక్షత్రమ్ । అజరమ్ - అ - జరమ్ । ఆ । సూర్యమ్ । రో
౩ ౨ ౧ ౨ర ౧ ౨ర ౧౨ర
హయః । దివి । దధత్ । జ్యోతిః । జనేభ్యః ॥ ౪ ॥

పదార్థః-ప్రథమః పరమాత్మపరః. హే **అగ్నే** జ్యోతిర్మయ ప్రకాశక జగన్నేతః పరమాత్మన్! **జనేభ్యః** జాతేభ్యః ప్రాణిభ్యః **జ్యోతిః** ప్రకాశమ్ **దధత్** ప్రయచ్ఛన్ సన్ త్వమ్ **నక్షత్రమ్** గతిమయమ్, స్వధురి పరిభ్రమన్తమ్. [నక్షత్రాణి నక్షతేర్గతికర్మణః. నిరు... ౩ ।౨౦.] **అజరమ్** ఆసృష్టేరద్యావధి అజీర్ణమ్ **సూర్యమ్** ఆదిత్యమ్ **దివి** ఆకాశే **ఆ రోహయః** ఆరోహితవానసి.

ద్వితీయః నృపతిపరః. హే **అగ్నే** రాష్ట్రనాయక రాజన్ **జనేభ్యః** ప్రజాభ్యః **జ్యోతిః** విద్యాప్రకాశం విద్యుత్ప్రకాశం చ **దధత్** జనయన్ త్వమ్ **నక్షత్రమ్** గతిమన్తమ్, **అజరమ్** జీర్ణతారహితమ్ **సూర్యమ్** విద్యాయా ధర్మస్య చ ఆదిత్యమ్ **దివి** రాష్ట్రగగనే **ఆరోహయః** ఆరోహితవానసి. ॥ ౪ ॥

భావార్థః-యథా పరమేశ్వరో గగనే వస్తుత ఏవ సూర్యం జనయతి తథైవ యో రాజా రాష్ట్రే పరావిద్యాయా అపరావిద్యాయా ధర్మస్య చ ప్రకాశం కరోతి సోఽపి సూర్యమివ జనయతీత్యుచ్యతే. ॥ ౪ ॥

౧౫౩౦. ఈ మంత్రములో మరల పై విషయమే కలదు.

పదార్థము :-మొదట పరమాత్మ పక్షములో :-(అగ్నే) జ్యోతిర్మయుడవు, ప్రకాశకుడవు, జగన్నాయకుడవు నగు ఓ పరమాత్మా! (జనేభ్యః) ఉత్పన్నప్రాణులకొరకు (జ్యోతిః) ప్రకాశమును (దధత్) ప్రదానమొనర్చుచు (నక్షత్రమ్) గతిశీలమగు తన ఇరుసు, అనగా అక్షాంసరేఖపై భ్రమణమొనర్చుచు (అజరమ్) సృష్ట్యారంభమునుండి నేటివరకు జీర్ణముగానట్టి (సూర్యమ్) సూర్యుని (దివి) ఆకాశములో (ఆరోహయః) స్థాపించియుంచినాడు.

రెండవది రాజుపక్షములో :- (అగ్నే) రాష్ట్రనాయకుడవగు ఓ రాజా! (జనేభ్యః) ప్రజలకొరకు (జ్యోతిః) విద్యాప్రకాశము మరియు విద్యుత్ ప్రకాశమును (దధత్) ప్రదానమొనర్చుచు నీవు (నక్షత్రమ్) గతిమంతుడగు (అజరమ్) జీర్ణముగానట్టి అనగా క్షీణించని (సూర్యమ్) విద్య మరియు ధర్మ మను సూర్యుని (దివి) రాష్ట్రగగనములో (ఆరోహయః) అధిరోహింపజేసి యుంచినాడు.॥ ౪ ॥

భావార్థము :-పరమేశ్వరు డెటుల ఆకాశములో వాస్తవముగనే సూర్యుని ఉత్పన్నమొనర్చునో, అటులనే ఏ రాజు రాష్ట్రములో పరావిద్య, అపరావిద్య మరియు ధర్మమును ప్రకాశపరచునో అటులనే ఆయనకూడ జ్ఞానసూర్యుని ఉత్పన్నమొనర్చినవాడే యగునుకదా! ॥ ౪ ॥

1530. O God! Thou hast made the Sun, the eternal star, to mount the sky, giving the boon of light to men. || 4 ||

౧౫౩౧. ఋషిః - కేతురాగ్నేయః । దేవతా - అగ్నిః । ఛన్దః - గాయత్రీ । స్వరః - షడ్జః.

అథ పునరపి పరమాత్మానం నృపతిం చ సమ్బోధయతి.

౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨
౧౫౩౧. అగ్నే కేతుర్విశామసి ప్రేష్ఠః శ్రేష్ఠ ఉపస్థసత్ ।
౧ ౨ ౩ ౨ఉ ౩ ౧ ౨
బోధా స్తోత్రే వయో దధత్ ॥ ౫ ॥

౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ర ౧ ౨ర ౩ ౨ ౩
ప. విః- అగ్నే । కేతుః । విశామ్ । అసి । ప్రేష్ఠః । శ్రేష్ఠః । ఉపస్థసత్ - ఉపస్థ-
౨ ౧ ౨ర ౩ ౨ ౧ ౨ర ౧ ౨ర
సత్ । బోధ । స్తోత్రే । వయః । దధత్ ॥ ౫ ॥

పదార్థః-హే **అగ్నే** అగ్రనాయక జగదీశ్వర నృపతే వా! త్వమ్ **విశామ్** ప్రజానామ్ **కేతుః** జ్ఞానప్రదః, **ప్రేష్ఠః** ప్రియతమః, **శ్రేష్ఠః** ప్రశస్యతమః, **ఉపస్థసత్** సమీపే విద్యమానశ్చ **అసి** వర్తసే. త్వమ్ **స్తోత్రే** స్తుతి కర్త్రే రాష్ట్రభక్తాయ వా **వయః** ధనాన్నాయుష్యాదికమ్ **దధత్** ప్రయచ్ఛన్ తమ్ **బోధ** బోధయ, నిత్యం కర్తవ్యం ప్రతి జాగరూకం కురు. ॥ ౫ ॥

భావార్థః-యథా జగదీశ్వరః సర్వేషాం జ్ఞానప్రదః ప్రియతమః ప్రశస్యతమః సుఖసమ్ప్రప్రదాతాఽఽయుష్యకరో జాగరయితా చ వర్తతే తథైవ నృపతినా భావ్యమ్.॥ ౫॥

౧౫౩౧. ఈ మంత్రములో మరల పరమాత్మ మరియు రాజునుగూర్చి సంబోధించబడినది.

పదార్థము :-(అగ్నే) అగ్రనాయకులగు ఓ జగదీశ్వరా! మరియు రాజా! మీరు (విశామ్) ప్రజలయొక్క (కేతుః) జ్ఞానప్రదాత (ప్రేష్ఠః) అత్యధిక ప్రియమైన (శ్రేష్ఠః) శ్రేష్ఠులు మరియు (ఉపస్థసత్) సమీపమునందే విద్యమానమై (అసి) ఉన్నావు. నీవు (స్తోత్రే) స్తుతికర్తవు, రాష్ట్రభక్తులకొరకు (వయః) ధనము, అన్నము, వాయువు మున్నగువానిని (దధత్) ప్రదానమొనర్చుచు వాని (బోధ) బోధను ప్రదానమొనర్చుము. నిరంతరము కర్తవ్యములయెడ జాగరూకులనుగ నొనర్చుము.॥ ౫ ॥

భావార్థము :- జగదీశ్వరు డెటుల అందరికి జ్ఞానదాత, ప్రియతముడు, ప్రశస్తతముడు, సుఖ సంపదల- ప్రదాత, ఆయువునిచ్చువాడు మరియు జాగ్రత్తపరచువాడై యున్నాడో, అటులనే రాష్ట్రమునందు రాజుకూడ ఉండవలెను.॥ ౫ ॥

1531. Thou art giver of light to men Thou art Dearest and the Best Being Omnipresent Lord Sweetest and Nearest Give wisdom to us O Lord, Lead our path to Noble life To enable us to shun strife. || 5 ||

౧౫౩౨. ఋషిః - విరూప ఆఙ్గిరసః । దేవతా - అగ్నిః । ఛన్దః - గాయత్రీ । స్వరః - షడ్జః.

తత్ర ప్రథమా ఋక్ పూర్వార్చికే ౨౭ క్రమాఙ్కే పరమాత్మపక్షే సూర్యపక్షే చ వ్యాఖ్యాతా. అత్రాగ్ని తత్త్వస్య మహత్త్వముచ్యతే.

౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ర ౩ ౨ ౩ ౨
౧౫౩౨. అగ్నిర్మూర్ధా దివః కకుత్పతిః పృథివ్యా అయమ్ ।
౩ ౧ ౨ర
అపాం రేతాంసి జిన్వతి ॥ ౧ ॥

౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩౧ ౧౨ర ౩ ౨ ౩ ౨ ౩ ౨
ప. విః- అగ్నిః । మూర్ధా । దివః । కకుత్ । పతిః । పృథివ్యాః । అయమ్ । అపామ్।
౧౨ర ౩
రేతాంసి । జిన్వతి ॥ ౧ ॥

పదార్థః- అగ్నిః అగ్నిరేవ దేహే **మూర్ధా** మస్తిష్కమస్తి, అగ్నిప్రధానత్వాన్మస్తిష్కస్య, అయమేవ సూర్యరూపేణ **దివః** ద్యులోకస్య **కకుత్** రాజా అస్తి, **అయమ్** అయమేవ పార్థివాగ్నిరూపేణ **పృథివ్యాః** భూమేః **పతిః** పాలకోఽస్తి. అగ్నిరేవ **అపామ్** ఉదకానామ్ **రేతాంసి** సూక్ష్మానవయవాన్ **జిన్వతి** భూమేరన్తరిక్షం ప్రతి అన్తరిక్షాచ్చ భూమిం ప్రతి ప్రేరయతి, వృష్టినిమిత్తం భవతీత్యర్థః. ॥ ౧ ॥

అత్రైకస్యాగ్నేరనేకధోల్లేఖే విషయభేదనిబన్ధన ఉల్లేఖాలఙ్కారః. ॥ ౧ ॥

భావార్థః- అగ్నిరేవ హి సర్వస్య చేతనా చేతనాత్మకస్య జగతః స్థితినిబన్ధనమ్. స ఏవవహ్నివిద్యుదాదిత్యజాఠరాగ్నిప్రాణాగ్నివాడవాగ్న్యాదిరూపేణానేకధా విద్యమానో ఽస్మానుప - కరోతి, యథాహ శ్రుతిః - ఏక ఏవాగ్నిర్బహుధా సమిద్ధః (ఋ. ౮ । ౫౮ । ౨) ఇతి. ॥ ౧ ॥

అపామ్ - వ్యాపనశీలాయాః ప్రకృతేః, జలానాం కర్మణాం వా, రేతాంసి - వీర్యాణి కర్మఫలాని వా ॥౧॥

౧౫౩౨. ఈ మొదటి ఋచయొక్క వ్యాఖ్య పూర్వార్చికయందలి ౨౭౨వ మంత్రముపై పరమాత్మ మరియు సూర్యునిపక్షములో చేయబడినది. ఇప్పుడిచ్చట అగ్నితత్త్వమహత్వమునుగూర్చి వర్ణించబడుచున్నది.

పదార్థము :-(అగ్నిః) శరీరమునందగ్నియే (మూర్ధా) మస్తిష్కమువలెనున్నది. ఇదియే సూర్యరూపములో (దివః) ద్యులోకమునకు (కకుత్) రాజుగ నున్నది (అయమ్) ఇదియే పార్థివాగ్నిరూపములో (పృథివ్యాః) పృథివికి (పతిః) పాలనకర్తయై యున్నది. అగ్నియే (అపామ్) జలముల (రేతాంసి) సూక్ష్మావయవములను (జిన్వతి) భూమినుండి అంతరిక్షమువైపు మరియు అంతరిక్షమునుండి భూమివైపునకు ప్రేరితమొనర్చును. అనగా వర్షములకు కారణమగుచుండును.॥ ౧ ॥

ఇచ్చట ఒకే అగ్ని అనేకరూపములలో ఉల్లేఖనమగు కారణమున విషయభేద నిబంధన ఉల్లేఖాలంకారము గలదు.॥ ౧ ॥

భావార్థము :-అగ్నియే సకల చేతన, అచేతనజగత్తుయొక్క స్థితికి కారణమైయున్నది. అదియే పార్థివాగ్ని, విద్యుత్తు, బడబానలము, సూర్యుడు, జాఠరాగ్ని, ప్రాణాగ్ని మున్నగు రూపములలో అనేక విధములుగ విద్యమానమగుచు మనకు ఉపకారమొనర్చుచున్నది అని శ్రుతిచెప్పుచున్నది. [ఏకం ఏవాగ్నిర్బహుధా సమిద్ధః ఋ.౮-౫౮-౨.]॥ ౧ ॥

1532. Omniscient God is like the Head of heaven. He is also the Lord of the earth. He quickens the waters' seed i.e., causes the rain to flow through lightning and feeds all creatures in all worlds. He is the Prime Mover of the inert matter. He is the Giver of the fruits of all actions. || 1 ||

౧౫౩౩. ఋషిః - విరూప ఆఙ్గిరసః । దేవతా - అగ్నిః । ఛన్దః - గాయత్రీ । స్వరః - షడ్జః.

అథ పరమాత్మాగ్ని విషయమాహ.

౧ ౨౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧౨ ౩క ౨ర
౧౫౩౩. ఈశిషే వార్యస్య హి దాత్రస్యాగ్నే స్వః పతిః ।
౩ ౨ ౩ ౨౩ ౧౨
స్తోతాస్యాం తవ శర్మణి ॥ ౨ ॥

౧ ౨ర ౧౨ర ౩ ౧౨ ౩క ౨ ౩ ౧౨
ప.వి:- ఈశిషే । వార్యస్య । హి । దాత్రస్య । అగ్నే । స్వః । పతిః । స్వ౩రితి।
౩ ౨ ౩ ౧౨ర ౧౨ర
పతిః । స్తోతా । స్యామ్ । తవ । శర్మణి ॥ ౨ ॥

• **పదార్థః**-హే **అగ్నే** జగన్నాయక విశ్వవన్ద్య సర్వవిత్ సర్వాన్తర్యామిన్ తేజోమయ కరుణాకర పరమేశ! **స్వః పతిః** ఆనన్దస్య దివ్యప్రకాశస్య చాధిపతిః త్వమ్ **వార్యస్య** వరణీయస్య, **దాత్రస్య** దాతవ్యస్య ఐశ్వర్యస్య **ఈశిషే హి** ఈశ్వరోఽసి ఖలు. **శర్మణి** త్వదీయ శరణప్రాప్తినిమిత్తమ్ అహమ్ **తవ** త్వదీయః **స్తోతా** గుణకర్మ స్వభావానాం కీర్తయితా **స్యామ్** భవేయమ్. ॥ ౨ ॥

భావార్థః-పరమాత్మనో గుణకర్మస్వభావానాం చిన్తనాదాంశికరూపేణ మానవోఽపి తథా విధో భవితుం శక్నోతి. ॥ ౨ ॥

౧౫౩౩. ఈ మంత్రములో పరమాత్మాగ్నివిషయము కలదు.

పదార్థము :-(అగ్నే) జగన్నాయక, విశ్వవంద్య, సర్వజ్ఞ, సర్వాంతర్యామి, తేజస్వి, దయాళువు నగు ఓ పరమేశ్వరా! (స్వః పతిః) ఆనందము మరియు దివ్యప్రకాశమున కధిపతివగు నీవు (వార్యస్య) వరించదగిన (దాత్రస్య) దాతవు మరియు ఐశ్వర్యముల (ఈశిషే హి) స్వామివి (శర్మణి) నీ శరణమును పొందుటకు నేను (తవ) నీయొక్క (స్తోతా) గుణకర్మస్వభావములను కీర్తన మొనర్చువాడను (స్యామ్) అగుదునుగాక! ॥ ౨ ॥

భావార్థము :-పరమాత్మయొక్క గుణ, కర్మ, స్వభావముల చింతనమొనర్చుటవల్ల అంశికరూపములో మనుష్యులుకూడ అట్లు కాగలుగుదురు.॥ ౨ ॥

1533. O God! Thou as Lord of light rulest over choicest gifts. May I Thy singer always remain in Thy eternal happiness, under Thy Shelter. || 2 ||

౧౫౩౪.ఋషిః - విరూప ఆఙ్గిరసః । దేవతా - అగ్నిః । ఛన్దః - గాయత్రీ । స్వరః - షడ్జః.

అథ పునః పరమాత్మాగ్నివిషయ ఉచ్యతే.

౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర
౧౫౩౪. ఉదగ్నే శుచయస్తవ శుక్రా భ్రాజన్త ఈరతే ।
౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
తవ జ్యోతీంష్యర్చయః ॥ ౩ ॥

३ ౧ ౨ర ౧ ౨ర ౩ ౨ ౧ ౨ర ౩ ౧ ౨ర
ప.విః- ఉత్ - అగ్నే । శుచయః । తవ । శుక్రాః । భ్రాజన్తః । ఈరతే । తవ।
౧ ౨ర ౩ ౧ ౨
జ్యోతీంషి । అర్చయః ॥ ౩ ॥

పదార్థః- హే **అగ్నే** తేజోమయ పరమాత్మన్! **తవ** త్వదీయాః, త్వద్రచితా ఇత్యర్థః **శుచయః** పవిత్రాః, **శుక్రాః** దీప్తాః, **భ్రాజన్తః** భ్రాజమానాః **అర్చయః** విద్యుత్సూర్యాదిప్రభాః

తవ జ్యోతీంషి త్వదీయాని తేజాంసి **ఉదీరతే** ఉద్గమయన్తి, ద్యోతయన్తి. [ఉక్తం చ ఋషిణా - న తత్ర సూర్యో భాతి న చన్ద్ర తారకం నేమా విద్యుతో భాన్తి కుతోఽయమగ్నిః. తమేవ భాన్తమనుభాతి సర్వం తస్య భాసా సర్వమిదం విభాతి. కఠ. ౫-౧౫ఇతి.] ॥ 3 ॥

భావార్థః- బ్రహ్మాణ్డేఽస్మిన్ వహ్నివిద్యుత్సూర్యతారకాదీని యాన్యపి జ్యోతీంషి సన్తి తాని సర్వాణి మిలిత్వాపి బ్రహ్మణో మహాజ్యోతిషః కణికామపి ప్రకటయితుం నాలం భవన్తి. ॥ 3 ॥

అస్మిన్ ఖణ్డే పరమాత్మ నృపత్యోరగ్నితత్త్వస్య చ వర్ణనాదేతత్ఖణ్డస్య పూర్వఖణ్డేన సంగతిరస్తి.

౧౫౩౪. ఈ మంత్రములో మరల పరమాత్మాగ్నియొక్క విషయము కలదు.

పదార్థము :- (అగ్నే) తేజస్వివగు ఓ పరమేశ్వరా! (తవ) నీవు రచించినట్టి (శుచయః) పవిత్ర (శుక్రాః) ప్రదీప్తము (భ్రాజన్తః) మెరయుచుండునట్టి (అర్చయః) విద్యుత్తు, సూర్యుడు మున్నగువాని ప్రభలు (తవ జ్యోతీంషి) నీయొక్క జ్యోతులను (ఉదీరతే) ప్రకాశపరచుచున్నవి.॥ 3 ॥

ఉపనిషత్తు ఋషియును 'పరమేశ్వరుని ప్రకాశముయెదుట సూర్యచంద్రులప్రకాశముగాని, నక్షత్రముల ప్రకాశముగాని, విద్యుత్తుప్రకాశముగాని లెక్కలోనివికావు. ఆయన ప్రకాశముచేతనే ఇదంతయును ప్రకాశించుచున్నది అని చెప్పినారు. (కఠో.౫-౧౫).॥ 3 ॥

భావార్థము :- ఈ బ్రహ్మాండమునందు అగ్ని, విద్యుత్తు, సూర్యుడు, నక్షత్రములు మున్నగు నవన్నియు కలిసియును బ్రహ్మజ్యోతియొక్క ఒక్కకిరణమును కూడ ప్రకాశపరచుసామర్థ్యము గలవికావు.॥ 3 ॥

ఈ ఖండములో పరమాత్మ, రాజు మరియు అగ్నితత్త్వముయొక్క వర్ణన యుండుటచే ఈ ఖండమునకు పూర్వఖండముతో సంబంధముగలదని ఎరుగవలెను.

1534. Upward O God, rise Thy flames (of knowledge) pure and resplendent, blazing high, the lustres, fair effulgences. We glorify Thee. || 3 ||

పదునాల్గవ అధ్యాయమునందలి నాల్గవఖండము ముగిసినది.

పదునాల్గవ అధ్యాయము కూడ ముగిసినది.

ఏడవ ప్రపాఠకమందలి మొదటి సగము ముగిసినది.



అథ పఞ్చదశోఽధ్యాయః. సప్తమే ప్రపాఠకే ద్వితీయోఽర్ధశ్చ

పదియైదవ అధ్యాయము

౧౫౩౫. ఋషిః - గోతమో రాహూ గణః। దేవతా - అగ్నిః. ఛన్దః - గాయత్రీ. స్వరః - షడ్జః.

తత్రాదౌ పరమాత్మ విషయే ప్రశ్నానుత్థాపయతి.

౧౫౩౫. కస్తే జామిర్జనానామగ్నే కో దాశ్వధ్వరః ।
కో హ కస్మిన్నసి శ్రితః ॥ ౧ ॥

ప.వి:- కః । తే । జామిః । జనానామ్ । అగ్నే । కః । దాశ్వధ్వరః - దాశు- అధ్వరః । కః । హ । కస్మిన్ । అసి । శ్రితః ॥ ౧ ॥

పదార్థః-హే **అగ్నే** జగన్నాయక పరమేశ! **జనానామ్** జాతానాం మానవానాం మధ్యే **కః తే జామిః** కస్తవ బన్ధుః సహాయకః అస్తి, ఇతి కాకుః, న కోఽపీత్యర్థః. **కః** జనానాం మధ్యే కః **దాశ్వధ్వరః** దాశుః తుభ్యం ఫలప్రదః అధ్వరః యజ్ఞః యస్య తాదృశః అస్తి? అత్రాపి కాకుః, న కోఽపీత్యర్థః. యతః సర్వే స్వలాభాయైవ యజ్ఞం కుర్వన్తి, న త్వల్లాభాయ. **కః హ** త్వం కోఽసి ఖలు? **కస్మిన్ శ్రితః అసి** కస్మిన్ ఆశ్రితో విద్యసే? అన్త్యయోః ప్రశ్నయోరుత్తరమప్య త్రైవాన్తర్నిహితమ్ త్వమ్ **కః** కమనీయః, సర్వాతిక్రాన్తః, సుఖస్వరూపశ్చ అసి, ఇతి. [కః కమనో వా క్రమణో వా సుఖో వా. నిరు. ౧౦।౨౩.] కిఞ్చ, కస్మిన్నసి శ్రితః ఇతి కాకుః. న కస్మిన్నపీత్యర్థః, ఆత్మనిర్భరత్వాత్. ॥ ౧ ॥

అత్ర కాకువక్రోక్తిరలఙ్కారః, తృతీయే ప్రశ్నే చ శ్లేషః. యద్వా మన్త్రోఽయం గూఢోత్తరరూపా ప్రహేలికా. ॥ ౧ ॥

భావార్థః-సర్వేభ్యో మహాన్ పరమేశ్వరో జగత్సృష్టిపాలనాయ కమపి సహాయకం బన్ధుం కమప్యాశ్రయదాతారం వా నాపేక్షతే. నాపి చ కస్యాపి కేనాపి కార్యేణ స్వకీయం లాభమీహతే. ॥ ౧ ॥

౧౫౩౫. ఈ మొదటి మంత్రములో పరమాత్మవిషయములో ప్రశ్నించబడినది.

పదార్థము :-(అగ్నే) జగన్నాయకుడవగు ఓ పరమేశ్వరా! (జనానామ్) ఉత్పన్నమైన మానవులమధ్య (కః తే జామిః) నీకు సహాయకబంధువు లెవరున్నారు? అనగా ఎవరును లేరు (కః)

మనుష్యులమధ్య (దాశ్వధ్వరః) ఎవని యజ్ఞము నీ కొరకేదైన ఫలమునిచ్చునది కలదా? అనగా ఏదియునులేదు. ఏలన, మనుష్యులెల్లరును తమ లాభముకొరకే యజ్ఞములనొనర్చెదరు. నీకొరకు మాత్రముకాదు (కః హ) నీ వెవరవు? (కస్మిన్ శ్రితః అసి) ఎవరి ఆశ్రయమందున్నావు? ఈ చివరి రెండు ప్రశ్నలకు సమాధాన మేమన, నీవు (కః హ) నిశ్చయముగనే మనోహరుడవు, అందరికంటె ముందుండువాడవు మరియు సుఖ స్వరూపుడవు (కస్మిన్ అసి శ్రితః) భళారే! నీ వెవరి ఆశ్రయమున్నైన నుండగలవాడవా? అనగా లేదు. ఏలన నీవు ఆత్మ నిర్భరుడవుగదా!.॥ ౧ ॥

భావార్థము :-సర్వమునకు గొప్పవాడగు పరమేశ్వరుడు జగత్తును నడుపు విషయమునందు ఏ సహాయకబంధువును గాని, ఆశ్రయదాతనుగాని అపేక్షించడు. మరియు ఎవరి సంబంధమైన, ఏ కార్యమునందైనను తన లాభమును కాంక్షించడు.॥ ౧ ॥

1535. Who among men O God, is worthy of being reckoned as Thy kinsman, who can perfectly offer Thee nonviolent spiritual sacrifice! Who knows Thy real essence and on whom art Thou dependent? On none in the world. || 1 ||

౧౫౩౬. ఋషిః – గోతమో రాహూగణః । దేవతా – అగ్నిః । ఛన్దః – గాయత్రీ । స్వరః – షడ్జః.

అథ పరమాత్మగుణాన్ వర్ణయతి.

౨ ౩ ౧ ౨ర౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨
౧౫౩౬. త్వం జామిర్జనానామగ్నే మిత్రో అసి ప్రియః ।
౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
సఖా సఖిభ్య ఈడ్యః ॥ ౨ ॥

౩ ౨ ౧ ౨ర ౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౩
ప.వి:- త్వమ్ । జామిః । జనానామ్ । అగ్నే । మిత్రః – మి – త్రః । అసి ।
౨ ౧ ౨ర ౩ ౧ ౨ర ౩ ౧ ౨ర
ప్రియః । సఖా – స – ఖా । సఖిభ్యః – స – ఖిభ్యః । ఈడ్యః ॥ ౨ ॥

పదార్థః-హే **అగ్నే** జగన్నాయక పరమేశ! **త్వమ్** సర్వహితచిన్తకః త్వమ్ **జనానామ్** జాతానాం మానవానాం మద్ధ్యే **జామిః** సహాయకో బన్ధుః **ప్రియః మిత్రః** ప్రియః సఖా చ **అసి** భవసి. **సఖిభ్యః** యే త్వయా సహ సఖ్యం స్థాపయన్తి తేభ్యః **ఈడ్యః** స్తుత్యః **సఖా** సుహృద్ భవసి. ॥ ౨ ॥

భావార్థః-పరమేశ్వరస్య కశ్చిత్ సహాయకో నాస్తి, ప్రత్యుత పరమేశ్వర ఏవ పరేషాం సహాయకో బన్ధుః ప్రియః సుహృచ్చ జాయతే. ॥ ౨ ॥

౧౫౩౬. ఈ మంత్రములో పరమాత్మయొక్క గుణముల వర్ణనకలదు.

పదార్థము :-(అగ్నే) జగన్నాయకుడవు నగు ఓ పరమేశ్వరా! (త్వమ్) ఎల్లర హితచింతకుడవగు నీవు (జనానామ్) ఉత్పన్నమనుష్యుల (జామిః) సహాయకబంధువు (ప్రియః మిత్రః) మరియు ప్రియమిత్రుడవు (అసి) ఐయున్నావు (సఖిభ్యః) నీ మైత్రిని కోరువారికి (ఈడ్యః) స్తుతించదగిన (సఖా) మిత్రుడవై యుందువు.॥ ౨ ॥

భావార్థము :-పరమేశ్వరున కెవ్వరును సహాయకులుగాని, బంధువులుగాని యుండరు. ఏలన ఆ పరమేశ్వరుడే ఇతరులకు సహాయకుడు, బంధువు మరియు పరమమిత్రుడునై యున్నాడు.॥ ౨ ॥

1536. Thou art our Kith and Kin Thou art our Dearest Friend. Thou art our Friend worthy of praise Do us Lord always raise. || 2 ||

౧౫౩౭. ఋషిః – గోతమో రాహూగణః । దేవతా – అగ్నిః । ఛన్దః – గాయత్రీ । స్వరః – షడ్జః.

అథ పరమాత్మానం ప్రార్థయతే.

౧ ౨ ౩ ౧ ౨ర౩ ౧ ౨ ౩౨ ౩ ౨
౧౫౩౭. యజా నో మిత్రావరుణా యజా దేవాఀ ఋతం
౩ ౨ ౨౩ ౨ ౩ ౧ ౨ర
బృహత్ । అగ్నే యక్షి స్వం దమమ్ ॥ ౩ ॥

౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౧౨ర ౧ ౨ర ౩౨ ౩ ౨
ప. వి:- యజ । నః । మిత్రా – మి – త్రా । వరుణా । యజ । దేవాన్ । ఋతమ్ ।
౩ ౨ ౧ ౨ర ౧ ౨ర ౧౨ర
బృహత్ । అగ్నే । యక్షి । స్వమ్ । దమమ్ ॥ ౩ ॥

పదార్థః-హే **అగ్నే** జగన్నియన్తః పరమేశ! త్వమ్ **నః** అస్మభ్యమ్ **మిత్రావరుణా** మిత్రావరుణౌ, మిత్రం మైత్రీగుణం వరుణం దోషనివారకం గుణం చ **యజ** ప్రదేహి. **దేవాన్** అన్యాన్ దివ్యాన్ గుణాన్ **బృహత్ ఋతమ్** మహత్ సత్యఞ్చ **యజ** ప్రదేహి. అపి చ **స్వం దమమ్** స్వకీయం దమనగుణమపి **యక్షి** ప్రదేహి ॥ ౩ ॥

భావార్థః-యః పరమేశ్వరః సర్వేషాం గుణానామాకరోఽస్తి సోఽస్మభ్యమపి దివ్యాన్ గుణాన్ ప్రయచ్ఛేత్. ॥ ౩ ॥

౧౫౩౭. ఈ మంత్రములో పరమాత్మనుగూర్చి ప్రార్థించబడినది.

పదార్థము :-(అగ్నే) జగన్నాయకుడవునగు ఓ పరమేశ్వరా! నీవు (నః) మాకొరకు (మిత్రావరుణా) మైత్రిగుణములను మరియు దోషనివారణగుణములను (యజ) ప్రదానమొనర్చుము (దేవాన్) ఇతర దివ్యగుణములను (బృహత్ ఋతమ్) మరియు మహా సత్యమును (యజ)

ప్రదానమొనర్చుము. తోడ్తో (స్వం దమమ్) నీయొక్క దుష్టదమన గుణములనుకూడ (యక్షి) ప్రదానమొనర్చుము.॥ 3 ॥

భావార్థము :- ఏ పరమేశ్వరుడు సర్వగుణసంపన్నుడో, అట్టి దివ్యగుణములను మాకుగూడ ప్రదానమొనర్చుగాక! ॥ 3 ॥

1537. O God! Bring to us teachers and preachers who are friendly to all and destroyers of the darkness of ignorance. Bring to our great sacrifice (of knowledge) the enlightened truthful persons. Grant to us Thy perfect peace and bliss. || 3 ||

౧౫౩౮. ఋషిః - విశ్వామిత్రః । దేవతా - అగ్నిః । ఛన్దః - గాయత్రీ । స్వరః - షడ్జః.

తత్రాదౌ పరమాత్మాగ్ని విషయమాహ.

3 ౧ ౨ 3క ౨ర 3౧ ౨ర 3 ౨
౧౫౩౮. ఈడేన్యో నమస్యస్తిరస్తమాంసి దర్శతః ।
౨ 3 ౧ ౨ 3 ౧ ౨
స మగ్నిరిధ్యతే వృషా ॥ ౧ ॥

3 ౧౨ 3క ౨ 3 ౨ ౧ ౨ర 3 ౨ 3 ౨
ప.వి:- ఈడేన్యః । నమస్యః । తిరః । తమాంసి । దర్శతః । సమ్ । అగ్నిః ।
3 ౧ ౨ర
ఇధ్యతే । వృషా ॥ ౧ ॥

పదార్థః- ఈడేన్యః ఈడితుం స్తోతుమర్హః, **నమస్యః** నమస్కర్తుం యోగ్యః, **తమాంసి** తమోగుణాన్ **తిరః** తిరస్కర్తా, **దర్శతః** దర్శనీయః, **వృషా** సుఖవర్షకః **అగ్నిః** జగన్నాయకః పరమేశ్వరః **సమిధ్యతే** అన్తరాత్మని ప్రదీప్యతే. ॥ ౧ ॥

భావార్థః-పరమేశ్వరం స్వాత్మని ప్రదీప్య తన్నేతృత్వముపలభ్య జనైః స్వజీవనమున్నే-తవ్యమ్. ॥ ౧ ॥

౧౫౩౮. ఈ మంత్రము పరమాత్మాగ్ని విషయములో వర్ణించబడినది.

పదార్థము :- (ఈడన్యః) స్తుతించదగిన (నమస్యః) నమస్కరించదగిన (తమాంసి) తమోగుణములను (తిరః) దూరమొనర్చునట్టి (దర్శతః) దర్శించదగిన (వృషా) సుఖములను వర్షింపజేయునట్టి (అగ్నిః) జగన్నాయకుడగు పరమేశ్వరుడు (సమిధ్యతే) అంతరాత్మయందు ప్రదీప్తమగును, అనగా ప్రకాశించును.॥ ౧ ॥

భావార్థము :- పరమేశ్వరుని తమ ఆత్మలలో ప్రదీప్తమొనర్చుకొని, ఆయన నేతృత్వమునుపొంది మనుష్యులు తమ జీవితములను ఉన్నతినొనర్చుకొనవలెను.॥ ౧ ॥

1538. God Who is worthy of all praise, Adorable, the Destroyer of the darkness of ignorance, Who is to be reverently approached, the Rainer of felicity is kindled well in our hearts. || 1 ||

౧౫౩౯. ఋషిః - విశ్వామిత్రః । దేవతా - అగ్నిః । ఛన్దః - గాయత్రీ । స్వరః - షడ్జః.

అథ పరమాత్మోపాసనాయాః ఫలమాహ.

౧ ౨ ౩౧ ౨ర౩ ౨ ౩ ౧ ౨౩౧ ౨
౧౫౩౯. వృషో అగ్నిః సమిధ్యతేఽశ్వో న దేవవాహనః ।
౨ ౩ ౧౨
తం హవిష్మన్త ఈడతే ॥ ౨ ॥

౧ ౨ర ౩ ౨ ౩ ౧౨ర ౩ ౧ ౨
ప.వి:- వృషా - ఉ । అగ్నిః । సమ్ । ఇధ్యతే । అశ్వః । న । దేవవాహనః -
౩ ౧౨ర ౩ ౧౨ ౩
దేవ - వాహనః । తమ్ । హవిష్మన్తః । ఈడతే ॥ ౨ ॥

పదార్థః- వృషః సుఖవర్షకః **అగ్నిః** జగన్నాయకః పరమేశ్వరః **సమిధ్యతే** ఉపాసకైః స్వాన్తరాత్మని ప్రదీప్యతే, యః **దేవవాహనః** విదుషాం వాహనభూతః **అశ్వః న** తురంగ ఇవ **దేవవాహనః** దివ్యగుణానాం వాహకః అస్తి. **తమ్** పరమేశ్వరమ్ **హవిష్మన్తః** ఆత్మసమర్పణవన్తః ఉపాసకాః **ఈడతే** ఆరాధ్నువన్తి. ॥ ౨ ॥

అత్రోపమాలఙ్కారః. ॥ ౨ ॥

భావార్థః-యథా రథే యోజితో వేగవానశ్వో జనాన్ సద్యః లక్ష్యం ప్రాపయతి తథైవ యోగాభ్యాసేన స్వాత్మని నియుక్తః పరమేశ్వరో దివ్యగుణప్రాపణేనోపాసకాన్ సద్య ఉన్నయతి. ॥ ౨ ॥

౧౫౩౯. ఈ మంత్రము పరమాత్మయొక్క ఉపాసనఫలమునుగూర్చి వర్ణించబడినది.

పదార్థము :-(వృషః) సుఖములను వర్షింపజేయు (అగ్నిః) జగన్నాయకుడగు పరమేశ్వరుడు (సమిధ్యతే) ఉపాసకులద్వార మన అంతరాత్మలలో ప్రదీప్తమొనర్చుకొనబడును. అది (దేవవాహనః) విద్వాంసుల వాహనము (అశ్వః న) అశ్వమువలె (దేవవాహనః) దివ్యగుణముల వాహకములై యుండును (తమ్) ఆ పరమేశ్వరుని (హవిష్మన్తః) ఆత్మసమర్పణమొనర్చునట్టి ఉపాసకులు (ఈడతే) ఆరాధించెదరు.॥ ౨ ॥

దీనియందు ఉపమాలంకారము గలదు.

భావార్థము :- ఏ ప్రకారముగ రథమునందు నియుక్త మొనర్చబడిన వేగవంతమగు అశ్వములు శీఘ్రముగనే మనుష్యులను ఎటుల లక్ష్యమునకు చేర్చుచుండునో, అటులనే యోగాభ్యాసముచే తమ అంతరాత్మయందు నియుక్తమైన పరమేశ్వరుడు దివ్యగుణములను ప్రాప్తింపజేసి ఉపాసకులను శీఘ్రముగనే ఉన్నతినొందించును.॥ ౨ ॥

1539. God the Showerer of happiness, Omnipresent and the Protector of all enlightened truthful persons is kindled within and shines forth. Him the offerers of the non - violent sacrifices and devotees praise. || 2 ||

౧౫౪౦.ఋషిః - విశ్వామిత్రః । దేవతా - అగ్నిః । ఛన్దః - గాయత్రీ । స్వరః - షడ్జః.

అథ పునః పరమాత్మ విషయమాహ.

౧ ౨ 3 ౧ ౨ 3 ౧ ౨ 3 ౧ ౨
౧౫౪౦. వృషణం త్వా వయం వృషన్వృషణః సమిధీమహి ।
౨ 3 ౧ ౨ 3 ౨
అగ్నే దీద్యతం బృహత్ ॥ 3 ॥

౧ ౨ర 3 ౨ 3 3 ౨ర 3
ప. విః- వృషణమ్ । త్వా । వయమ్ । వృషన్ । వృషణః । సమ్ । ఇధీమహి ।
౧ ౨ర ౧ ౨ర 3 ౨
అగ్నే । దీద్యతమ్ । బృహత్ ॥ 3 ॥

పదార్థః- హే **వృషన్** కామవర్షక **అగ్నే** జగన్నాయక పరమేశ! **వృషణః** భక్తిరసవర్షకాః **వయమ్** ఉపాసకాః **వృషణమ్** ఆనన్దరసవర్షకమ్, **బృహత్ దీద్యతమ్** సాతిశయం దీప్యమానమ్ **త్వా** త్వామ్ **సమిధీమహి** స్వాత్మని ప్రదీపయామః. ॥ 3 ॥

భావార్థః- యః పరమాత్మానం భక్తిరసేన క్లేదయతి తం స ఆనన్దరసేన క్లేదయతి. ॥ 3 ॥

౧౫౪౦. ఈ మంత్రమునందును మరల పరమాత్మ విషయమే కలదు.

పదార్థము :-(వృషన్) మనోరథములను పూర్ణమొనర్చునట్టి (అగ్నే) జగన్నాయకుడవు నగు ఓ పరమేశ్వరా! (వృషణః) భక్తిరసమును వర్షింపజేయునట్టి (వయమ్) ఉపాసకులమగు మేము (వృషణమ్) ఆనందవర్షకుడవగు (బృహత్ దీద్యతమ్) అత్యంతదేదీప్యమానమగు (త్వా) నిన్ను (సమిధీమహి) తమలో ప్రదీప్తమొనర్చుకొందురు.॥ 3 ॥

భావార్థము :-పరమాత్మను భక్తిరసముతో తడుపువారిని ఆ పరమేశ్వరుడు ఆనందరసముచే తడిపివేయుచుండును.॥ 3 ॥

1540. O Showerer of peace and bliss Thee we may never miss Let us enthrone Thee in our heart As giver of true joy Thou art. Thou art shining everywhere He who knows Thee, has no care Let us shower peace over all And Thee alone we call. || 3 ||

౧౫౪౧. ఋషిః - విరూప ఆఙ్గిరసః । దేవతా- అగ్నిః । ఛన్దః-గాయత్రీ । స్వరః - షడ్జః.

తత్రాదౌ పరమాత్మనస్తేజో వర్ణయతి.

౧౫౪౧. ఉత్తే బృహన్తో అర్చయః సమిధానస్య దీదివః ।
అగ్నే శుక్రాస ఈరతే ॥ ౧ ॥

ప.వి:- ఉత్ - తే । బృహన్తః । అర్చయః । సమిధానస్య - సమ్ - ఇధానస్య। దీదివః । అగ్నే । శుక్రాసః । ఈరతే ॥ ౧ ॥

పదార్థః- హే **దీదివః** సత్యప్రకాశక **అగ్నే** విజ్ఞానవన్ జగన్నేతః పరమాత్మన్! **సమిధానస్య** సమ్యగ్ దీప్యమానస్య **తే** తవ **బృహన్తః** మహాన్తః **శుక్రాసః** పవిత్రాః **అర్చయః** ప్రభాః **ఉదీరతే** ఉద్గచ్ఛన్తి.॥ ౧ ॥

భావార్థః-యదోపాసకః పరమాత్మని తన్మయోజాయతే తదా భౌతికాగ్నేర్జ్వాలా ఇవ తస్య తేజోమయం రూపం తస్య పురత ఆవిర్భవతి. ॥ ౧ ॥

౧౫౪౧. ఈ మొదటి మంత్రములో పరమాత్మతేజము వర్ణించబడినది.

పదార్థము :-(దీదివః) సత్యప్రకాశకుడవు (అగ్నే) విజ్ఞానవంతుడవు, జగన్నాయకుడవగు ఓ పరమాత్మా! (సమిధానస్య) దేదీప్యమానుడవగు (తే) నీయొక్క (బృహన్తః) మహా (శుక్రాసః) పవిత్రమగు (అర్చయః) కాంతులు (ఉదీరతే) లేచుచున్నవి.॥ ౧ ॥

భావార్థము :- ఉపాసకులు పరమాత్మయందు తన్మయులైనప్పుడు భౌతికాగ్నియొక్క జ్వాలలు తన తేజోవంతమగురూపమున వారియెదుట ప్రత్యక్షమగును.॥ ౧ ॥

1541. Thy mighty flames O Omnipresent and Refulgent God, when Thou art enkindled within, rise on high. || 1 ||

౧౫౪౨. ఋషిః - విరూప ఆఙ్గిరసః । దేవతా - అగ్నిః । ఛన్దః - గాయత్రీ । స్వరః - షడ్జః.

అథ పరమాత్మనే హవిరర్పయతి.

౧౫౪౨. ఉప త్వా జుహ్వో౩ మమ ఘృతాచీర్యన్తు హర్యత ।
అగ్నే హవ్యా జుషస్వ నః ॥ ౨ ॥

ప.వి:– ఉప । త్వా । జుహ్వః । మమ । ఘృతాచీః । యన్తు । హర్యత । అగ్నే । హవ్యా । జుషస్వ । నః ॥ ౨ ॥

పదార్థః- హే **అగ్నే** జ్యోతిర్మయ పరమేశ! హే **హర్యత** కమనీయ! **మమ** స్తోతుర్మదీయాః **ఘృతాచీః** స్నేహార్ద్రాః తేజసా యుక్తాః వా **జుహ్వః** వాచః. [వాగ్ జుహూః. తై. ఆ... ౨ । ౧౭ । ౨.] **త్వా** త్వామ్ **ఉప యన్తు** ప్రాప్నువన్తు. త్వమ్ **నః** అస్మాకమ్ **హవ్యా** ఆత్మసమర్పణరూపాణి హవ్యాని **జుషస్వ** ప్రేమ్ణా స్వీకురు. ॥ ౨ ॥

భావార్థః- శ్రద్ధయా ప్రేమ్ణా చ కృతా పరమాత్మస్తుతిరవశ్యం ఫలదాయినీ జాయతే. ॥ ౨ ॥

౧౫౪౨. ఈ మంత్రములో పరమాత్మకు హవిస్సుల నర్పించబడుచున్నది.

పదార్థము :-(అగ్నే) ఓ జ్యోతిర్మయ పరమేశ్వరా! (హర్యత) ఓ మనోహరా! (మమ) స్తోతనగు నాయొక్క (ఘృతాచీః) స్నేహముచే ఆర్ద్రము, లేక తేజముతో గూడిన (జుహ్వః) వాణులు (త్వా) నిన్ను (ఉప యన్తు) చేరునుగాక ! నీవు (నః) మాయొక్క (హవ్యా) ఆత్మసమర్పణరూప హవిస్సులను (జుషస్వ) ప్రేమతో స్వీకరించుము.॥ ౨ ॥

భావార్థము :- శ్రద్ధ మరియు ప్రేమచే చేయబడిన పరమాత్మయొక్క స్తుతులు అవశ్యముగ ఫలదాయకముగ నుండును.॥ ౨ ॥

1542. O Omniscient and much desired God let my mental ideas which are shining, approach Thee. Kindly accept our offerings of devotion. || 2 ||

౧౫౪౩. ఋషిః – విరూప ఆఙ్గిరసః । దేవతా – అగ్నిః । ఛన్దః – గాయత్రీ । స్వరః – షడ్జః.

అథ పరమాత్మనో గుణాన్ వర్ణయతి.

3 1 2r 3 1 2 3 1 2
౧౫౪౩. మన్ద్రం హోతారమృత్విజం చిత్రభానుం
3 1 2 3 1 2 3 1 2
విభావసుమ్ । అగ్నిమీడే స ఉ శ్రవత్ ॥ 3 ॥

3 2 1 2r 3 1 2 3 1 2 3 2 3
ప. వి:- మన్ద్రమ్ । హోతారమ్ । ఋత్విజమ్ । చిత్రభానుమ్ - చిత్ర - భానుమ్।
1 2 3 2 3 2 3 2 3
విభావసుమ్ - విభా - వసుమ్ । అగ్నిమ్ । ఈడే । సః । ఉ । శ్రవత్ ॥ 3 ॥

పదార్థః- మన్ద్రమ్ ఆనన్దమయమ్, **హోతారమ్** సకల పదార్థప్రదాతారమ్, **ఋత్విజమ్** ఋతూనాం ప్రదాతారమ్, ఋతౌ ఋతౌ యజనీయం వా. [ఋతూన్ యజతి సంగమయతి యః సః, యద్వా ఋతౌ ఋతౌ ఇజ్యతే పూజ్యతే యః సః.] **చిత్రభానుమ్** పృశ్నివర్ణస్య సూర్యస్య రచయితారమ్. [చిత్రః భానుః యస్మాత్ స చిత్రభానుః తమ్.] **విభావసుమ్** దీప్తిధనమ్ **అగ్నిమ్** అగ్రనేతారం జగదీశ్వరమ్, అహమ్ **ఈడే** స్తౌమి ప్రార్థయే వా. [ఈడ స్తుతౌ, అదాదిః. ఈడిరధ్యేషణాకర్మా పూజాకర్మా వా. నిరు. 2 । ౧౫.] **సః ఉ** స ఖలు, మదీయాం స్తుతిం ప్రార్థనాం చ **శ్రవత్** శృణుయాత్. [శ్రు ధాతోర్విధ్యర్థే లేట్.] ॥ 3 ॥

భావార్థః- యః సచ్చిదానన్దస్వరూపః సకలసృష్టిరచయితా సర్వర్తు చక్రప్రవర్తకః సూర్య చన్ద్రతారాదీనాం ప్రదీపకస్తేజోమయః పరమేశ్వరోఽస్తి స సర్వైర్జనైః ప్రీత్యా వన్దనీయః.॥ 3 ॥

౧౫౪౩. ఇపుడు పరమాత్మయొక్క గుణములనుగూర్చి వర్ణించబడుచున్నది.

పదార్థము :-(మన్ద్రమ్) ఆనందమయ (హోతారమ్) సకల పదార్థముల దాత (ఋత్విజమ్) ఋత్విజులలో సామంజస్యమును స్థాపితమొనర్చునట్టి, లేక ప్రతిఋతువునందును పూజనీయుడగు (చిత్రభానుమ్) అనేక వర్ణములుగల సూర్యుని రచించినట్టి (విభావసుమ్) తేజోవంతమగు ధనములను ధనికుడు (అగ్నిమ్) అగ్రనాయకుడగు పరమేశ్వరుని నేను (ఈడే) స్తుతియొనర్తును. లేక ఆయనతో ప్రార్థించెదను (సః ఉ) ఆయన నాయొక్క స్తుతి, ప్రార్థనలను (శ్రవత్) వినవలెను.॥ 3 ॥

భావార్థము :-సచ్చిదానందస్వరూపుడు, సమస్త సృష్టిరచయిత, ఋతుచక్రమును నడుపునట్టి తేజోవంతుడగు పరమేశ్వరుని మానవులెల్లరును ప్రేమతో స్తుతించవలెను.॥ 3 ॥

1543. I praise God Who is exhilirator, Giver of peace, Adorable in all seasons, wondrously splendid, Rich in light. May He listen to our song of praise and prayer. || 3 ||

౧౫౪౪. ఋషిః - భర్గః ప్రాగాథః । దేవతా - అగ్నిః ।

ఛన్దః - బార్హతః ప్రగాథః (బృహతీ) । స్వరః - మధ్యమః.

తత్ర ప్రథమా ఋక్ పూర్వార్చిక - భాష్యే ౩౬ క్రమాఙ్కే

పరమేశ్వరం విద్వాంసం చ సమ్బోధితా.

అత్రాచార్య ఉచ్యతే.

౩ ౧ ౨ ౩ ౧౨ ౩ ౨ర ౨ ౩ ౧ ౨
౧౫౪౪. పాహి నో అగ్న ఏకయా పాహ్యు౩త ద్వితీయయా ।
౩ ౨ ౩౨ ౩౧ ౨ ౩ ౧ ౨౩౧ ౨
పాహి గీర్భిస్తిసృభిరూర్జాం పతే పాహి చతసృభిర్వసో ॥ ౧ ॥

౩ ౨ ౩ ౧౨ర ౩ ౨ ౩౨ ౩ ౧ ౨ ౩ ౨
ప.వి:- పాహి । నః । అగ్నే । ఏకయా । పాహి । ఉత । ద్వితీయయా । పాహి।
౩౨ ౩౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩
గీర్భిః । తిసృభిః । ఊర్జామ్ । పతే । పాహి । చతసృభిః । వసో ॥ ౧ ॥

పదార్థః- హే **అగ్నే** విద్వన్ ఆచార్య! త్వమ్ **ఏకయా** ధర్మోపదేశికయా గిరా **నః** అస్మాన్ **పాహి** పాలయ, **ఉత** అపి చ **ద్వితీయయా** ధర్మానుకూలార్థోపదేశికయా వాచా **పాహి** పాలయ. హే **ఊర్జాం పతే** బ్రహ్మ బలాధిపతే ఆచార్య! త్వమ్ **తిసృభిః గీర్భిః** ధర్మార్థ కామోపదేశికాభిః వాగ్భిః **పాహి** పాలయ. హే **వసో** సద్గుణ నివాసక ఆచార్య! త్వమ్ **చతసృభిః** ధర్మార్థ కామమోక్షోపదేశికాభిః వాగ్భిః **పాహి** పాలయ. ॥ ౧ ॥

భావార్థః- ఆచార్యస్యేదం కర్తవ్యం యత్ స శిష్యాన్ ధర్మస్య, ధర్మాఽవిరోధినోఽర్థస్య, ధర్మాఽవిరోధినః కామస్య మోక్షస్య చోపదేశేన విదుషః సదాచారాన్ మోక్షాధికారిణశ్చ కుర్యాత్. ॥ ౧ ॥

౧౫౪౪. ఈ మొదటి ఋచ పూర్వార్చికయందలి ౩౬వ మంత్రము. పరమేశ్వరుడు మరియు విద్వాంసులను సంబోధించబడియుండెను. ఇప్పుడిచట ఆచార్యుల విషయముకలదు.

పదార్థము :- (అగ్నే) విద్వాంసుడవగు ఓ ఆచార్యా! నీవు (ఏకయా) ధర్మము నుపదేశించునట్టి ఒకవాణిచే (నః) మమ్ము (పాహి) పాలనమొనర్చుము (ఉత) మరియు (ద్వితీయయా) ధర్మానుకూలముగ ధనము నార్జించు ఉపదేశమునొనర్చునట్టి రెండవవాణిచే (పాహి) మమ్ము పాలనమొనర్చుము. (ఊర్జాం పతే) బ్రహ్మబలముల అధిపతివగు ఓ ఆచార్యా! నీవు (తిసృభిః గీర్భిః) ధర్మము, అర్థము, కామములను గురించి ఉపదేశమొనర్చునట్టి వాణులచే (పాహి) మమ్ము పాలించుము (వసో) సద్గుణముల నివాసకుడవగు ఓ ఆచార్యా! నీవు (చతసృభిః) ధర్మ, అర్థ, కామ మరియు మోక్షములను గురించి ఉపదేశించునట్టి నాలుగు వాణులచే (పాహి) మమ్ము పాలనమొనర్చుము.॥ ౧ ॥

భావార్థము :- ఆచార్యుల కర్తవ్యమేమనగ వారు శిష్యులకు ధర్మపూర్వకమగు ధనము, కామములనుగురించి ఉపదేశించి విద్వాంసులను, సదాచారులను మరియు మోక్షమున కధికారులనుగ సిద్ధపరచవలెను.॥ ౧ ॥

1544. O God, protect us by the hymns of the one Veda (Rigveda), protect us by the hymns of the Second Veda (Yajurveda). Protect us by the hymns of the three Vedas, (Rig. Yajur and Sama). O Almighty Lord of power, protect us with the hymns of the four Vedas [Rig. Yajur, Sama and Atharva]. The four Vedas deal with and stand for jnana (knowledge) Karma (Action) Bhakti (Devotion) and Yoga. || 1 ||

౧౫౪౫. ఋషిః - భర్గః ప్రాగాథః । దేవతా - అగ్నిః ।

ఛన్దః - బార్హతః ప్రగాథః (నతో బృహతీ) । స్వరః - పఞ్చమః.

అథ పునరప్యాచార్య ఉచ్యతే.

౩ ౧ ౨ర ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨
౧౫౪౫. పాహి విశ్వస్మాద్రక్షసో అరాణ్ణః ప్ర స్మ వాజేషు నోఽవ ।
౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౩ ౨
త్వామిద్ధినేదిష్ఠం దేవతాతయ ఆపిం నక్షామహే వృధే ॥౨॥

ప.వి:- పాహి । విశ్వస్మాత్ । రక్షసః । అరాణ్ణః - ఆ - రాణ్ణః । ప్ర - స్మ । వాజేషు । నః । అవ । త్వామ్ । ఇత్ । హి । నేదిష్ఠమ్ । దేవతాతయే । ఆపిమ్ । నక్షామహే । వృధే ॥ ౨ ॥

పదార్థః- హే అగ్నే! హే విద్వన్ ఆచార్య! త్వమ్ **విశ్వస్మాత్** సర్వస్మాత్ **అరాణ్ణః** అదానశీలాత్ స్వార్థ పరాయణాత్ **రక్షసః** రాక్షసాత్, అస్మాన్ **పాహి** రక్ష, **వాజేషు** దేవాసురసంగ్రామేషు **నః** అస్మాన్ **ప్ర అవ స్మ** ప్రరక్ష. **త్వామ్ ఇత్ హి** త్వామేవ ఖలు వయమ్ **దేవతాతయే** దివ్యగుణప్రాప్తయే **వృధే** ఉన్నత్యై చ **నేదిష్ఠమ్** నికటతమమ్ **ఆపిమ్** బన్ధుమ్ **నక్షామహే** ప్రాప్నుమః [నక్షతిర్వ్యాప్తి కర్మా నిఘ. ౨ । ౧౮.] ॥ ౨ ॥

భావార్థః- ఆచార్యస్యేదం కర్తవ్యం యత్ స శిష్యాణామన్తరాత్మం జాయమానేషు దేవాసురసంగ్రామేషు దివ్యభావానాం విజయాయ సహాయకో భవేత్, స్వార్థవృత్తీశ్చ వినాశ్య పరోపకారవృత్తీర్జనయేత్. ॥ ౨ ॥

అస్మిన్ ఖణ్డే పరమాత్మన ఆచార్యస్య చ విషయాణాం వర్ణనాదేతత్ఖణ్డస్య పూర్వఖణ్డేన సంగతిరస్తి.

౧౫౪౫. ఈ మంత్రములో ఆచార్యుల నుద్బోధించబడినది.

పదార్థము :- ఓ అగ్నే! ఓ విద్వాంసుడవగు ఆచార్యా! మీరు (విశ్వస్మాత్) సకల (అరాణ్ణః) దానమునొనర్చని లోభులను, స్వార్థపరాయణులగు (రక్షసః) రాక్షసభావములుగలవారినుండి (పాహి) మమ్ము రక్షించుము (వాజేషు) దేవాసురసంగ్రామములందు (నః) మమ్ము (ప్ర అవ స్మ) రక్షణచేయుము (త్వాం ఇత్ హి) నిన్నుమాత్రమే మేము (దేవ తాతయే) దివ్యగుణముల ప్రాప్తికొరకు మరియు (వృధే) ముందుకు సాగిపోవుటకు (నేదిష్ఠమ్) అందరికన్న అధిక సమీపస్థ (ఆపిమ్) బంధురూపములో (నక్షామహే) పొందగలుగుదురు.॥ ౨ ॥

భావార్థము :- ఆచార్యులు తమ శిష్యులయొక్క అంతరాత్మలలో జరుగుచుండు దేవాసుర సంగ్రామములలో దివ్యభావముల విజయముకొరకు సహాయకులుగ నుండవలెను. మరియు స్వార్థవృత్తులను నష్టమొనర్చి పరోపకారవృత్తుల నుత్పన్నమొనర్చవలెను.॥ ౨ ॥

ఈ ఖండములో పరమాత్మ మరియు ఆచార్యుల విషయముల వర్ణన యుండుటవల్ల ఈ ఖండమునకు పూర్వఖండముచే సంగతిగలదని ఎరుగవలెను.

పదిహేనవ అధ్యాయములోని మొదటి ఖండము సమాప్తమైనది.

1545. O God, protect us from every demon of miserly nature and evil. Protect us in all internal and external battles, for we obtain in Thee the nearest friend of all, for the growth of divine virtues and for the promotion of prosperity. || 2 ||

★★★

౧౫౪౬. ఋషిః - త్రిత ఆప్త్యః । దేవతా - అగ్నిః । ఛన్దః - త్రిష్టుప్ । స్వరః - ధైవతః.

తత్రాదౌ పరమాత్మనః కర్తృత్వం వర్ణయతి.

౧౫౪౬. ఇనో రాజన్నరతిః సమిద్ధో రౌద్రో దక్షాయ
సుషుమాఀ అదర్శి । చికిద్విభాతి భాసా
బృహతాసిక్నీమేతి రుశతీమపాజన్ ॥౧॥

౩౨ ౩ ౨ ౧౨ర ౩ ౧ ౨ర ౧౨ర
ప. వి:- ఇనః । రాజన్ । అరతిః । సమిద్ధః - సమ్ - ఇద్ధః । రౌద్రః । దక్షాయ ।
౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౧౨ర ౩
సుషుమాన్ । అదర్శి । చికిత్ । వి । భాతి । భాసా । బృహతా । అసిక్నీమ్ । ఏతి ।
౧ ౨ర ౩౧ ౨ ౩ ౧ ౨ర
రుశతీమ్ । అపాజన్ - అప - అజన్ ॥ ౧ ॥

పదార్థః- హే **రాజన్** విశ్వసమ్రాట్ సర్వాన్తర్యామిన్ పరమాత్మన్! త్వమ్ **ఇనః** సర్వేశ్వరః **అరతిః** సర్వవ్యాపకః. [ఋ గతౌ ధాతోః 'అర్తేశ్చ'. ఉ. ౫ । ౭ ఇతి ఊతి ప్రత్యయః.] **సమిద్ధః** స్వతః ప్రకాశశ్చ అసి. అథ పరోక్షకృతమాహ. **రౌద్రః** దుష్టానాం భయంకరః, **సుషుమాన్** సజ్జనేభ్యో రసవాన్ సః. [శోభనం సవనం సుషుః తద్వాన్). **దక్షాయ** బలప్రాప్త్యర్థమ్ **అదర్శి** దృశ్యతే. **చికిత్** సర్వజ్ఞః సః **బృహతా** మహత్యా **భాసా** దీప్త్యా **విభాతి** భాసతే. **రుశతీమ్** రోచమానామ్ ఉషసమ్ **అపాజన్** అపగమయన్ **అసిక్నీమ్** అసితాం రాత్రిమ్. [అసిక్నీ ఇతి రాత్రినామ. నిఘ. ౧ । ౭.] **ఏతి** ప్రాప్నోతి. తథైవ అసిక్నీం రాత్రిమ్ అపాజన్ రుశతీమ్ ఉషసమ్ ఏతీతి వ్యజ్యతే, తత్కృత ఏవ సర్వోఽపి దివసరాత్ర్యాదిప్రపఞ్చ ఇతి భావః. ॥ ౧ ॥

భావార్థః- అహోరాత్రాః పక్షా మాసా ఋతవ ఉత్తరాయణం దక్షిణాయనం సంవత్సర ఇత్యాదికః సర్వోఽపి కాలవిభాగో జలం స్థలమాకాశశ్చన్ద్రః సూర్యస్తారకా ఇత్యాదికశ్చ సక- లోఽపి దేశవిభాగః పరమేశ్వరకృత ఏవ యత్ర స సమ్రాడ్ భూత్వా సర్వం వ్యవస్థాపయతి. ॥ ౧ ॥

౧౫౪౬. ఈ మొదటి ఋచయందు పరమాత్మ కర్తవ్యమునుగూర్చి వర్ణించబడినది.

పదార్థము :- (రాజన్) విశ్వమునకు రాజువు, సర్వాంతర్యామివినగు ఓ పరమాత్మా! నీవు (ఇనః) అందరకు స్వామివి (అరతిః) సర్వవ్యాపకుడవు. మరియు (సమిద్ధః) స్వతః ప్రకాశవంతుడవు [ముందర పరోక్షరూపములో చెప్పబడుచున్నది] (రౌద్రః) దుష్టులకు భయంకరుడు (సుషుమాన్) సజ్జనులకు రసమయుడగు ఆ పరమాత్మ (దక్షాయ) బలప్రాప్తికొరకు (అదర్శి) సాక్షాత్కారమొనర్చుకొనబడును (చికిత్) సర్వజ్ఞుడగు ఆయన (బృహతా) గొప్ప (భాసా) దీప్తితో (విభాతి) భాసిల్లుచుండును. (రుశతీమ్) ప్రకాశక ఉషను (అపాజన్) వ్యతీతము, అనగా పంపివేయుచు (అసిక్నీమ్) కాలరాత్రిని (ఏతి) ప్రాప్తింపజేయును. ఇదేవిధముగ కాలరాత్రిని పంపివేయుచు ప్రకాశవంతమగు ఉషను ప్రాప్తింపజేయును. అభిప్రాయమేమన పూర్తి దివారాత్రములు మున్నగువానిని ఆయనయే చేయుచుండును.॥ ౧ ॥

భావార్థము :- దినములు, రాత్రులు, పక్షములు, మాసములు, ఋతువులు, ఉత్తరాయణ, దక్షిణాయనములు, వర్షములు సంవత్సరములు మున్నగు కాలవిభాగముల నన్నింటిని మరియు జలము, స్థలము, ఆకాశము, చంద్రుడు, సూర్యుడు, తారలు మున్నగు దేశ విభాగముల నన్నింటిని పరమేశ్వరుడే నిర్మించినాడు. దీనియందు ఆయన సమ్రాట్టుగనుండి వ్యవస్థలనన్నింటిని చేయుచున్నాడు.॥ ౧ ॥

1546. O Resplendent God! Thou art the Omnipresent Lord of all. Thou art Terrifier or chastier of the wicked. Thou art kindled in the heart for acquiring strength and art manifest there in beauty. God shines with His lofty splendour, chasing black night. He comes with white-rayed morning. || 1 ||

౧౫౪౭. ఋషిః - త్రిత ఆప్త్యః । దేవతా - అగ్నిః । ఛన్దః - త్రిష్టుప్ । స్వరః - ధైవతః.

అథ పునరపి పరమాత్మనః కర్తృత్వమాహ.

౩ ౧ ౨ర౩ ౧ ౨ర ౩ ౨ ౩౨ ౩ ౧ ౨
౧౫౪౭. కృష్ణాం యదేనీమభి వర్పసా భూజ్జనయన్యోషాం
౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧
బృహతః పితుర్జామ్ । ఊర్ధ్వం భానుం
౨ర ౩ ౨ ౩ ౧ ౨ర ౩ ౧ ౨ర
సూర్యస్య స్తభాయన్ దివో వసుభి రరతిర్విభాతి ॥ ౨ ॥

౩ ౨ర ౧౨ర ౩ ౨ ౧౨ర ౩ ౧ ౨
ప.వి:- కృష్ణామ్ । యత్ । ఏనీమ్ । అభి । వర్పసా । భూత్ । జనయన్ ।
౧ ౨ర ౩ ౨ ౩౨ ౩౨ ౩ ౨ ౧ ౨ర ౩ ౧
యోషామ్ । బృహతః । పితుః । జామ్ । ఊర్ధ్వమ్ । భానుమ్ । సూర్యస్య । స్తభాయన్ ।
౩౨ ౧౨ర ౩ ౨ ౩
దివః । వసుభిః । అరతిః । వి । భాతి ॥ ౨ ॥

పదార్థః- **యత్** యదా **బృహతః పితుః** మహతః పాలకస్య సూర్యస్య **జామ్** దుహితరమ్ **యోషామ్** ఉషసం **జనయన్** జనిష్యమాణః అగ్నిః పరమేశ్వరః **ఏనీమ్** వ్యాప్తామ్ **కృష్ణామ్** కృష్ణవర్ణాం రాత్రిమ్ **వర్పసా** సూర్యస్య రూపేణ. [వర్పస్ ఇతి రూపనామ. నిఘ. ౩ । ౭.] **అభిభూత్** అభిభవతి, తదా **సూర్యస్య** ఆదిత్యస్య **ఊర్ధ్వమ్** ఉపరిస్థితమ్ **భానుమ్** ప్రకాశమణ్డలమ్ **స్తభాయన్** స్తమ్భయన్ **అరతిః** సర్వేషాం స్వామీ స పరమేశ్వరః **దివః** ద్యులోకస్య **వసుభిః** గ్రహనక్షత్రాదిభిః లోకైః **విభాతి** విశేషేణ శోభతే. ॥ ౨ ॥

భావార్థః- **భువి గగనే చ వ్యాప్తాం కృష్ణాం నిశాం విచ్ఛిద్య రోచమానాముషసం తదనన్తరం చ ప్రఖర ప్రకాశం సూర్యం జనయన్ జగదీశ్వరో మహిమ్నాతితరాం శోభతే. ॥ ౨ ॥**

౧౫౪౭. ఈ మంత్రమందును పరమాత్మ కర్తృత్వములే వర్ణించబడినవి.

పదార్థము :- (యత్) ఎపుడు (బృహతః పితుః) మహా పాలనకర్తయగు సూర్యుని (జామ్) పుత్రికయగు (యోషామ్) ఉషను (జనయన్) ఉత్పన్నమొనర్పదలచుచు అగ్ని పరమేశ్వరుడు (ఏనీమ్) వ్యాప్తమైయున్న (కృష్ణామ్) నల్లనిరాత్రిని (వర్పసా) సూర్యుని రూపముచే (అభిభూత్)

తరిమివేయును. అపుడు (సూర్యస్య) సూర్యుని (ఊర్ధ్వమ్) పైన స్థిరమైయున్న (భానుమ్) ప్రకాశమండలమును (స్తభాయన్) పట్టియుంచిన (అరతిః) సకలమునకు స్వామియగు ఆ పరమేశ్వరుడు (దివః) ద్యులోకమునందలి (వసుభిః) గ్రహములు, నక్షత్రములు మున్నగు లోకములనుండి (విభాతి) విశేషరూపమున శోభిల్లుచుండును.॥ ౨ ॥

భావార్థము :- భూమిపై మరియు ఆకాశములో వ్యాప్తమైయున్న నల్లని రాత్రిని ఛిన్నాభిన్న మొనర్చుచు ప్రకాశించుచున్న ఉషను మరియు ఆ తరువాత తీవ్ర ప్రకాశవంతుడగు సూర్యుని ఉత్పన్నమొనర్చుచు జగదీశ్వరుడు తన మహిమచే అత్యధిక శోభను పొందుచుండును.॥ ౨ ॥

1547. When Omnipresent God pervades with His Radiance Matter covered with darkness and creates the world out of that in - animate Matter Holding aloft the radiant light of the sun, as messenger of heaven, He shines with His all supporting powers. || 2 ||

౧౫౪౮. ఋషిః - త్రిత ఆప్త్యః । దేవతా - అగ్నిః । ఛన్దః - త్రిష్టుప్ । స్వరః - ధైవతః.

అథ పరమాత్మైవ ప్రాకృతికం ఘటనా చక్రం సఞ్చాలయతీత్యాహ.

౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨
౧౫౪౮. భద్రో భద్రయా సచమాన ఆగాత్స్వసారం జారో

౩క ౨ర ౩ ౨ ౩ ౧ ౨ర౩౨ ౩ ౨ ౩
అభ్యేతి పశ్చాత్ । సుప్రకేతైర్ద్యుభిరగ్నిర్వితిష్ఠన్

౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨
రుశద్భిర్వర్ణై రభిరామమస్థాత్ ॥ ౩ ॥

౧ ౨ర ౩ ౧ ౨ ౧ ౨ర ౩ ౧ ౨ర ౩ ౨
ప.వి:- భద్రః । భద్రయా । సచమానః - ఆ అగాత్ । స్వసారమ్ । జారః ।
౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౨ర ౩౨ ౩౧౨
అభి । ఏతి । పశ్చాత్ । సుప్రకేతైః - సు - ప్రకేతైః । ద్యుభిః । అగ్నిః । వితిష్ఠన్
౩ ౧౨ర ౧ ౨ర ౧౨ర ౩ ౨ ౩ ౨ ౩
వి - తిష్ఠన్ । రుశద్భిః । వర్ణైః । అభి । రామమ్ । అస్థాత్ ॥ ౩ ॥

పదార్థః- **భద్రః** శ్రేష్ఠః సూర్యః **భద్రయా** శ్రేష్ఠయా దీప్త్యా **సచమానః** సంయుజ్యమానః **ఆగాత్** ఆగతోఽస్తి. **జారః** రాత్రేర్జరయితా సః **స్వసారమ్** సుష్ఠుతయా తమసః ప్రక్షేప్త్రీమ్ ఉషసమ్ **పశ్చాత్ అభ్యేతి** ఆగచ్ఛతి. **అగ్నిః** అగ్రనాయకో జగదీశ్వరః **సుప్రకేతైః** సుప్రకాశైః **ద్యుభిః** తేజోభిః సహ **వితిష్ఠన్** వ్యాప్నువన్ **రుశద్భిః** వర్ణైః సూర్యస్య రోచమానైః వర్ణైః **రామమ్** కృష్ణమన్ధకారమ్ **అభి అస్థాత్** అభిభవతి. ॥ ౩ ॥

భావార్థః-రాత్రేరన్తరముషా, ఉషసోఽనన్తరం దివసో, దివసస్యానన్తరం సన్ధ్యా, సన్ధ్యాయా అనన్తరం పునారాత్రీ, రాత్ర్యా అనన్తరం పునరుషా ఇతి యచ్చక్రం ప్రవర్తతే తస్య చాయలితా జగదీశ్వరమతిరిచ్య న కోఽపి వర్తతే, మనుష్యస్య తత్రాఽసామర్థ్యాత్. ॥ 3 ॥

౧౫౪౮. ఈ మంత్రములో పరమాత్మయే ప్రాకృతిక ఘటనాచక్రమును సంచాలన మొనర్చు వర్ణన కలదు.

పదార్థము :-(భద్రః) శ్రేష్ఠమగు సూర్యుడు (భద్రయా) శ్రేష్ఠమగు దీప్తితో (సచమానః) సంయుక్తమగుచు (ఆగాత్) వచ్చినాడు. (జారః) రాత్రిని జీర్ణపరచుచు అతడు (స్వసారమ్) ఉత్తమరీతిలో అంధకారమును దూరము తరిమికొట్టునట్టి ఉషయొక్క (పశ్చాత్) వెనక నుండి (అభ్యేతి) వచ్చును (అగ్నిః) అగ్రనాయకుడగు జగదీశ్వరుడు (సుప్రకేతైః) చక్కని ప్రకాశక (ద్యుభిః) తేజములతో (వితిష్ఠన్) వ్యాపకమగుచు (రుశద్భిః వర్ణైః) సూర్యుని ప్రకాశకవర్ణములచే (రామమ్) కారుచీకటులను (అభి అస్థాత్) దూరమొనర్చును.॥ 3 ॥

భావార్థము :-రాత్రి తరువాత ఉష, ఉష తరువాత దినము, దినము తరువాత సంధ్య, సంధ్య తరువాత రాత్రి, రాత్రి తరువాత మరల ఉష అను ఈ చక్రమెటుల నడుచుచున్నదో, దానిని నడుపునట్టి జగదీశ్వరుని కన్న ఇతరులెవ్వరును సమర్థులుకారు. ఏలన మనుష్యునిలో ఇట్టి సామర్థ్యము లేదు.॥ 3 ॥

1548. The Blessed Lord has become manifest along with His blessed power. Then the soul having destroyed its ignorance attains knowledge. God far-spreading with conspicuous lustre of knowledge pervades the wise devotee, as his innermost Spirit. || 3 ||

౧౫౪౯. ఋషిః – ఉశనాః కావ్యః । దేవతా – అగ్నిః. ఛన్దః – గాయత్రీ । స్వరః – షడ్జః.

తత్రాదౌ పరమాత్మ స్తుతివిషయే ప్రశ్నముత్థాపయతి.

౧౫౪౯. కయా తే అగ్నే అఙ్గిర ఊర్జో నపాదుపస్తుతిమ్ ।
వరాయ దేవ మన్యవే ॥ ౧ ॥

ప.పా:- కయా । తే । అగ్నే । అఙ్గిరః । ఊర్జః । నపాత్ । ఉపస్తుతిమ్ – ఉప-స్తుతిమ్ । వరాయ । దేవ । మన్యవే ॥ ౧ ॥

పదార్థః- హే **అంగిరః** ప్రాణప్రియ, **ఊర్జః నపాత్** బలస్య ప్రాణశక్తేశ్చ న పాతయితః, **దేవ** ప్రకాశక **అగ్నే** జగన్నాయక పరమేశ! **వరాయ** వరణీయాయ, శ్రేష్ఠాయ **మన్యవే** మననీయాయ తేజస్వినేవా! [మన్యతేః 'యజిమనిశున్ధిదసిజనిభ్యో యుచ్'. ఉ. ౩ । ౨౦ ఇతి యుచ్. 'మన్యుః మన్యతేర్దీప్తికర్మణః' ఇతి నిరుక్తమ్. ౧౦ । ౨౯.] **తే** తుభ్యమ్ **కయా** కయా రీత్యా, వయమ్ **ఉపస్తుతిమ్** స్తోత్రమ్, కుర్యామ ఇతి ప్రశ్నః. తస్యోత్తరం యద్ వైదిక్యా రీత్యైవ స్తుతిః కర్తవ్యేతి. ॥ ౧ ॥

భావార్థః- సచ్చిదానన్దస్వరూపస్య నిరాకారస్య సర్వశక్తిమతో న్యాయకారిణో దయాలోరజన్మనోఽనన్తస్య నిర్వికారస్యానాదేరనుపమస్య సర్వాధారస్య సర్వేశ్వరస్య సర్వవ్యాపకస్య సర్వాన్తర్యామినోఽజరామరాభయనిత్యపవిత్రస్య సృష్టికర్తుః పరమేశస్య స్తుతిర్వైదిక్యా పద్ధత్యైవ కర్తవ్యా న సాకారమూర్తిపూజనాది ప్రకారేణ. ॥ ౧ ॥

౧౫౪౯. ఈ మంత్రములో పరమాత్మ స్తుతివిషయములో ప్రశ్నించబడినది.

పదార్థము :-(అఙ్గిరః) ప్రాణప్రియుడవు (ఊర్జః నపాత్) బలము మరియు ప్రాణశక్తిని పతనము గానీయని (దేవ) ప్రకాశకుడవు (అగ్నే) జగన్నాయకుడవగు ఓ జగదీశ్వరా! (వరాయ) వరణీయుడవు, శ్రేష్ఠుడవు (మన్యవే) మననమొనర్చదగినవాడవు, తేజస్వివగు (తే) నీకొరకు (కయా) ఏరీతిలో మేము (ఉపస్తుతిమ్) స్తోత్రముల నొనర్చుదుము? అను ప్రశ్న వచ్చినది. దీని సమాధాన మేమన, 'వేదోక్తరీతిలోనే స్తుతించవలె'ననునదియే దీని సమాధానము.॥ ౧ ॥

భావార్థము :-సచ్చిదానందస్వరూపుడు, నిరాకారుడు, సర్వశక్తిమంతుడు, న్యాయకారి, దయాళువు, అజన్ముడు, అనంతుడు, నిర్వికారుడు, అనాది, అనుపముడు, సర్వాధారడు, సర్వేశ్వరుడు, సర్వవ్యాపకుడు, సర్వాంతర్యామి, అజరుడు, అమరుడు, అభయుడు, నిత్యుడు, పవిత్రుడు, సృష్టికర్తయునగు పరమేశ్వరుని వైదిక పద్ధతిలోనే స్తుతియొనర్చవలెను. కాని సాకార మూర్తిపూజాపద్ధతిలో కాదు.॥ ౧ ॥

1549. What is the praise wherewith O Omnipresent Giver of strength, we may worship Thee after Thy own wish and thought? [We with our limited knowledge can not comprehend all this]. || 1 ||

౧౫౫౦. ఋషిః - ఉశనాః కావ్యః । దేవతా - అగ్నిః । ఛన్దః - గాయత్రీ । స్వరః - షడ్జః.

అథ పునరపి ప్రశ్నం కురుతే.

౧ ౨౩ ౨౩ ౧౨ ౩ ౧౨
౧౫౫౦. దాశేమ కస్య మనసా యజ్ఞస్య సహసో యహో ।
౧౨ ౩౧ ౨ర
కదు వోచ ఇదం నమః ॥ ౨ ॥

ప.వి:- దాశేమ । కస్య । మనసా । యజ్ఞస్య । సహసః । యహో । కత్ । ఉ । వోచే । ఇదమ్ । నమః ॥ ౨ ॥

పదార్థః- హే **సహసః యహో** బలస్య పుత్ర! అతిశయ బలవన్ పరమేశ! **కస్య యజ్ఞస్య మనసా** కస్య యజ్ఞస్య అభిలాషేణ, వయమ్ త్వామ్ **దాశేమ** ఆత్మానం సమర్పయేమ. **కత్ ఉ** కథం ఖలు, అహమ్ **ఇదం నమః** ఇమం నమస్కారమ్ **వోచే** త్వాం ప్రతి బ్రూయామ్? ॥ ౨ ॥

భావార్థః- అనేకే సకామయజ్ఞా నిష్కామయజ్ఞాశ్చ పచలితాః సన్తి. పరమహం తు హే జగదీశ్వర త్వదుపాసనైకప్రయోజనేన యజ్ఞేనైవ తుభ్యమాత్మానం సమర్పయే, న తు కమపి స్వార్థం మనసి నిధాయ. కథమహం త్వా నమస్కుర్యామ్? కేచిత్ సాష్టాంగం ప్రణమన్తి, కేచిద్ బద్ధాఞ్జలయః ప్రణమన్తి, కేచిన్మూర్ధ్నా శిరో నత్వా ప్రణమన్తి. పరమహం తు చిత్తమేవ త్వయి నమయామి, న శరీరాంగాని. ॥ ౨ ॥

౧౫౫౦. ముందర మరొక ప్రశ్న యొనర్చబడినది.

పదార్థము :-(సహసః యహో) బలముయొక్క పుత్రుడవు అనగా అత్యంత బలశాలివగు ఓ పరమేశ్వరా! (కస్య యజ్ఞస్య మనసా) ఏ యజ్ఞమును మనస్సుతో మేము నీకు (దాశేమ) ఆత్మసమర్పణ మొనర్చవలెను? (కత్ ఉ) ఎటుల నేను (ఇదం నమః) ఈ నమస్కారమును (వోచే) నీ యెడ చెప్పుదును?॥౨॥

భావార్థము :- అనేక సకామయజ్ఞములు మరియు నిష్కామయజ్ఞములు ప్రచులితములై యున్నవి. కాని నేనుమాత్రము ఓ జగదీశ్వరా! నీ ఉపాసనయే నాకు ప్రయోజనమైయున్నది. అట్టి యజ్ఞముతోనే నీకు ఆత్మసమర్పణమొనర్చెదను. కాని ఏ విధమగు స్వార్థమును మనస్సునందుంచుకొని మాత్రముకాదు. నే నెటుల నీకు నమస్కారమొనర్చవలెను? కొందరు సాష్టాంగప్రణామ మొనర్చెదరు. కొందరు అంజలి ఘటించి ప్రణామమొనర్చెదరు. కొందరు మూర్తిపై తలనుంచి ప్రణమిల్లుదురు. కాని నేను మాత్రము నా చిత్తమునే నీకు సమర్పించెదను. శరీరముతో మాత్రము కాదు.॥ ౨ ॥

సాష్టాంగ నమస్కారమనగా,

కం కరయుగములు చరణంబులు
యురవులలాటస్థలంబు యున్నత భుజముల్।
సరధరణికి మోపిమ్రొక్కిన
ఇరవుగ సాష్టాంగమంద్రు పరమ మునీంద్రుల్॥

1550. How shall, we serve Thee O Lord of Power! and with what sacrifices, plan. What reverent word shall we speak here? [O Omniscient God, Thou alone can enlighten us about all this, as our knowledge and power are limited]. || 2 ||

౧౫౫౧. ఋషిః - ఉశనాః కావ్యః । దేవతా - అగ్నిః । ఛన్దః - గాయత్రీ । స్వరః - షడ్జః.

అథ పరమాత్మానం ప్రార్థయతే.

౨ ౩ ౨ఉ ౩౨ ౩ ౧౨ ౩౧ ౨ ౩ ౨
౧౫౫౧. అధా త్వం హి నస్కరో విశ్వా అస్మభ్యం సుక్షితీః ।

౧ ౨ ౩ ౧౨
వాజద్రవిణసో గిరః ॥ 3 ॥

౧౨ర ౩ ౧౨ర ౧౨ర ౩౧ ౨ ౩ ౨ ౩
ప.వి:- అధ । త్వమ్ । హి । నః । కరః । విశ్వాః । అస్మభ్యమ్ । సుక్షితీః -సు-
౨ ౧౨ర ౧౨ర ౩ ౧౨ర
క్షితీః । వాజద్రవిణసః - వాజ - ద్రవిణసః । గిరః ॥ 3 ॥

పదార్థః- హే అగ్నే! హే విశ్వనాయక జగదీశ! **అధ** అథ **త్వం హి** త్వం కిల **నః** అస్మాకమ్ **విశ్వాః గిరః** సర్వాః వాచః **అస్మభ్యమ్** అస్మదర్థమ్ **సుక్షితీః** సునివాసప్రదాః, **వాజద్రవిణసః** వాజో బలమేవ ద్రవిణః ధనం యాసాం తాశ్చ **కరః** కురు [కరః ఇతి కరోతేర్లేటి మధ్యమైకవచనే రూపమ్.] ॥ 3॥

భావార్థః-శ్రద్ధయా పరమాత్మోపాసనేన తాదృశం వాగ్బలం ప్రాప్తుం శక్యతే యచ్ఛ్రోతౄణాం మనసి ప్రభావం జనయేత్. ॥ 3 ॥

౧౫౫౧. ఈ మంత్రములో పరమాత్మప్రార్థన కలదు.

పదార్థము :- విశ్వనాయకుడవగు ఓ పరమేశ్వరా! (అధ) ఇపుడు (త్వం హి) నీవు (నః) మాయొక్క (విశ్వాః గిరః) వాణుల నన్నింటిని (అస్మభ్యమ్) మాకొరకు (సుక్షితీః) ఉత్తమ నివాసమునిచ్చునట్టి మరియు (వాజద్రవిణసః) శక్తివంతమగు ధనముతోగూడిన అనగా మమ్ము బలవంతులనుగ (కరః) నొనర్చుము.॥ 3 ॥

భావార్థము :- శ్రద్ధతో పరమాత్మయొక్క ఉపాసన యొనర్చుటవల్ల శ్రోతల మనస్సులపై ప్రభావము పడగలదు. కావున వాణులద్వారా శ్రద్ధతో సత్యమునే ప్రవచింపవలెను.॥ 3 ॥

1551. O God! Thou makest for us all these happy worlds and rewardest our songs with wealth of wisdom; Thou givest us the Vedic Revelation. || 3 ||

౧౫౫౨. ఋషిః - భర్గః ప్రాగాథః । దేవతా - అగ్నిః ।

ఛన్దః - బార్హతః ప్రగాథః (బృహతీ) । స్వరః-మధ్యమః.

తత్రాదౌ పరమాత్మాగ్నిమాహ్వయతి.

౨3 ౧ ౨ 3 ౨ 3 ౧౨
౧౫౫౨. అగ్న ఆ యా హ్యగ్నిభిర్హోతారం త్వా వృణీమహే ।
౧ ౨ర 3 ౧౨ 3 ౧౨ 3 ౧ ౨ 3౨3 ౧౨
ఆ త్వామనక్తు ప్రయతా హవిష్మతీ యజిష్ఠం బర్హిరాసదే ॥౧॥

౧౨ర 3 ౧ ౨ ౧ ౨ర 3
ప.విః– అగ్నే । ఆ । యాహి । అగ్నిభిః । హోతారమ్ । త్వా । వృణీమహే ।
౨ 3 ౧౨ర 3 ౧౨ ౧౨ర 3౨
ఆ । త్వామ్। అనక్తు । ప్రయతా – ప్ర-యతా । హవిష్మతీ । యజిష్ఠమ్ । బర్హిః।
3౧౨ 3 ౧౨ర
ఆసదే – ఆ – సదే ॥ ౧ ॥

పదార్థః- హే **అగ్నే** అగ్రనేతః పరమాత్మన్! త్వమ్ **అగ్నిభిః** తేజోభిః సహ **ఆయాహి** ఆగచ్ఛ, **హోతారమ్** దాతారమ్ **త్వా** త్వామ్, వయమ్ **వృణీమహే** సంభజామహే. **యజిష్ఠం త్వామ్** అతిశయేన యష్టారమ్, అస్మాభిః సహ సంగమకారిణం త్వామ్, అస్మాకమ్ **హవిష్మతీ** సమర్పణయుక్తా **ప్రయతా** పవిత్రా ప్రజ్ఞా **బర్హిః** హృదయాసనమ్ **ఆసదే** ఆసత్తుమ్ **అనక్తు** వ్యక్తం కరోతు. [అఞ్జూ వ్యక్తిమ్రక్షణకాన్తిగతిషు, రుధాదిః.] ॥ ౧ ॥

భావార్థః-పరమేశ్వరో హి యదా స్తోతురన్తరాత్మానం ప్రబలసంకల్పస్యోత్సాహస్య వీరతాయా ఆశావాదస్య చాగ్నిభిః సహాగచ్ఛతి తదా స్తోతుర్మార్గాత్ సర్వే విఘ్నా అపయన్తి లక్ష్యప్రాప్తిశ్చ సునిశ్చితా జాయతే. ॥ ౧ ॥

౧౫౫౨. ఈ మంత్రములో పరమాత్మరూప అగ్ని ఆహ్వానించబడినది.

పదార్థము :-(అగ్నే) అగ్రనేతవగు ఓ పరమేశ్వరా! నీవు (అగ్నిభిః) తేజములతో గూడ (ఆ యాహి) రమ్ము (హోతారమ్) దాతవు (త్వా) నిన్ను మేము (వృణీమహే) భజించెదము (యజిష్ఠం త్వామ్) మాతోగూడ అత్యంత స్నేహమొనర్చునట్టి నిన్ను మాయొక్క (హవిష్మతీ) సమర్పణతోగూడిన (ప్రయతా) పవిత్ర ప్రజ్ఞావంతమగు (బర్హిః) హృదయాసనముపై (ఆసదే) కూర్చుండుటకు (అనక్తు) ఇష్టపడుము. ॥౧॥

భావార్థము :-పరమేశ్వరు డెపుడు స్తోతయొక్క అంతరాత్మయందు ప్రబలమగు సంకల్పము, ఉత్సాహము, వీరత్వము మరియు ఆశావాదమను అగ్నులతో గూడ వచ్చునో, అపుడు స్తోతయొక్క మార్గమునుండి విఘ్నములన్నియును తొలగిపోవును. మరియు లక్ష్యప్రాప్తి గలిగి సునిశ్చిత మనస్సుగలవాడైపోవును. ॥ ౧ ॥

1552. O Our Supreme Leader! Come in our hearts with the help of Thy wise devotees who may instruct us because we long for Thee as Giver of peace and bliss. Let our controlled mental attitude help us in seating Thee in our pure and generous heart, as Thou art the Most Adorable Supreme Being. || 1 ||

౧౫౫౩. ఋషిః - భర్గః ప్రాగాథః । దేవతా - అగ్నిః ।

ఛన్దః - బార్హతః ప్రగాథః (సతోబృహతీ) । స్వరః - పఞ్చమః.

అథ పరమాత్మానం ప్రార్థయతే.

౧౫౫౩. అచ్ఛా హి త్వా సహసః సూనో అఙ్గిరః స్రుచశ్చరన్త్యధ్వరే ।
ఊర్జో నపాతం ఘృతకేశమీమహేఽగ్నిం
యజ్ఞేషు పూర్వ్యమ్ ॥౨॥

ప.వి:- అచ్ఛ । హి । త్వా । సహసః । సూనో । అఙ్గిరః । స్రుచః । చరన్తి । అధ్వరే। ఊర్జః । నపాతమ్ । ఘృతకేశమ్ - ఘృత - కేశమ్ । ఈమహే । అగ్నిమ్। యజ్ఞేషు । పూర్వ్యమ్ ॥ ౨ ॥

పదార్థః- హే **సహసః సూనో** బలస్య సాహసస్య చ ప్రేరక, [సువతి ప్రేరయతీతి సూనుః. షూ ప్రేరణే, ''సువః కిత్' ఉ. ౩ । ౩౫ ఇతి నుః ప్రత్యయః.] **అఙ్గిరః** ప్రాణప్రియ పరమేశ! **అధ్వరే** ఉపాసనాయజ్ఞే **త్వా అచ్ఛ** త్వాం ప్రతి **హి** నిశ్చయేన **స్రుచః** మదీయా వాచః. [వాగ్ వై స్రుక్. శ. ౧ । ౧ । ౪ । ౧౧.] **చరన్తి** ప్రవర్తన్తే. వయమ్ **యజ్ఞేషు** అస్మాకం జీవనయజ్ఞేషు **ఊర్జః నపాతమ్** బలస్య ప్రాణశక్తేశ్చ న పాతయితారమ్, **ఘృతకేశమ్** దీప్తరశ్మిమ్. [ఘృతం దీప్తమ్, ఘృక్షరణదీప్త్యోః. కేశా రశ్మయః. నిరు... ౧౨ । ౨౫.] **పూర్వ్యమ్** సనాతనమ్ **అగ్నిమ్** అగ్రనేతారం త్వాం పరమాత్మానమ్ **ఈమహే** బలం యాచామహే. [ఈమహే ఇతి యాఞ్చాకర్మసు పఠితమ్. నిఘం ...౩ । ౧౯.] ॥ ౨ ॥

భావార్థః- ఉపాసనాయా అయమేవ లాభో యదుపాసకో బలనిధేః పరమాత్మనః సకాశాదపరిమితం బలం ప్రాప్య లక్ష్యసిద్ధౌ సఫలో జాయత ఇతి. ॥ ౨ ॥

పదార్థము :- ఓ మానవా! ఉపాసనా యజ్ఞమునందు నీవు (అవటే) ఆనందరసముల కూపమునుండి అగ్నిరూప పరమేశ్వరుని విషయములో (గావః) వేదవాణులను (ఉపవద) సమీపత్వముతో గూడ ఉచ్చారణమొనర్చుము (మహీ) గొప్పవగు ద్యావా పృథివీలోకములు (యజ్ఞస్య) పూజనీయుడగు పరమాత్మయొక్క (రప్సు-దా) కీర్తిని గానమొనర్చునవియై యున్నవి. (ఉభా) ఆ రెండును (కర్ణా) వివిధ ఐశ్వర్యములను వెదజల్లునవి మరియు (హిరణ్యయా) జ్యోతిర్మయములై యున్నవి.॥ ౧ ॥

భావార్థము :- ఐశ్వర్యములచే పరిపూర్ణము దేదీప్యమానమైయున్న ద్యులోక, పృథివీలోకములు జగదీశ్వరుని మహిమాగానమునే యొనర్చుచుండును.॥ ౧ ॥

1602. O God, in this solitary place where meditation is secure (un-disturbed) give me the Vedic instructions because Thou art the giver of Noble advice in good acts to Thy devotees. Fill both my ears with Thy Truthful speech (contained in the Vedas). || 1 ||

౧౬౦౩. ఋషిః - హర్యతః ప్రాగాథః । దేవతా- అగ్నిర్హవీంషి వా । ఛన్దః- గాయత్రీ । స్వరః- షడ్జః.

అథ వృష్టిముఖేన పరమాత్మనో మహిమానమాచష్టే.

౧౬౦౩. అభ్యారమిదద్రయో నిషిక్తం పుష్కరే మధు ।
అవటస్య విసర్జనే ॥ ౨ ॥

ప.వి:- అభ్యారమ్ - అభి - ఆరమ్ । ఇత్ । అద్రయః - అ - ద్రయః । నిషిక్తమ్ - ని - సిక్తమ్ । పుష్కరే । మధు । అవటస్య । విసర్జనే - వి - సర్జనే ॥ ౨ ॥

పదార్థః- అగ్నేః పరమాత్మన ఏవ మహిమ్నా **అద్రయః** మేఘాః. [అద్రిరితి మేఘనామ. నిఘం ...౧ । ౧౦.] **అభ్యారమ్ ఇత్** పరస్పరం సంఘట్టన్తే ఖలు. తతః **అవటస్య** మేఘరూపస్య కూపస్య. [అవత ఇతి కూపనామ. నిఘం ...3 । ౨3.] **విసర్జనే** వర్షణే సతి **పుష్కరే** భూమిష్ఠే సరోవరే **మధు** మధురం వృష్ట్యుదకమ్ **నిషిక్తమ్** సంసిక్తం జాయతే. ॥ ౨ ॥

భావార్థః- యదిదం భూమిష్ఠముదకం సూర్యతాపేనాన్తరిక్షం గత్వా మేఘతాం ప్రతిపద్యతే, పునశ్చ పృథివ్యాం వర్షతి, తత్సర్వం జగదీశ్వరస్యైవ కర్తృత్వం విద్యతే. ॥ ౨ ॥

౧౬౦౩. ఈ మంత్రములో వర్షముల వర్ణనద్వార పరమాత్మయొక్క మహిమ వర్ణించబడినది.

పదార్థము :- అగ్నినామక పరమాత్మయొక్క మహిమతోనే (అద్రయః) మేఘములు (అభ్యారం ఇత్) పరస్పరము ఢీకొనుచుండును. అపుడు (అవటస్య) మేఘములరూప జలనిధుల (విసర్జనే) వర్షములు కురియుటచే (పుష్కరే) భూమియొక్క సరోవరములలో (మధు) మధురమగు వర్షజలములు (నిషిక్తమ్) నిండిపోవును.॥ ౨ ॥

భావార్థము :- ఈ భూమిపై నున్న జలములు సూర్యుని తాపముచే అంతరిక్షమునకు చేరి మేఘములుగ నగును. మరల భూమిపై వర్షించును. ఇదంతయును జగదీశ్వరుని కర్తృత్వఫలమేయై యున్నది.॥ ౨ ॥

1603. The devotees who are firm like mountains in their resolve, after renouncing the transitory pleasures of the world which is like a well, take delight in the bliss of God the Nourisher of all. || 2 ||

౧౬౦౪. ఋషిః - హర్యతః ప్రాగాథః । దేవతా- అగ్నిర్హవీంషి వా । ఛన్దః- గాయత్రీ । స్వరః- షడ్జః.

అథ పునస్తమేవ విషయమాహ.

౩ ౨ ౩ ౧౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧౨
౧౬౦౪. సిఞ్చన్తి నమసావటముచ్చాచక్రం పరిజ్మానమ్ ।
౩౧౨ ౩ ౧ ౨
నీచీనవారమక్షితమ్ ॥ ౩ ॥

౩ ౧ ౨ ౧ ౨ర ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩
ప.వి:- సిఞ్చన్తి । నమసా । అవటమ్ । ఉచ్చా చక్రమ్ - ఉచ్చా - చక్రమ్ ।
౧౨ర ౧౨ర ౩ ౧౨ ౩౧౨ ౩ ౧౨ర
పరిజ్మానమ్ - పరి - జ్మానమ్ । నీచీనవారమ్ - నీచీన - వారమ్ । అక్షితమ్ -
౩
అ - క్షితమ్ ॥ ౩ ॥

పదార్థః- అగ్నేః పరమేశ్వరస్యైవ మహిమ్నా సూర్యకిరణాః **ఉచ్చాచక్రమ్** ఉచ్చా ఉచ్చైః చక్రం విద్యుద్రూపం యస్య తమ్, **నీచీనవారమ్** నీచైర్ముఖద్వారమ్, **అక్షితమ్** అక్షయమ్ **అవటమ్** మేఘరూపం కూపమ్ **పరిజ్మానమ్** జ్మాయాం పృథివ్యాం పరివ్యాప్తం యథా స్యాత్ తథా **నమసా** విద్యుద్వజ్రేణ. [నమః ఇతి వజ్రనామ. నిఘం ...౨ । ౨౦.] **సిఞ్చన్తి** భూమౌ క్షారయన్తి. ॥ ౩ ॥

భావార్థః- యస్య పరమేశ్వరస్య వ్యవస్థయా మేఘానాం నిర్మాణం తతో వృష్టిశ్చ సంజాయతే తం హృది సంధార్య యోగినో ధర్మ మేఘసమాధిమధిగచ్ఛన్తు. ॥ ౩ ॥

అస్మిన్ ఖణ్డే పరమేశ్వరస్య విదుషః సన్తానానామాత్మబుద్ధ్యోరుపాసకస్య వృష్టేశ్చ వర్ణనాదేతత్ఖణ్డస్య పూర్వఖణ్డేన సంగతిరస్తి.

౧౬౦౪ ఈ మంత్రములో మరల పై విషయమే కలదు.

పదార్థము :- పరమేశ్వరుని మహిమచే సూర్యకిరణములు (ఉచ్చాచక్రమ్) ఉన్నత విద్యుత్తురూప చక్రముగల (నీచీన వారమ్) క్రిందివైపు ద్వారముగల (అక్షితమ్) అక్షయమగు (అవటమ్) మేఘరూప కూపములను (పరిజ్మానమ్) భూమిపై నలువైపుల వ్యాప్తపరచుటకొరకు (నమసా) విద్యుద్రూప వజ్రముచే (సిఞ్చన్తి) సేచనమొనర్చును. ॥ ౩ ॥

భావార్థము :- పరమేశ్వరుని ఏ వ్యవస్థచే మేఘములనిర్మాణము జరుగునో మరియు వానిచే వర్షములు కురియునో దానిని హృదయములో ధారణమొనర్చి యోగులు ధర్మమేఘసమాధిని పొందవలెను. ॥ ౩ ॥

ఈ ఖండములో పరమేశ్వరుడు, విద్వాంసులు, సంతానము, ఆత్మ, బుద్ధి, ఉపాసకులు మరియు వృష్టియొక్క వర్ణనయుండుటచే ఈ ఖండమునకు పూర్వఖండముతో సంబంధము గలదు.

పదహారవ అధ్యాయమునందలి మూడవఖండము సమాప్తమైనది.

1604. The devotees please God by bowing before Him reverently, as He knows when and how to protect a person. He is Almighty and All - pervading, Imperishable and the Uplifter of the down - trodden and the fallen. || 3 ||

★★★

౧౬౦౫. ఋషిః - దేవాతిథిః కాణ్వః । దేవతా - ఇన్ద్రః ।

ఛన్దః - బార్హతః ప్రగాథః (బృహతీ) । స్వరః - మధ్యమః.

తత్రాదావిన్ద్రం పరమాత్మానం ప్రార్థయతే.

౧ ౨౩ ౧ ౨ ౩ ౧౨ ౩౧ ౨ర
౧౬౦౫. మా భేమ మా శ్రమిష్మోగ్రస్య సఖ్యే తవ ।
౩ ౨౩ ౧ ౨ ౩ ౧౨ ౩ ౧
మహత్తే వృష్ణో అభి చక్ష్యం కృతం
౨ర ౩ ౨౩ ౧ ౨
పశ్యేమ తుర్వశం యదుమ్ ॥ ౧ ॥

ప.వి:- మా । భేమ । మా । శ్రమిష్మ । ఉగ్రస్య । సఖ్యే - స - ఖ్యే । తవ । మహత్ - తే । వృష్ణః । అభిచక్ష్యమ్ - అభి - చక్ష్యమ్ । కృతమ్ । పశ్యేమ । తుర్వశమ్ । యదుమ్ ॥ ౧ ॥

పదార్థః- హే ఇన్ద్ర పరమాత్మన్! **ఉగ్రస్య** అధార్మికాన్ ప్రతి ప్రచణ్డస్య **తవ తే సఖ్యే** సఖిత్వే, వయమ్ **మా భేమ** భీతా మా భూమ, **మా శ్రమిష్మ** శ్రమం ప్రాప్తాం మా భూమ. **వృష్ణః తే** సుఖాదీనాం వర్షకస్య తవ **మహత్** మహిమోపేతమ్ **కృతమ్** కర్మ **అభి చక్ష్యమ్** ప్రశంసనీయమస్తి. త్వత్కృపయా వయమ్ అస్మద్రాష్ట్రే **తుర్వశమ్** హింసకానాం వశకరమ్ **యదుమ్** సంయమశీలం చ జనమ్. [యదవః ఇతి మనుష్యనామసు పఠితమ్. నిఘం ...౨ । ౩. యమేర్దుక్ ప్రత్యయః.] **పశ్యేమ** అవలోకయేమ. ॥ ౧ ॥

భావార్థః-జగదీశ్వరస్య సఖాయో న కదాపి బిభ్యతి, న శ్రామ్యన్తి, ప్రత్యుత సత్కర్మాణి కుర్వన్తః సదైవోన్నతి పథేఽగ్రేసరా జాయన్తే. ॥ ౧ ॥

౧౬౦౫. ఈ మంత్రములో ఇంద్రపరమాత్మనుగూర్చి ప్రార్థించబడినది.

పదార్థము :- ఓ ఇంద్ర పరమేశ్వరా! (ఉగ్రస్య) ధర్మరహితులయెడ ఉగ్రతను చూపునట్టి (తవ) నీయొక్క (సఖ్యే) మిత్రత్వములో యుండునట్టి మేము (మా భేమ) ఎవ్వరిచేతను భయభీతులము గాకుండెదము (మా శ్రమిష్మ) అలసిపోకుందుము (వృష్ణః తే) సుఖములు మున్నగు వర్షములను కురిపించునట్టి నీయొక్క (మహత్) మహా (కృతమ్) కార్యము (అభిచక్ష్యమ్) ప్రశంసనీయమైనది. నీ కృపచే మేము మా రాష్ట్రములో (తుర్వశమ్) హింసకులను వశమునందుంచుకొనువారము మరియు (యదుమ్) సంయమశీలురగు మానవసమాజమును (పశ్యేమ) చూచెదముగాక! ॥ ౧ ॥

భావార్థము :- జగదీశ్వరునితో మైత్రిని స్థాపించుకొను మనుష్యులు ఎవ్వరికిని భయపడరు, అలసిపోరు. కాని సత్కార్మలనొనర్చుచు నిరంతరము ఉన్నతిమార్గమున మున్ముందుగనుందురు.॥ ౧ ॥

1605. In Thy Friendship, let us not get tired soon May the Benevolent Lord Grant us strength as a boon. Grand is Thy creation God, Let's always see Thy glory Thou art giver of peace and bliss This world tells Thy Story. Let all people be truly diligent Let them also be intelligent. || 1 ||

౧౬౦౬. ఋషిః - దేవాతిథిః కాణ్వః । దేవతా - ఇన్ద్రః ।
ఛన్దః - బార్హతః ప్రగాథః (సతోబృహతీ) । స్వరః - పఞ్చమః.

అథ పరమాత్మోపాసకమాహ.

3౧ ౨ర 3క ౨ర 3 ౨ 3 ౨ 3౧ ౨
౧౬౦౬. సవ్యామనుస్ఫిగ్యం వావసే వృషా న దానో అస్య రోషతి ।
౨ 3 ౧౨ 3 ౧ ౨ 3 ౨3౨ 3 ౨ 3 ౨3 ౧ ౨
మధ్వా సమ్పృక్తాః సారఘేణ ధేనవస్తూయమేహి ద్రవా పిబ ॥౨॥

3 ౨ ౧౨ర 3క ౨ 3 ౧ ౨ర 3 ౨ 3
ప.వి:- సవ్యామ్ । అను । స్ఫిగ్యమ్ । వావసే । వృషా । న । దానః । అస్య ।
౧ ౨ర ౧ ౨ర 3 ౧ ౨ 3౧౨ ౧ ౨ర
రోషతి । మధ్వా । సమ్పృక్తాః । - సమ్ - పృక్తాః । సారఘేణ । ధేనవః । తూయమ్ ।
3 ౧౨ర ౧౨ర
ఆ । ఇహి । ద్రవ । పిబ ॥ ౨ ॥

పదార్థః- హే పరమాత్మోపాసక! **వృషా** బలవాన్ త్వమ్ **సవ్యామ్** వామామ్ **స్ఫిగ్యమ్** కటిప్రోథోపలక్షితాం పాదయష్టిమ్ **అను** అన్వాశ్రిత్య, దక్షిణాం చ పశ్చాద్ విధాయ **వావసే** తిష్ఠ. [వసతే ర్లోడర్థే లిటి ఛాన్దసం రూపమ్.] కస్యాఞ్చిద్ ధావనస్పర్ధాయాం భాగగ్రహీతౄణామేషా భంగిర్భవతి. సదైవ విక్రమశీలస్తిష్ఠేతి భావః. **అస్య** ఏవం విధస్య విక్రమశీలస్య తవ **దానః** అవఖణ్డయితా, హింసకః కశ్చిత్. [దాన ఖణ్డనే భ్వాదిః పచాద్యచ్.] **న రోషతి** హింసాం కర్తుం న శక్నోతి [రుష హింసార్థః భ్వాదిః.] హే ఉపాసక! **సారఘేన మధ్వా** మధుమక్షికాజనితేన మధునా **సమ్పృక్తాః** సంయుక్తాః **ధేనవః** గోదుగ్ధాదయః సజ్జితాః సన్తి. [అథాప్యస్యాం తాద్ధితేన కృత్స్నవన్నిగమా భవన్తి 'గోభిః శ్రీణీత మత్సరమ్' ఋ... ౯ । ౪౬ । ౪ ఇతి పయసః. నిరు... ౨ । ౫.] **తూయమ్** శీఘ్రమ్ **ఏహి** ఆగచ్ఛ, **ద్రవ** ధావ, **పిబ** ఆస్వాదయ. ॥ ౨ ॥

భావార్థః- యథా ధావనప్రతిస్పర్ధాయాం ప్రతిస్పర్ధినో జానున్యాకుఞ్చితం వామం పాద- మగ్రే కృత్వా దక్షిణం చ పశ్చాత్ కృత్వా భంగివిశేషేణ ధావనసన్నద్ధాస్తిష్ఠన్తి తథా

పరమే- శ్వరోపాసకః సదైవ పురుషార్థాయ సజ్జస్తిష్ఠతి. అతస్తన్మార్గే కోఽపి బాధాం జనయితుం న శక్నోతి, ప్రత్యుత తస్య సర్వే స్వాగతమభినన్దనం చ కుర్వన్తి. ॥ ౨ ॥

౧౬౦౬. ఈ మంత్రములో పరమాత్మ ఉపాసకులనుగూర్చి సుద్బోధించబడినది.

పదార్థము :- ఓ పరమాత్మ ఉపాసకా! (వృషా) శక్తిశాలివగు నీవు (సవ్యామ్) ఎడమ (స్ఫిగ్యమ్) కాలును ముందుంచి మరియు కుడిపాదమును వెనకనుండి (వావసే) పరుగుతీయుటకు నిలుపుము అనగా నిరంతరము విక్రమశీలునిగ నుండుము (అస్య) అట్టి విక్రమశీలుడవగు నిన్ను (దానః) ఏ హింసకుడైనను (న రోషతి) హింసచేయకుండును. ఓ ఉపాసకా! (సారఘేణ మధ్వా) తేనెటీగలచే లభించిన తేనెతో (సంపృక్తః) సంయుక్తమైన (ధేనవః) గోక్షీరములు మున్నగునవి సిద్ధముగ నున్నవి. నీవు (తూయమ్) శీఘ్రముగ (ఏహి) రమ్ము (ద్రవ) క్రియాశీలుడవై (పిబ) త్రాగుము.॥ ౨ ॥

భావార్థము :- పరుగుపందెములో ప్రతిఘటించువారు మోకాలి చిప్పపై వుడచిన ఎడమకాలును ముందుంచి మరియు కుడికాలును వెనక కుంచునట్టి ఆకృతి విశేషములో పరుగెత్తుటకు సిద్ధముగ నిలిచియుండునటులనే పరమేశ్వరుని ఉపాసకులు ఎప్పుడును పురుషార్థమొనర్చుటకు సిద్ధముగ నుందురు. కావున వారి మార్గములో ఏ విధమగు బాధలను ఎవ్వరును వేయజాలరు. కాని ఎల్లరును వారిని అభినందించెదరు.॥ ౨ ॥

1606. God the Rainer of felicity pervades all those who are to be protected or who are to be slain. None who is even given to violence can ever kill him. Words mixed with Substantial knowledge are being uttered. Come quickly, make haste and drink the spiritual juice O men. || 2 ||

౧౬౦౭. ఋషిః - మేధాతిథిః కాణ్వః । దేవతా - ఇన్ద్రః ।

ఛన్దః - బార్హతః ప్రగాథః (బృహతీ) । స్వరః - మధ్యమః.

తత్ర ప్రథమా ఋక్ పూర్వార్చికే ౨౫౦ క్రమాఙ్కే పరమాత్మానం సమ్బోధితా.

అత్ర యుగపత్ పరమాత్మానమాచార్యం చాహ.

౩ ౧ ౨ ౩ ౧౨ ౩ ౧ ౨ర
౧౬౦౭. ఇమా ఉ త్వా పురూవసో గిరో వర్ధన్తు యా మమ ।

౩ ౧ ౨౩ ౧ ౨ ౩౨ ౩ ౧ ౨ర
పావక వర్ణాః శుచయో విపశ్చితో౨భి స్తోమైరనూషత ॥౧॥

3 ౨ 3 ౧౨ర 3
ప.వి:- ఇమాః । ఉ । త్వా । పురూవసో - పురు - వసో । గిరః । వర్ధన్తు ।
౨ ౧ ౨ర 3 ౧౨ 3 ౨ 3 ౧౨ర 3 ౧ ౨ 3
యాః । మమ । పావకవర్ణాః - పావక - వర్ణాః । శుచయః । విపశ్చితః - విపః -
౧౨ర 3 ౨ ౧ ౨ర 3
చితః । అభి । స్తోమైః । అనూషత ॥ ౧॥

పదార్థః- హే **పురూవసో** బహ్వైశ్వర్య పరమాత్మన్, బహువిద్యాధనసమ్పన్న ఆచార్య వా! **ఇమాః ఉ** ఏతాః ఖలు **యాః మమ గిరః** యా మదీయా వాచః సన్తి తాః **త్వా** త్వామ్ **వర్ధన్తు** వర్ధయన్తు, తవ మహిమానం ప్రకాశయన్త్విత్యర్థః. పావకవర్ణాః అగ్నివర్ణాః, అగ్నివత్ తేజస్వినః **శుచయః** పవిత్రాః **విపశ్చితః** విద్వాంసః **స్తోమైః** స్తోత్రైః త్వామ్ పరమాత్మానమ్ ఆచార్యం వా **అభ్యనూషత** అభిస్తువన్తి. ॥ ౧ ॥

పావకవర్ణాః ఇత్యత్ర వాచకలుప్తోపమాలఙ్కారః. ॥ ౧ ॥

భావార్థః-యథా జగదీశ్వరో వేదజ్ఞానప్రదానేన తథాచార్యో వేదాదిశాస్త్రాణాం శిక్షణేన సర్వానుపకరోతి. ॥ ౧ ॥

(పావకవర్ణః) అగ్నిసమానతేజస్కాః. ॥ ౧ ॥

౧౬౦౭. ఈ మొదటి మంత్రము పూర్వార్చికయందలి ౨౫౦వ మంత్రముపై పరమాత్మనుగూర్చి సంబోధనమొనర్చబడినది. ఇచ్చట పరమాత్మ మరియు ఆచార్యులను కలిపి వర్ణించబడినది.

పదార్థము :-(పురూవసో) అనేక ఐశ్వర్యములతో గూడిన ఓ పరమేశ్వరా! లేక గొప్ప విద్యాధన సంపన్నుడవగు ఆచార్యా! (ఇమాః ఉ) ఈ గొప్పవగు (యాః మమ గిరః) నాయొక్క ఏ వాణులు గలవో, అవి (త్వా) మిమ్ము (వర్ధన్తు) వృద్ధిపరచవలెను. అనగా మీ మహిమను ప్రకాశపరచవలెను. (పావకవర్ణాః) అగ్నివంటి ఉజ్వలవర్ణముగల తేజస్వి (శుచయః) పవిత్రులగు (విపశ్చితః) విద్వాంసులు (స్తోమైః) స్తోత్రములతో నిన్ను (అభ్యనూషత) స్తుతియొనర్చుచున్నారు.॥ ౧ ॥

దీనియందు 'పావకవర్ణాః' యనుదానిలో వాచకలుప్తోపమాలంకారము గలదు.॥ ౧ ॥

భావార్థము :-పరమేశ్వరు డెటుల వేదజ్ఞానమును ప్రదానమొనర్చుటద్వార మరియు అటులనే ఆచార్యుడు వేదములు మున్నగు శాస్త్రముల శిక్షణద్వార ఎల్లరకును ఉపకారమొనర్చుచుండెదరు.॥ ౧ ॥

1607. May these my songs of praise exalt Thee Lord, who hast abandant wealth. Learned men who are glorious like the fire and pure in word, mind and deed, purifying all glorify Thee with their hymns. || 1 ||

౧౬౦౮. ఋషిః - మేధాతిథిః కాణ్వః । దేవతా - ఇన్ద్రః ।

ఛన్దః - బార్హతః ప్రగాథః (సతోబృహతీ) । స్వరః - పఞ్చమః.

అథ పునరపి పరమాత్మాఽఽచార్యయోర్విషయమాహ.

౧౬౦౮. ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
అయం సహస్రమృషిభిః సహస్కృతః సముద్ర ఇవ పప్రథే ।
౩ ౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౧ ౩ ౩ ౧ ౨ ౩ ౧ ౨
సత్యః సో అస్య మహిమా గృణే శవో యజ్ఞేషు విప్రరాజ్యే ॥౨॥

ప.వి:- అయమ్ । సహస్రమ్ । ఋషిభిః । సహస్కృతః - సహః - కృతః । సముద్రః - సమ్ - ఉద్రః । ఇవ । పప్రథే । సత్యః - సః - అస్య । మహిమా । గృణే । శవః । యజ్ఞేషు । విప్రరాజ్యే - విప్ర - రాజ్యే ॥ ౨ ॥

పదార్థః- **అయమ్** ఏష పరమేశ్వరః ఆచార్యో వా **సహస్రమ్** సహస్రవారమ్ **ఋషిభిః** తత్త్వదర్శిభిర్జనైః **సహస్కృతః** సహసా బలేన కృతః స్తుతః సన్ **సముద్రః ఇవ** సాగరః ఇవ **పప్రథే** యశసా ప్రథితో భవతి. **సః** అసౌ **అస్య** పరమేశ్వరస్య ఆచార్యస్య వా **మహిమా** మహత్త్వమ్ **సత్యః** అవితథో వర్తతే. అహమ్ **విప్రరాజ్యే** విప్రాణాం విపశ్చితాం రాజ్యే **యజ్ఞేషు** ఉపాసనాయజ్ఞేషు శిక్షాయజ్ఞేషు వా, **శవః** అస్య బలమ్ గృణే స్తౌమి. [విప్రరాజ్యే ఇత్యత్ర 'అకర్మధారయే రాజ్యమ్'. అ... ౬ । ౨ । ౧౩౦ ఇత్యుత్తరపదాదిరుదాత్తః.] ॥ ౨ ॥

అత్రోపమాలఙ్కారః. ॥ ౨ ॥

భావార్థః-యథా సముద్రో జలేన విస్తీర్ణో భవతి తథా జగదీశ్వర ఆచార్యశ్చ యశసా.॥ ౨॥

౧౬౦౮. ఈ మంత్రములో మరల పరమాత్మ మరియు ఆచార్యుల విషయమే కలదు.

పదార్థము :-(అయమ్) ఈ పరమేశ్వరుడు మరియు ఆచార్యుడు (సహస్రమ్) వేలసార్లు (ఋషిభిః) తత్త్వదర్శులగు విద్వాంసులద్వారా (సహస్కృతః) శక్తులతోగూడ స్తుతించబడిన (సముద్రః ఇవ) సముద్రమువలె (పప్రథే) యశస్సుచే ప్రఖ్యాతిజెందుదురు (సః) వారు మరియు (అస్య) ఈ పరమేశ్వరుడు, ఆచార్యుల (మహిమా) మహిమయును (సత్యః) సత్యమైనదే. నేను (విప్రరాజ్యే) విద్వాంసులరాజ్యములో (యజ్ఞేషు) ఉపాసనాయజ్ఞము, లేక శిక్షణ యజ్ఞములలో (శవః) వీరి బలమును (గృణే) స్తుతియొనర్చుచుందును.॥ ౨ ॥

దీనిలో ఉపమాలంకారము గలదు.॥ ౨ ॥

భావార్థము :-సముద్ర మెటుల జలముచే విస్తీర్ణమగునో, అటులనే జగదీశ్వరుడు మరియు ఆచార్యుడు యశస్సుచే ప్రఖ్యాతిజెందుదురు.॥ ౨ ॥

1608. He having His glory increased (so to say) by the songs of a thousand of Seers Is spread everywhere like the ocean and the same ever Propitious Divinity has His might and strength celebrated during the sacrifice by the glorious Brahmanical psalmody. His majesty is praised as true at solemn rites. [By increasing God's power is meant spreading God's Message and making people devoted to Him]. || 2 ||

౧౬౦౯. ఋషిః - శ్రుష్టిగుః కాణ్వః । దేవతా - ఇన్ద్రః ।

ఛన్దః - బార్హతః ప్రగాథః (బృహతీ) । స్వరః - మధ్యమః.

తత్రాదావిన్ద్రం పరమేశ్వరం వర్ణయతి.

౨ ౩ ౨ఉ ౩ ౨౩ ౧ ౨ ౩ ౨ ౩౨
౧౬౦౯. యస్యాయం విశ్వ ఆర్యో దాసః శేవధి పా అరిః ।

౩౧౨ ౩౨ ౩ ౨ ౩ ౧౨ ౩ ౧ ౨ర ౩ ౨
తిరశ్చిదర్యే రుశ మే పవీరవి తుభ్యేత్సో అజ్యతే రయిః ॥౧॥

౧ ౨ర ౩ ౨ ౧౨ర ౧౨ర ౧౨ర ౩ ౨ ౩
ప.వి:- యస్య । అయమ్ । విశ్వః । ఆర్యః । దాసః । శేవధిపాః । శేవధి -
౨ ౩౨ ౩౨ ౩ ౨ ౩ ౧౨ ౧౨ర ౧ ౨ర ౩
పాః । అరిః । తిరః । చిత్ । అర్యే । రుశమే । పవీరవి । తుభ్య । ఇత్ । సః । అజ్యతే।
౨
రయిః ॥ ౧ ॥

పదార్థః- యస్య యస్య తవ ఇన్ద్రస్య పరమాత్మనః **అయమ్** ఏష ప్రత్యక్షం దృశ్యమానః **విశ్వః** సమ్పూర్ణః సంసారో విద్యతే, యః త్వమ్ **ఆర్యః** శ్రేష్ఠః, **దాసః** దుష్టానాముపక్షయితా, **శేవధిపాః** నిధిపాః. [నిధిః శేవధిరితి యాస్కః. నిరు... ౨ । ४.] **అరిః** ఈశ్వరశ్చ వర్తసే. [అరిః ఈశ్వరః. నిరు. ౫ । ౭.] యశ్చత్వమ్ **అర్యే** స్వామిని, జీవనాధారే పవనే ఇత్యర్థః, **రుశమే** రుచమే. రోచిష్మతి ఆదిత్యే. [రుశదితి వర్ణనామ రోచతేర్జ్వలతి కర్మణః. నిరు... ౬ । ౧౩.] **పవీరవి** విద్యున్మతి పర్జన్యే చ. [పవీరం విద్యుద్వజ్రం వాతి ప్రాప్నోతి తస్మిన్.] **తిరః చిత్** ప్రాప్తః ఏవ తిష్ఠసి. [తిరః సతః ఇతి ప్రాప్తస్య. నిరు. ౩ । ౨౦.] ఏతాదృశాయ **తుభ్య ఇత్** తుభ్యమేవ **సః** జగతి సర్వత్ర వికీర్ణః **రయిః** ధనమ్ **అజ్యతే** సమర్ప్యతే. [తుభ్యమ్ ఇత్యస్య మకారలోపశ్ఛాన్దసః.] ॥ ౧ ॥

భావార్థః- విశ్వసమ్రాట్ శ్రేష్ఠః సజ్జన రక్షకో దుష్టానాం దలయితా భూగర్భే నిహితానాం నిధీనాం రక్షకః సర్వకర్మక్షమః సర్వాన్తర్యామీ యః పరమేశ్వరోఽస్తి తస్యైవ సర్వం ధనమితి హేతోః తదర్పణబుద్ధ్యా తత్ సేవనీయమ్. ॥ ౧ ॥

౧౬౦౯. ఈ మొదటి మంత్రములో ఇంద్రపరమేశ్వరుని వర్ణన కలదు.

పదార్థము :-(యస్య) ఇంద్రపరమాత్మవగు ఏ నీయొక్క (అయమ్) ప్రత్యక్షముగ గాన్పించుచున్న (విశ్వః) ఏ సంపూర్ణప్రపంచముగలదో, అట్టి నీవు (ఆర్యః) శ్రేష్ఠులను మరియు (దాసః) దుష్టులను క్షయింపజేయునట్టి (శేవధిపాః) నిధుల రక్షకులు మరియు (అరిః) సమర్థుడవై యున్నావు. మరియు ఏ నీవు (అర్యే) జీవనధారయగు పవనమునందు (రుశమే) ప్రకాశించు సూర్యునిలో మరియు (పవీరవి) తేజోవంతమగు మేఘములలో (తిరః చిత్) విద్యమానమైయున్నదో అట్టి (తుభ్య ఇత్) నీకొరకుమాత్రమే (సః) ప్రపంచమందంతటను వెదజల్లబడియున్న (రయిః) ధనము (అజ్యతే) సమర్పితమై యున్నది.॥ ౧ ॥

భావార్థము :- విశ్వముయొక్క సమ్రాట్టు, శ్రేష్ఠుడు, సజ్జనుల రక్షకుడు, దుష్టులను దమనమొనర్చునట్టివాడు, భూగర్భమునందు నిహితమైయున్న నిధులరక్షకుడు, సకలమునొనర్చగల సమర్థుడు, సర్వాంతర్యామియగు ఏ పరమేశ్వరుడుగలడో, ఈ ధనములన్నియును ఆయనవియే. ఈ హేతువుతోనే ఈశ్వరార్పణబుద్ధిచే దానిని సేవించవలెను.॥ ౧ ॥

1609. All good people are the servants of the Lord, the protectors of the Vedic treasure and leading towards Him. They all whether Brahmanas, shoodras, Vaishyas or kshatriyas are His children. The Vedic treasure though hidden in God Who is the Resplendent Lord of the speech and a great wealth is revealed to thee O nobel devotee. || 1 ||

౧౬౧౦. ఋషిః - శ్రుష్టిగుః కాణ్వః । దేవతా - ఇన్ద్రః ।

ఛన్దః - బార్హతః ప్రగాథః (సతోబృహతీ) । స్వరః - పఞ్చమః.

అథ పునరపి పరమేశ్వరవిషయమాహ.

3 ౨ 3 ౧ ౨ 3౨ 3 ౧ ౨ 3౧ ౨
౧౬౧౦. తురణ్యవో మధుమన్తం ఘృతశ్చుతం విప్రాసో అర్కమానృచుః।

3౨ 3 ౨ ౨ 3 ౨ 3 ౨3 ౨ 3 ౨3 ౧౨
అస్మే రయిః పప్రథే వృష్ణ్యం శవోఽస్మే స్వానాస ఇన్దవః ॥౨॥

ప.వి:- తురణ్యవః । మధుమన్తమ్ । ఘృతశ్చుతమ్ - ఘృత - శ్చుతమ్।
విప్రాసః - వి - ప్రాసః । అర్కమ్ । ఆనృచుః । అస్మేఇతి । రయిః । పప్రథే।
వృష్ణ్యమ్ । శవః । అస్మేఇతి । స్వానాసః । ఇన్దవః ॥ ౨ ॥

పదార్థః- **తురణ్యవః** సత్కర్మసు త్వరణశీలాః **విప్రాసః** విపశ్చితః **మధుమన్తమ్** మధురానన్దమయమ్ **ఘృతశ్చుతమ్** తేజః ప్రస్రావిణం స్నేహప్రస్రావిణం వా **అర్కమ్** అర్చనీయమ్ ఇన్ద్రం పరమేశ్వరమ్. [అర్కో దేవో భవతి యదేనమర్చన్తి. నిరు. ౫ । ౫.] **ఆనృచుః** పూజయన్తి. తస్యైవ కృపయా **అస్మే** అస్మభ్యమ్ **రయిః** ఐశ్వర్యమ్ **పప్రథే** సర్వత్ర విస్తీర్ణోఽస్తి, **వృష్ణ్యమ్** సుఖవర్షణశీలమ్ **శవః** బలమపి, **పప్రథే** విస్తీర్ణమస్తి । తత ఏవ **అస్మే** అస్మభ్యమ్. **స్వానాసః** అభిషూయమాణాః **ఇన్దవః** ఆనన్దరసాః అస్మాభిః ప్రాప్యన్తే. ॥ ౨ ॥

భావార్థః-జగదీశ్వర ఏవాస్మభ్యం తేజోధనబలానన్దాదీని ప్రయచ్ఛతీతి స సర్వైః స శ్రద్ధం వన్దనీయః. ॥ ౨ ॥

౧౬౧౦. ఈ మంత్రమునందును పరమేశ్వరుని విషయమే కలదు.

పదార్థము :- (తురణ్యవః) సత్కర్మలలో శీఘ్రతనొనర్చునట్టి (విప్రాసః) విద్వాంసులు (మదుమన్తమ్) మధురమగు ఆనందయుక్తమగు (ఘృతచ్యుతమ్) తేజము మరియు స్నేహమును ప్రవహింపజేయునట్టి (అర్కమ్) అర్చించదగిన ఇంద్రపరమేశ్వరుని (ఆనృచుః) పూజించెదరు. ఆయన కృపవల్లనే (అస్మే) మాకొరకు (రయిః) ఐశ్వర్యములు (పప్రథే) సర్వత్ర వ్యాప్తమైయున్నవి. (వృష్ణ్యమ్) సుఖములను వర్షింపజేయునట్టి (శవః) శక్తియును వ్యాప్తమైయున్నది. ఆయనతోనే (అస్మే) మాకొరకు (స్వానాసః) పవిత్రమొనర్చబడిన (ఇన్దవః) ఆనందరసము మనకు ప్రాప్తించుచుండును.॥ ౨ ॥

భావార్థము :- జగదీశ్వరుడే మనకు తేజము, ధనము, బలము, ఆనందము మున్నగువానిని ప్రదానమొనర్చును. ఈ కారణమున ఎల్లరును శ్రద్ధాపూర్వకముగ ఆయునకు వందనము లర్పించవలెను.॥ ౨ ॥

1610. The humble devotees worship the Venerable God Who is the Giver of splendour. They pray to the Almighty for the following purposes. May wealth (Spiritual as well as material spread among us and heroic strength and may we have good pupils leading pure lives and calm like the rays of the moon. || 2 ||

౧౬౧౧. ఋషిః - పర్వతనారదౌ । దేవతా - పవమానః సోమః । ఛన్దః - ఉష్ణిక్ । స్వరః - ఋషభః.

తత్ర ప్రథమా ఋక్ పూర్వార్చికే ౫౭౪ క్రమాఙ్కే

పరమేశ్వరం రాజానమాచార్యం చ సమ్బోధితా.

అత్ర జీవాత్మా పరమాత్మా చ సమ్బోధ్యతే.

౧ ౨ ౩ ౩౨ ౩ ౧ ౨
౧౬౧౧. గోమన్న ఇన్దో అశ్వవత్ సుతః సుదక్ష ధనివ ।

౧ ౨౩ ౨౩౨ ౩ ౧ ౨
శుచిఞ్చ వర్ణమధి గోషు ధారయ ॥ ౧ ॥

౧ ౨ర ౩ ౧౨ర ౩ ౨ ౩
ప.విః- గోమత్ - నః । ఇన్దో । అశ్వవత్ । సుతః । సుదక్ష - సు -దక్ష ।

౧ ౨ర ౩ ౧౨ర ౧ ౨ర ౧ ౨ర ౩
ధనివ । శుచిమ్ । చ । వర్ణమ్ । అధి । గోషు । ధారయ ॥ ౧ ॥

పదార్థః- హే **సుదక్ష** సుబల **ఇన్దో** తేజోమయ జీవాత్మన్ పరమాత్మన్ వా! **సుతః** శరీరే గృహీతజన్మా అన్తరాత్మని ప్రేరితో వా త్వమ్ **నః** అస్మభ్యమ్ **గోమత్** ధేనుపృథివ్యాదియుక్తమ్, **అశ్వవత్** తురగవహ్ని విద్యుదాదియుక్తం చ రయిం ధనమ్ **ధవివ** ధన్వ ప్రాపయ. [ధన్వతిః గతికర్మా. నిఘం ...౨ । ౧౪. ధన్వ ఇతి ప్రాప్తే ఇకారాగమశ్ఛాన్దసః.] **గోషు చ** ఇన్ద్రియేషు చ **శుచిం వర్ణమ్** పవిత్రం సాత్త్వికం రూపమ్ **అధి ధారయ** అధి ధేహి. ॥ ౧ ॥

భావార్థః- ప్రోద్బోధితో మనుష్యస్యాత్మా సమారాధితః పరమాత్మా చ నిఖిలమైశ్వర్యం ప్రాపయితుం మనోబుద్ధీన్ద్రియాదిషు చ పవిత్రతాం సఞ్చారయితుమలం భవతః. ॥ ౧ ॥

౧౬౧౧. ఈ మొదటి ఋచ పూర్వార్చికయందలి ౫౭౪వ మంత్రము. అచట పరమేశ్వరుడు, రాజు మరియు ఆచార్యునిగూర్చి సంబోధించబడినది. ఇప్పుడిచట జీవాత్మ, పరమాత్మవిషయములో వ్యాఖ్యానించబడుచున్నది.

పదార్థము :- (సుదక్ష) శ్రేష్ఠమగు బలముతోగూడిన (ఇన్దో) తేజోవంతులగు ఓ జీవాత్మా లేక పరమాత్మా (సుతః) శరీరమునందు జన్మను, లేక అంతరాత్మయందు ప్రేరితమైన నీవు (నః) మాకొరకు (గోమత్) గోవులు, భూములు మున్నగువానితో మరియు (అశ్వవత్) అశ్వములు, అగ్ని, విద్యుత్తు మున్నగువానితోగూడిన ధనమును (ధనివ) ప్రాప్తింపజేయుము (గోషు చ) మరియు ఇంద్రియములలో (శుచిం వర్ణమ్) పవిత్రమగు సాత్వికరూపమును (అధిధారయ) ధారణమొనర్పజేయుడు.॥ ౧ ॥

భావార్థము :- ఉత్తమముగ ఉద్బోధనమొనర్చబడిన మనుష్యుని ఆత్మ మరియు శ్రేష్ఠరూపములో ఆరాధనమొనర్చబడిన పరమాత్మ సమస్త ఐశ్వర్యములను ప్రాప్తింపజేయును మరియు మనస్సు, బుద్ధి, ఇంద్రియములు మున్నగువానియందు పవిత్రతను సంచారమొనర్చుటకు సమర్థవంతమగును. ॥ ౧ ॥

1611. O Omniscient God, giving us calmness like the moon, being manifested within lead us towards the wealth consisting of the rays of knowledge and strength of the senses. Establish in our speech pure letters i.e. pure and truthful words.

External meaning :-

(2) O Almighty God, contemplated in the heart, grant us kine and steeds. Lend beautiful appearance to our cattle by making them healthy and strong. || 1 ||

౧౬౧౨. ఋషిః – పర్వతనారదౌ । దేవతా – పవమానః సోమః । ఛన్దః – ఉష్ణిక్ । స్వరః – ఋషభః.

అథ పునరపి జీవాత్మా పరమాత్మా చ ప్రార్థ్యతే.

౧ ౨ 3 ౧౨ 3౧ ౨
౧౬౧౨. స నో హరీణామ్పత ఇన్దో దేవ ప్సరస్తమః ।

౧౨3 ౨3 ౧౨ 3 ౧ ౨
సఖేవ సఖ్యే నర్యో రుచే భవ ॥ ౨ ॥

౨ 3 ౧౨ర 3౧౨ 3౧ 3
ప.విః– సః । నః । హరీణామ్ । పతే । ఇన్దో । దేవప్సరస్తమః – దేవ – ప్సరస్తమః ।
౧౨ర 3 ౧౨ర 3 ౧౨ర 3 ౨ 3
సఖా – స – ఖా । ఇవ । సఖ్యే – స – ఖ్యే । నర్యః । రుచే । భవ ॥ ౨ ॥

పదార్థః- హే **హరీణాం పతే** ఇన్ద్రియాణామ్ ఆకర్షణగుణయుక్తానాం సూర్యచన్ద్రభూమణ్డలాదీనాం వా స్వామిన్, **ఇన్దో** తేజస్విన్ జీవాత్మన్ పరమాత్మన్ వా! **దేవప్సరస్తమః** దేవేషు మనోబుద్ధీన్ద్రియాదిషు సూర్యచన్ద్రాదిషు వా ప్సరో రూపం యస్య స దేవప్సరాః అతిశయేన దేవప్సరాః దేవప్సరస్తమః, దేహస్థేభ్యో బ్రహ్మాణ్డస్థేభ్యో వా దేవేభ్యోఽతిశయేన తత్తచ్ఛక్తిప్రదాతా. [ప్సరః ఇతి రూపనామ. నిఘం ...3 । ౭.] **నర్యః** నృభ్యో హితః **సః** అసౌ త్వమ్ **నః** అస్మాకమ్ **రుచే** తేజసే **భవ** జాయస్వ. కథమివ? **సఖ్యే** సుహృదే **సఖా ఇవ** సుహృద్ యథా తేజః ప్రయచ్ఛతి తద్వత్. ॥ ౨ ॥

అత్రోపమాలఙ్కారః. ॥ ౨ ॥

భావార్థః:- జీవాత్మా యథా శరీరస్థాన్ సర్వాన్ మనోబుద్ధి ప్రాణాదీన్ సస్వకర్మణి సఞ్చా- లయన్ తేభ్యః శక్తిం చ ప్రయచ్ఛన్ దేహస్య సమ్రాడ్ భవతి తథా పరమేశ్వరో బ్రహ్మాణ్డస్థాన్ సర్వాన్ సూర్యచన్ద్రనక్షత్రాదీన్ సఞ్చాలయన్ తేభ్యః శక్తిం చ ప్రయచ్ఛన్ బ్రహ్మాణ్డస్య సమ్రాడ్ భవతి. ॥ ౨ ॥

౧౬౧౨. ఈ మంత్రములో జీవాత్మ మరియు పరమాత్మ ప్రార్థించబడుచున్నది.

పదార్థము :-(హరీణాం పతే) ఇంద్రియములు లేక ఆకర్షగుణయుక్తులైన సూర్యుడు, చంద్రుడు, భూమండలము మున్నగువాని స్వామీ! (ఇన్ద్రో) తేజోవంతులగు ఓ జీవాత్మా! లేక పరమాత్మా! (దేవప్సర- స్తమః) శరీరమందలి మనస్సు, బుద్ధి, మున్నగు దేవతల, లేక బ్రహ్మాండమునందు గల సూర్యుడు, చంద్రుడు మున్నగు దేవతలను అత్యంత మహద్రూపములో ఇచ్చునట్టి (నర్యః) మనుష్యుల హితకారుడవగు (సః) నీవు (నః) మాకు (రుచే) తేజస్సునిచ్చుటకొరకు (భవ) ఉన్నావు (సఖ్యే) ఒక మిత్రునకు (సఖా ఇవ) మరొక మిత్రుడు తేజమునిచ్చునటుల ఈయుము.॥ ౨ ॥

దీనియందు ఉపమాలంకారము గలదు.॥ ౨ ॥

భావార్థము :-జీవాత్మ ఎటుల శిరమునందుగల మనస్సు, బుద్ధి, ప్రాణము మున్నగువానిని తమ తమ కార్యములందు సంచాలనమొనర్పజేయుచు మరియు వానికి శక్తినిచ్చుచు శరీరమునకు చక్రవర్తిగనుండునో, అటులనే పరమేశ్వరుడు బ్రహ్మాండమునందు స్థితమైయున్న సూర్యుడు, చంద్రుడు, నక్షత్రములు మున్నగువానిని సంచాలితమొనర్పజేయుచు మరియు వానికి శక్తినిచ్చుచు బ్రహ్మాండమునకు సమ్రాట్టుగా నున్నాడు. ॥ ౨ ॥

1612. O Lord of men! Resplendent, Most Splendid God, be Thou the object of our love as a friend to his friend, as Thou art our Benefactor. Lend us lustre O Lord. || 2 ||

౧౬౧౩. ఋషిః - పర్వతనారదౌ । దేవతా - పవమానః సోమః । ఛన్దః - ఉష్ణిక్ । స్వరః - ఋషభః.

అథ పునరపి జీవాత్మనః పరమాత్మనశ్చ విషయమాహ.

౧౨౩ ౨ ౩౧ ౨ర౩౧ ౨ ౩ ౧౨
౧౬౧౩. సనేమి త్వమస్మదా అదేవ కఞ్చిదత్రిణమ్ ।
౩ ౧ ౨౩ ౨౩ ౨ ౩ ౧౨ ౩ ౨
సాహ్వాం ఇన్దో పరి బాధో అపద్వయుమ్ ॥ ౩ ॥

ప.వి:- సనేమి । త్వమ్ । అస్మత్ - ఆ । అదేవమ్ - అ - దేవమ్ । కమ్ । చిత్ । అత్రిణమ్ । సాహ్వాన్ । ఇన్ద్రో । పరి । బాధః । అప । ద్వయుమ్ ॥ 3 ॥

పదార్థః-హే **ఇన్ద్రో** తేజస్విన్ జీవాత్మన్ పరమాత్మన్ వా! **త్వమ్** శక్తిశాలీ త్వమ్ **సనేమి** పురాణం సఖ్యమ్. [సనేమి ఇతి పురాణనామ. నిఘం ...3 । 27.] **అస్మత్** అస్మాసు. [అత్ర 'సుపాం సులుక్'... అ... 7 । 1 । 39 ఇతి విభక్తేర్లుక్.] **ఆ** ఆనయ. **అదేవమ్** అదాతారమ్ అసహాయకమ్ **కం చిత్** కమపి **అత్రిణమ్** భక్షకం పాపదుర్వ్యసనాదికం దుర్జనం వా **అప** అపగమయ. **సాహ్వాన్** శత్రూణాం పరాజేతా త్వమ్ **బాధః** బాధకాన్ **పరి** పరి జహి, **ద్వయుమ్** ద్వయువన్తం సత్యానృతోభయయుక్తం పరోక్షమన్యత్ ప్రత్యక్షమన్యత్, మనస్యన్యద్ వచస్యన్యద్ ఇతి ద్వివిధాచరణోపేతం ఛద్మవ్యవహారిణం చ జనమ్ **అప** అపగమయ. ॥ 3 ॥

భావార్థః- జీవాత్మానం ప్రోత్సాహ్య పరమాత్మానం చ సముపాస్య సర్వే జనా దుష్టాన్ ఛద్మాచారిణశ్చ దూరీకృత్య సత్సంగతిం విధాయ స్వాత్మానం సమాజం చోన్నయన్తు.॥ 3 ॥

1613. ఈ మంత్రమునందును మరల జీవాత్మ పరమాత్మల విషయమే కలదు.

పదార్థము :-(ఇన్ద్రో) తేజోవంతుడవగు ఓ జీవాత్మా, లేక పరమాత్మా! (త్వమ్) శక్తిశాలివగు నీవు (సనేమి) ప్రాతమిత్రత్వమును (అస్మత్) మాదిశకు (ఆ) తెమ్ము (అదేవమ్) ఈయకూడనట్టి సహాయమును, చేయకూడనట్టి (కించిత్) ఏ కర్మనైనను (అత్రిణమ్) మరియు భక్షించదగని పాపములు, దుర్వ్యసనములు మున్నగువానిని, లేక దుర్జనులను (అప) మానుండి దూరమొనర్చుము (సాహ్వాన్) శత్రువులను పరాజితులనొనర్చు నీవు (బాధః) మమ్ము బాధించువారిని (పరి) నలుదిశలనుండి నష్టమొనర్చివేయుము (ద్వయుమ్) సత్యాసత్యములు రెండింటితో కలిసియున్న, లేదా ముందర ఒకటి వెనక వేరొకటి మరియు పైకి ఒకటి, లేక మనస్సులో మరొకటగు ద్వివిధవచనములతో ఆచరించువారి కపట, కుటిల వ్యవహారములుగల మనుష్యులను (అప) దూరమొనర్చివేయుము.॥ 3 ॥

భావార్థము :-జీవాత్మను ప్రోత్సహించుచు, పరమాత్మ నుపాసించుచు ఎల్లరును దుష్టులు మరియు కపట మోసకారులగు దుర్జనులను దూరము తొలగించివేసి సజ్జనులమైత్రితో స్వయమును మరియు సమాజమును ఉన్నతపరచవలయును.॥ 3 ॥

1613. Drive utterly, far away from us each Godless, each voracious foe, and passion. O Resplendent God! over come and drive the false and the crooked afar. Thou art our Ancient Eternal Friend. || 3 ||

౧౬౧౪. ఋషిః - అత్రిః । దేవతా - పవమానః సోమః । ఛన్దః - జగతీ । స్వరః - నిషాదః.

తత్ర ప్రథమా ఋక్ పూర్వార్చికే ౫౬౪ క్రమాఙ్కే వ్యాఖ్యాతపూర్వా.

అత్ర ప్రకారాన్తరేణ వ్యాఖ్యాయతే.

౩ ౨ ౩క ౨ర ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩
౧౬౧౪. అఞ్జతే వ్యఞ్జతే సమఞ్జతే క్రతుం రిహన్తి
౨ ౩క ౨ర ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
మధ్వాఽభ్యఞ్జతే । సిన్ధోరుచ్ఛ్వాసే పతయన్తముక్షణం
౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨
హిరణ్యపావాః పశుమప్సు గృభ్ణతే ॥ ౧ ॥

౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ర ౩ ౧ ౨ర
ప.వి:- అఞ్జతే - వి- అఞ్జతే । సమ్ । అఞ్జతే । క్రతుమ్ । రిహన్తి । మధ్వా ।
౩ ౨ ౩ ౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
అభి । అఞ్జతే । సిన్ధోః । ఉచ్ఛ్వాసే - ఉత్ - శ్వాసే । పతయన్తమ్ । ఉక్షణమ్ ।
౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩
హిరణ్యపావాః । హిరణ్య - పావాః । పశుమ్ । అప్సు । గృభ్ణతే ॥౧॥

పదార్థః-పరమేశ్వరోపాసకా విద్వాంసో జనాః **అఞ్జతే** స్వాత్మానం మ్రక్షన్తి మార్జయన్తి, **వ్యఞ్జతే** స్తుతివాచో వ్యక్తీకుర్వన్తి. **సమఞ్జతే** పరమాత్మనా సహ స్వాత్మానం మేలయన్తి, **క్రతుమ్** సజ్జ్ఞానం సత్కర్మ చ **రిహన్తి** ఆస్వాదయన్తి, **మధ్వా** మధురేణ బ్రహ్మానన్దేన **అభ్యఞ్జతే** స్వాత్మని సద్గుణానామ్ అభ్యంగం కుర్వన్తి, స్వాత్మానం సంస్కుర్వన్తీత్యర్థః. **సిన్ధోః** రక్తసముద్రస్య హృదయస్య **ఉచ్ఛ్వాసే** స్పన్దనే **పతయన్తమ్** గతిం ప్రయచ్ఛన్తమ్ **ఉక్షణమ్** బలస్య సేక్తారమ్ **పశుమ్** ద్రష్టారం జీవాత్మానమ్ **హిరణ్యపావాః** జ్యోతిషో రక్షకాః ఉపాసకాః **అప్సు** స్వకీయేషు కర్మసు గృభ్ణతే గృహ్ణన్తి, తత్ప్రేరణానుసారం కర్మాణి కుర్వన్తీత్యర్థః. ॥ ౧ ॥

అత్రైకస్య కర్తృకారకస్యానేకక్రియాభిః సహ సమ్బన్ధాద్, దీపకాలంకారః. 'అథ కారకమేకం స్యాదనేకాసు క్రియాసు చేత్ సా...ద... ౧౦ । ౪౯ ఇతి తల్లక్షణాత్. 'ఞ్జతే' ఇత్యస్య చతుష్కృత్వః పఠనాద్ వృత్త్యనుప్రాసః. ॥ ౧ ॥

భావార్థః-దేహే హృదయస్పన్దనం ధమనిషు శిరాసు చ రక్తసంచరణం ఫుప్ఫుసయోరక్త- శోధనమిత్యాది యత్కిఞ్చిదపి కార్యమస్తి తత్ సర్వం జీవాత్మాధీనం, జీవాత్మాపి చ పరమా- త్మాధీనః. ॥ ౧ ॥

౧౬౧౪. ఈ మొదటిఋచయొక్క వ్యాఖ్య పూర్వార్చిక యందలి ౫౬౪వ మంత్రమున చేయబడినది. ఇచ్చట మరొక విధముగ చేయబడుచున్నది.

పదార్థము :-పరమేశ్వరుని ఉపాసకులను విద్వాంసులు (అఞ్జతే) స్వయముగ మార్జనము అనగా శుద్ధిపరచెదరు మరియు (వ్యఞ్జతే) స్తుతివచనములను వ్యక్తపరచెదరు (సమఞ్జతే) పరమాత్మతో

మిత్రులై యుందురు. (క్రతుమ్) శ్రేష్ఠమగు జ్ఞానము మరియు శ్రేష్ఠమగు కార్యములను (రిహన్తి) ఆస్వాదనమొనర్చుచుండెదరు. (మధ్వా) మధురమైన బ్రహ్మానందముతో (అభ్యఞ్జతే) తమ ఆత్మయందు సద్గుణములను స్థిరపరచుకొందురు. అనగా తమ ఆత్మలను సంస్కరించుకొందురు (సిన్ధోః) రక్తముయొక్క సాగరమగు హృదయముయొక్క (ఉచ్ఛ్వాసే) స్పందనములో (పతయన్తమ్) నడకను గలిగించుచు (ఉక్షణమ్) బలమును సేచనమొనర్చునట్టి (పశుమ్) ద్రష్ట, అనగా చూచునట్టి జీవాత్మయొక్క (హిరణ్యపావాః) జ్యోతిరక్షకులగు ఉపాసకులు (అప్సు) తమ కర్మలయందు (గృభ్ణతే) గ్రహణమొనర్చుకొందురు. అనగా దాని ప్రేరణననుసరించి కర్మలనొనర్చుచుందురు.॥ ౧ ॥

ఇచ్చట ఒక కర్త కారకునకు అనేక క్రియలచే సంబంధముండు కారణమున దీపకాలంకారము గలదు. ఎట్లన, సాహిత్యదర్పణములో దీని లక్షణమొనర్చబడినది. అనేకక్రియలలో ఒకే కారకుడుండినచో దీపకమైపోవును. (సా.ద. ౧౦-౪౯) 'ఞ్జతే' అనునది నాల్గుసార్లు పఠించబడినందున వృత్త్యనుప్రాసము గలదు. ॥ ౧ ॥

భావార్థము :-శరీరమునందు హృదయస్పందనము, ధమనులు, శిరలయందు రక్తసంచారము, పుప్పుసములు అనగా ఊపిరితిత్తులలో రక్తశోధనము మున్నగు ఏ కార్యములు జరుగుచుండునో అవి యన్నియును జీవాత్మయొక్క అధీనమున నుండును. మరియు జీవాత్మ పరమాత్మయధీనమున నుండును.॥ ౧ ॥

1614. Devotees of God Who is Source of light go to Him. They realise Him, realise Him within and without Who is the Creator of the world. They attain Him with love. They lick Him (so to speak). Wise men are devoted to God Who dwells within the souls and Who showers His Blessings upon the righteous. He being Omniscient, sees all. The wise meditate upon Him, Who is the Ocean of all virtues. || 1 ||

౧౬౧౫. ఋషిః - అత్రిః । దేవతా - పవమానః సోమః । ఛన్దః - జగతీ । స్వరః - నిషాదః.

అథ జీవాత్మానం వర్ణయతి.

3 2 3 1 2 3 1 2ర

౧౬౧౫. విపశ్చితే పవమానాయ గాయత మహీ న ధారాత్యన్ధో

2 3 2 3 1 2ర 3

అర్షతి । అహిర్న జూర్ణామతి సర్పతి

2 3 2 3 1 2ర 3 2 3 1 2

త్వచమత్యో న క్రీడన్నసరద్ వృషా హరిః ॥ ౨ ॥

3 ౧ ౨ 3 ౧౨ర ౧౨ర 3 ౨
ప. వి:- విపశ్చితే - విపః - చితే । పవమానాయ । గాయత । మహీ ।
౧ ౨ర ౧౨ర ౧౨ర 3 ౧ ౨ర 3 ౨ ౧౨ర 3
న । ధారా । అతి । అన్ధః । అర్షతి । అహిః । న । జూర్ణామ్ । అతి । సర్పతి ।
౧ ౨ర ౧౨ర ౧౨ర 3 ౧ ౨ర ౧ ౨ర
త్వచమ్ । అత్యః । న । క్రీడన్ । అసరత్ । వృషా । హరిః ॥ ౨ ॥

పదార్థః-హే మానవాః! యూయమ్ **విపశ్చితే** మేధావినే, **పవమానాయ** మనోబుద్ధీన్ద్రియాదీనాం పావకా జీవాత్మనే **గాయత** తన్మహత్త్వం వర్ణయత. సః **అన్ధః** అన్ధకారం, తమోగుణమ్ **అత్యర్షతి** అతిపారయతి. కథమివ? **మహీ న ధారా** మహతీ జలధారా యథా మార్గే సమాగతాం పాషాణాదిబాధామ్ అత్యర్షతి అతిపారయతి. స జీవాత్మా **జూర్ణామ్** జీర్ణామ్ **త్వచమ్** చర్మమయీం తనూమ్ **అతిసర్పతి** పరిత్యజ్య గచ్ఛతి. కథమివ? **అహిః న** సర్పః యథా **జూర్ణామ్** జీర్ణామ్ **త్వచమ్** కంచులికామ్ **అతిసర్పతి** పరిత్యజ్య గచ్ఛతి. కిఞ్చ, **వృషా** బలవాన్ **హరిః** శరీరరథస్య వాహకః స జీవాత్మా **అత్యః న** రథే నియుక్తః అశ్వః ఇవ **క్రీడన్** క్రీడాం కుర్వన్ **అసరత్** శరీరరథం వహన్ చలతి. ॥ ౨ ॥

అత్రోపమాలఙ్కారః. ॥ ౨ ॥

భావార్థః-న జానే కదా జీవో దేహం త్యక్త్వా గచ్ఛేద్, అతః సద్య ఏవ ధర్మకర్మసు మనః కార్యం, నోచేత్ పశ్చాత్తాపో భవిష్యతి. ॥ ౨ ॥

౧౬౧౫. ఈ మంత్రములో జీవాత్మ వర్ణన కలదు.

పదార్థము :- ఓ మానవులారా! మీరు (విపశ్చితే) మేధావంతులు (పవమానాయ) మనస్సు, బుద్ధి, ఇంద్రియములు మున్నగువానిని పవిత్రమొనర్చునట్టి జీవాత్మకొరకు (గాయత) గానమొనర్చుడు. దాని మహత్వమును వర్ణించుచుండుడు. అది (అన్ధః) చీకటులవంటి తమోగుణములను (అత్యర్షతి) దాటివెళ్లును (మహీ న ధారా) ఏ ప్రకారముగ జలప్రవాహమార్గములో అడ్డుగనున్న శిలలు మున్నగు బాధలను దాటి జలములు వెళ్లుచుండునో, అటులనే జీవాత్మ (జూర్ణామ్) ప్రాతదైన ముదుసలి (త్వచమ్) చర్మముతో గూడిన శరీరమును (అతిసర్పతి) వదలివేసి వెళ్లిపోవునో, (అహిః న) సర్పమెటుల (జూర్ణామ్) ప్రాతదైన (త్వచమ్) కుబుసమును (అతి సర్పతి) వదలివేసివెళ్లిపోవునో, తోడ్తో (వృషా) శక్తిమంతమైన (హరిః) శరీరరథమును లాగునట్టి ఆ జీవాత్మ (అత్యః న) రథమునకు తాల్చబడిన అశ్వములవలె (క్రీడన్) క్రీడలనొనర్చుచు (అసరత్) శరీరరథమును ధారణమొనర్చి నడుచుచుండును.॥ ౨ ॥

దీనియందు ఉపమాలంకారము గలదు.॥ ౨ ॥

భావార్థము :- జీవాత్మ శరీరమును వదలి ఎపుడు వెళ్లిపోవునో తెలియదు. కావున శీఘ్రాతిశీఘ్రముగనే ధర్మకర్మలయందు మనస్సునుంచి పూర్ణమొనర్చుకొనవలెను. అట్లుకానిచో తరువాత పశ్చాత్తాపపడవలసివచ్చును.॥ ౨ ॥

1615. O devotees! Sing to the Omniscient Purifying God, Who dispels all darkness of ignorance with the grand Vedic Speech and rains down nourishment like a mighty shower. As a serpent casts its old skin, so God removes all gloom however old it may be. He the Rainer of felicity and Destroyer of misery and sin enables his devotee to go forward like a playful horse. || 2 ||

౧౬౧౬. ఋషిః - అత్రిః । దేవతా - పవమానః సోమః । ఛన్దః - జగతీ । స్వరః - నిషాదః.

అథ జగదీశ్వరస్య గుణాన్ వర్ణయతి.

౧౬౧౬. అగ్రేగో రాజాప్యస్తవిష్యతే విమానో అహ్నాం

భువనేష్వర్పితః । హరిర్ఘృతస్నుః సుదృశీకో

అర్ణవో జ్యోతీరథః పవతే రాయ ఓక్యః ॥ ౩ ॥

ప.విః- అగ్రేగః - అగ్రే - గః । రాజా । అప్యః । తవిష్యతే । విమానః - వి - మానః । అహ్నామ్ - అ - హ్నామ్ । భువనేషు । అర్పితః । హరిః । ఘృతస్నుః - ఘృత - స్నుః । సుదృశీకః - సు - దృశీకః । అర్ణవః । జ్యోతీరథః । జ్యోతిః - రథః । పవతే । రాయే । ఓక్యః ॥ ౩ ॥

పదార్థః- అగ్రేగః అగ్రేగన్తా, **రాజా** విశ్వసమ్రాట్, **అప్యః** అద్భ్యః ప్రాణేభ్యో హితః. [ప్రాణా వా ఆపః. తై... బ్రా... ౩ । ౨ । ౫ । ౨, తా... బ్రా... ౯ । ౯ । ౪.] **అహ్నాం విమానః** దినానాం నిర్మాతా, **భువనేషు అర్పితః** లోకలోకాన్తరేషు వ్యాపకః సోమః పరమేశ్వరః, **తవిష్యతే** మహిమ గానేన వర్ధిష్యతే । **ఘృతస్నుః** వృష్ట్యుదకస్య ప్రస్రావయితా. [ఘృతమిత్యుదకనామ. నిఘం ...౧ । ౧౨. స్ను ప్రస్రవణే, అదాదిః]. **సుదృశీకః** సుష్ఠు ద్రష్టుం యోగ్యః, **అర్ణవః** సద్గుణానాం పారావారః, **జ్యోతీరథః** జ్యోతిషాం సూర్యచన్ద్ర విద్యుదాదీనాం రంహయితా, **ఓక్యః** ఓకసే దేహగృహాయ హితః, సః **హరిః** హృదయహారీ జగదీశ్వరః, **రాయే** ఐశ్వర్యాయ **పవతే** ప్రాప్నోతి. ॥ ౩॥

భావార్థః-అహోరాత్రపక్షమాసఋత్వయనసంవత్సరాదీనాం సూర్యచన్ద్రనక్షత్రాదీనాం చ నిర్మాతా సర్వేషాం హితకరః పరమేశ్వరః సర్వైర్వన్దనీయః. ॥ ౩ ॥

అస్మిన్ ఖణ్డే పరమాత్మనో జీవాత్మనో నృపతే రాచార్యస్య చ వర్ణనాదేతత్ఖణ్డస్య పూర్వఖణ్డేన సంగతిర్జ్ఞేయా.

౧౬౧౬. ఈ మంత్రములో జగదీశ్వరుని గుణములవర్ణన కలదు.

పదార్థము :- (అగ్రేగః) ముందునడుచువాడు (రాజా) విశ్వమునకు రాజగు (అప్యః) ప్రాణముల హితకరుడు (అహ్నాం విమానః) దినములను నిర్మాణమొనర్చు (భువనేషు అర్పితః) లోకలోకాంతరములలో వ్యాపకమైయున్న సోమ పరమేశ్వరుడు (తవిష్యతే) మహిమయొక్కగానములద్వార పెంపొందును (ఘృతస్నుః) వృష్టిజలములను కురిపించునట్టి (సుదృశీకః) ఉత్తమముగా దర్శించుకొనదగిన (అర్ణవః) సద్గుణముల సముద్రుడు (జ్యోతీరథః) సూర్యుడు, చంద్రుడు, విద్యుత్తు మున్నగు జ్యోతిష్మంతమగు పదార్థములను వేగముగా నడుపునట్టి (ఓక్యః) గృహమువంటి శరీరమునకు హితకరుడగు (హరిః) ఆ హృదయహారియగు జగదీశ్వరుడు (రాయే) ఐశ్వర్యముల నిచ్చుటకొరకు (పవతే) ప్రాప్తించగలడు.॥ 3 ॥

భావార్థము :- దినములు, రాత్రులు, వారములు, పక్షములు, మాసములు, ఋతువులు, దక్షిణాయన ఉత్తరాయణములు, సంవత్సరములు మున్నగువానిని మరియు సూర్యుడు, చంద్రుడు, నక్షత్రములు మున్నగువానిని నిర్మాణమొనర్చువాడు, ఎల్లరకు హితకారియగు పరమేశ్వరుడు అందరకు వందనీయుడై యున్నాడు.॥ 3 ॥

ఈ ఖండములో పరమాత్మ, జీవాత్మ, రాజు మరియు ఆచార్యుల వర్ణనయుండుటచే ఈ ఖండమునకు పూర్వఖండముతో సంబంధము గలదు.

పదహారవ అధ్యాయము నాల్గవఖండము సమాప్తమైనది.

పదహారవ అధ్యాయముకూడ ముగిసినది.

ఏడవ ప్రపాఠకమందలి మూడవసగముకూడ ముగిసినది.

1616. God Who is the foremost King to be approached by all and Who is the Creator of all luminaries, pervading all worlds, Destroyer of all misery, the Giver of splendour, Charming on account of His attributes, the Ocean of virtues, Whose Chariot is formed of the rays of light - i.e. Resplendent, the Lord of wealth purifies us, giving us the wealth of Wisdom. || 3 ||



అథ సప్తదశోఽధ్యాయః అష్టమే ప్రపాఠకే ప్రథమోఽర్ధశ్చ.

పదునేడవ అధ్యాయము

౧౬౧౭. ఋషిః - శునః శేప ఆజీగర్తిః । దేవతా - అగ్నిః । ఛన్దః - గాయత్రీ । స్వరః - షడ్జః.

తత్రాదౌ పరమాత్మా ప్రార్థ్యతే.

౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ర
౧౬౧౭. విశ్వేభిరగ్నే అగ్నిభిరిమం యజ్ఞమిదం వచః ।
౧ ౨
చనో ధాః సహసో యహో ॥ ౧ ॥

౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౧ ౨ర
ప.విః- విశ్వేభిః - అగ్నే । అగ్నిభిః - ఇమమ్ । యజ్ఞమ్ - ఇదమ్ । వచః
౧ ౨ర ౩
। చనః । ధాః । సహసః । యహో ॥ ౧ ॥

పదార్థః-హే **అగ్నే** జగన్నాయక పరమాత్మన్! త్వమ్ **విశ్వేభిః** సర్వైః **అగ్నిభిః** సంకల్పోత్సాహమహత్త్వా కాంక్షావీరతాదీనామ్ అర్చిభిః, **ఇమమ్** ఏతమ్ **యజ్ఞమ్** అస్మదీయం జీవనయజ్ఞమ్ ఆయాహీతి శేషః. **ఇదమ్** ఏతత్ **వచః** వచనం, త్వం శృణు. హే **సహసః యహో** బలస్య పుత్రవద్ విద్యమాన, అతిశయబలవన్! త్వమ్ అస్మభ్యమ్ **చనః** ఆనన్దామృతమ్ **ధాః** దేహి. ॥ ౧ ॥

భావార్థః-నిరగ్నిర్మానవో మృతవద్ భవతి. అతో హృదయేఽగ్నీన్ ప్రజ్వాల్యాఽఽశావాదేన సహ కర్మయోగమాశ్రిత్య విజయశ్రీః సర్వైరాప్తవ్యా. ॥ ౧ ॥

౧౬౧౭. ఈ మంత్రములో పరమాత్మను ప్రార్థించబడినది.

పదార్థము :-(అగ్నే) జగన్నాయకుడవగు ఓ పరమేశ్వరా! నీవు (విశ్వేభిః) సమస్త (అగ్నిభిః) సంకల్పములు, ఉత్సాహములు, మహత్వాకాంక్షలు, వీరత్వము మున్నగు అగ్నులతో గూడ (ఇమమ్) దీనియందు (యజ్ఞమ్) మా జీవనయజ్ఞములో పాల్గొనుము. (ఇదమ్) ఈ (వచః) వచనములను వినుము. (సహసః యహో) బలముయొక్క పుత్రుడవు అనగా అతి శక్తిశాలివగు ఓ పరమాత్మా! నీవు మాకు (చనః) ఆనందామృతమును (ధాః) ప్రదానమొనర్చుము.॥ ౧ ॥

భావార్థము :-అగ్నిహీనులగు మనుష్యులు మృతప్రాయులుగ నుందురు. కావున హృదయమునందు అగ్నులను ప్రజ్వలితమొనర్చి ఆశావాదముతోగూడ, కర్మయోగముయొక్క సహాయమును పొంది ఎల్లరును విజయశీలురైపోవలెను.॥ ౧ ॥

1617. O God attainable with the power of Yoga and knowledge! enable us to uphold and keep up this sacrifice, this Vedic speech and knowledge with the help of enlightened persons. || 1 ||

౧౬౧౮. ఋషిః - శునః శేప ఆజీగర్తిః । దేవతా - అగ్నిః । ఛన్దః - గాయత్రీ । స్వరః - షడ్జః.

అథ పరమాత్మని సమర్పణం కురుతే.

౨ ౩ ౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
౧౬౧౮. యచ్చిద్ధి శశ్వతా తనా దేవందేవం యజామహే ।
౧ ౨ర ౩ ౨
త్వే ఇద్ధూయతే హవిః ॥ ౨ ॥

౨ ౩ ౨ ౧౨ర ౧౨ర ౩౧ ౨ ౩౨ ౩
ప. వి:- యత్ - చిత్ - హి । శశ్వతా । తనా । దేవందేవమ్ -దేవమ్ - దేవమ్।
౧ ౨ర ౧ ౨ ౩ ౨
యజామహే । త్వేఇతి । ఇత్ - హూయతే । హవిః ॥ ౨ ॥

పదార్థః- యత్ చిత్ హి యద్యపి **శశ్వతా** ప్రమరేణ **తనా** ధనేన. [తనా ఇతి ధననామసు పఠితమ్. నిఘం ...౨।౧౦. తనేన ఇతి ప్రాప్తే 'సుపాం సులుక్'... అ... ౭।౧।౩౯ ఇతి విభక్తేరాకారాదేశః.] వయమ్, **దేవం దేవమ్** విద్వాంసమ్ విద్వాంసమ్ **యజామహే** సత్కుర్మః, తథాపి హే అగ్నే జగన్నాయక పరమాత్మన్! వస్తుతః **హవిః** హోతవ్యం సమర్పణీయం వస్తు ఆత్మమనోబుద్ధ్యాదికమ్ సర్వం కర్మ చ **త్వే ఇత్** త్వయి ఏవ **హూయతే** అస్మాభిః సమర్ప్యతే. ॥ ౨ ॥

భావార్థః- యథోచితః సత్కారో మాతాపిత్రతిథినృపత్యాచార్యోపదేశకవానప్రస్థపరివ్రాజకాదీనాం సర్వేషామేవ కర్తవ్యః, కిన్తు జగదుత్పాదకధారకసంహారకాదిరూపేణైకః పరమేశ్వర ఏవ పూజనీయః.॥ ౨ ॥

౧౬౧౮. ఈ మంత్రములో పరమాత్మయందు సమర్పించబడు విషయముకలదు.

పదార్థము :- (యత్ చిత్ హి) ఐనప్పటికి (శశ్వతా) సమృద్ధియైన (తనా) ధనముతో మనము (దేవం దేవమ్) ప్రతి విద్వాంసుని (యజామహే) సత్కారమొనర్చినను ఓ అగ్నే! ఓ జగన్నాయకడువు నగు పరమేశ్వరా! వాస్తవముగనే (హవిః) సమర్పించదగిన ఆత్మ, మనసు, బుద్ధి మున్నగు మరియు సకలకర్మలు (త్వే ఇత్) నీయందు మాత్రమే (హూయతే) మాద్వారా సమర్పితమగును.॥ ౨ ॥

భావార్థము :- యథోచిత సత్కారములు తల్లి, తండ్రి, అతిథి, రాజు, ఆచార్యుడు, ఉపదేశకుడు, వానప్రస్థులు, సన్యాసులు మున్నగువారందరకును చేయవలసియే యుండును. ఐనను

జగదుత్పాదకుడు, ధారణమొనర్చువాడు, సంహారకర్త మున్నగురూపములలో ఆ ఏకేశ్వరుని మాత్రమే పూజించుట యోగ్యమైయుండును.॥ ౨ ॥

1618. O God, though in this non-violent sacrifice, we worship with our wealth many enlightened persons, our heart is offered to Thee and Thee only. || 2 ||

౧౬౧౯. ఋషిః - శునః శేప ఆజీగర్తిః । దేవతా - అగ్నిః । ఛన్దః - గాయత్రీ । స్వరః - షడ్జః.

అథోపాస్యోపాసకయోః సమ్బన్ధమాహ.

౧౬౧౯. ప్రియో నో అస్తు విశ్పతిర్హోతా మన్ద్రో వరేణ్యః ।
ప్రియాః స్వగ్నయో వయమ్ ॥ 3 ॥

ప.వి:- ప్రియః । నః । అస్తు । విశ్పతిః । హోతా । మన్ద్రః । వరేణ్యః । ప్రియాః । స్వగ్నయః - సు - అగ్నయః । వయమ్ ॥ 3 ॥

పదార్థః-విశ్పతిః ప్రజాపాలకో నృపతిరివ సర్వేషాం జనానాం పాలకః, **హోతా** దాతవ్యానాం వస్తూనాం ప్రదాతా, **మన్ద్రః** ఆనన్దప్రదః, **వరేణ్యః** వరణీయః జగదీశ్వరః **నః** అస్మాకమ్ **ప్రియః** ప్రీతివిషయః **అస్తు** భవతు. **స్వగ్నయః** శుభానాం సంకల్పోత్సాహరాష్ట్రీయతావీరతాదీనామ్ ఆహవనీయాదీనాం వా అగ్నీనాం సమ్పాదకాః **వయమ్** వయమ్ ఉపాసకా జనా అపి, తస్య జగదీశ్వరస్య **ప్రియాః** ప్రీతివిషయాః, స్యామేతి శేషః. ॥ 3 ॥

అత్రాన్యోన్యాలఙ్కారః. ॥ 3 ॥

భావార్థః-యదా మనుష్యాః పరమాత్మని ప్రీతిం కుర్వన్తి తదా సోఽపి తేషు ప్రీతిం కరోతి. ॥ 3॥

౧౬౧౯. ఈ మంత్రములో ఉపాస్య, ఉపాసకుల సంబంధమును వర్ణించబడినది.

పదార్థము :-(విశ్పతిః) ప్రజాపాలకుడగు రాజువలె మానవులెల్లర పాలనకర్తయగు (హోతా) ఈయదగిన పదార్థములనిచ్చునట్టి (ఇన్ద్రః) ఆనందప్రదాత (వరేణ్యః) వరించదగిన జగదీశ్వరుడు (నః) మాకు (ప్రియః) ప్రియతముడై (అస్తు) ఉండుగాక (స్వగ్నయః) శుభసంకల్పము, ఉత్సాహము, రాష్ట్రీయత్వము, వీరత్వము మున్నగునవి, లేక ఆహవనీయ మున్నగు అగ్నులుగల (వయమ్) ఉపాసకులమగు మేముకూడ జగదీశ్వరుని (ప్రియాః) ప్రియులమేయై యుండవలెను.॥ 3 ॥

ఈ మంత్రములో అన్యోన్యాలంకారము కలదు. ॥ 3 ॥

భావార్థము :- మనుష్యులు పరమాత్మను ప్రేమించునప్పుడు ఆయనయును వారిని ప్రేమించును.॥ 3 ॥

1619. May He the Lord of all, Giver of peace and happiness, most acceptable, be our beloved and may we with bright fire of aspiration be dear to Him. || 3 ||

౧౬౨౦. ఋషిః – మధుచ్ఛన్దా వైశ్వామిత్రః । దేవతా – ఇన్ద్రః । ఛన్దః – గాయత్రీ । స్వరః – షడ్జః.

తత్రాదావిన్ద్రనామ్నా పరమాత్మవిషయమాహ.

౧ ౨ ౩౨ ౩౨ ౩ ౧ ౨ ౩ ౧౨
౧౬౨౦. ఇన్ద్రం వో విశ్వతస్పరి హవామహే జనేభ్యః ।

౩ ౧ ౨ ౩ ౧౨
అస్మాకమస్తు కేవలః ॥ ౧॥

౧ ౨ర ౩ ౧ ౨ ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౩ ౧ ౨
ప. వి:– ఇన్ద్రమ్ । వః । విశ్వతః । పరి । హవామహే । జనేభ్యః । అస్మాకమ్।
౩ ౧ ౨ర
అస్తు । కేవలః ॥ ౧ ॥

పదార్థః- హే సఖాయః! **విశ్వతః పరి** సర్వేభ్యః ఉపరి వయమ్ **ఇన్ద్రమ్** విఘ్నవిదారకం పరమైశ్వర్యవన్తం పరమాత్మానమ్ **జనేభ్యః వః** ప్రజాభ్యః యుష్మభ్యమ్ **హవామహే** ఆహ్వయామః. సః **అస్మాకమ్** స్తోత్ౄణామ్ **కేవలః** అద్వితీయః సఖా **అస్తు** జాయతామ్. ॥ ౧ ॥

భావార్థః-కామం మాతాపితృనృపత్యాదయోఽస్మాకం సుఖప్రదా భవన్తి, పరం సదా సహాయః సదాఽశరణ శరణః సదా ధైర్యప్రదః సఖా తు జగదీశ్వర ఏవ. ॥ ౧ ॥

౧౬౨౦. ఈ మొదటి మంత్రములో ఇంద్రనామముచే పరమాత్మవర్ణన కలదు.

పదార్థము :- ఓ మిత్రులారా! (విశ్వతః పరి) అన్నిటికన్నపైన, అనగా ముందుగా మేము (ఇన్ద్రమ్) విఘ్ననాశకుడు, పరమైశ్వర్యశాలియగు పరమాత్మను (జనేభ్యః వః) ప్రజలగు మీకొరకు (హవామహే) ఆహ్వానించుచున్నాము. ఆయన (అస్మాకమ్) స్తోతలమగు మాకొరకు (కేవలః) అద్వితీయ (సఖా) మిత్రుడై (అస్తు) యున్నాడు.॥ ౧ ॥

భావార్థము :- అగుటకు మాత్రమే తల్లి, తండ్రి, రాజు మున్నగువారు మనకు సుఖములనిచ్చువారై యుండినను నిరంతర సహాయకుడు, అనాథరక్షకుడు, నిరంతరము ధైర్యప్రదాత మరియు వాస్తవమగు మిత్రుడు ఆ పరమాత్మయే యై యున్నాడు.॥ ౧ ॥

1620. O friends! We worship God for the welfare of you and all other people. May He be the only object of our worship and desire. || 1 ||

౧౬౨౧. ఋషిః - మధుచ్ఛన్దా వైశ్వామిత్రః । దేవతా - ఇన్ద్రః । ఛన్దః - గాయత్రీ । స్వరః - షడ్జః.

అథ పరమాత్మానం ప్రార్థయతే.

౧ ౨ 3 ౨ 3౧ ౨ర 3౧ ౨
౧౬౨౧. స నో వృషన్నముం చరుం సత్రాదావన్నపా వృధి ।
3౨ 3 ౧ ౨
అస్మభ్యమప్రతిష్కృతః ॥ ౨ ॥

3 ౨ 3౨ ౧ ౨ర ౧ ౨ర 3
ప.వి:- సః । నః । వృషన్ । అముమ్ । చరుమ్ । సత్రాదావన్ - సత్రా - దా
౧౨ర 3 ౧ ౨ ౧౨ర 3
వన్ । అప । వృధి । అస్మభ్యమ్ । అప్రతిష్కృతః - అ - ప్రతిష్కృతః ॥ ౨ ॥

పదార్థః- హే **వృషన్** సుఖవర్షక, **సత్రాదావన్,** యుగపద్ దానప్రద సత్యప్రేరక సృష్టియజ్ఞసమ్పాదక వా జగదీశ్వర! **అప్రతిష్కృతః** అసఙ్ఖలితః. [అప్రతిష్కృతః అప్రతిష్కృతోఽప్రతిస్ఖలితో వేతి. నిరుక్తమ్ ౬ । ౧౬.] **సః** అసౌ త్వమ్ **అస్మభ్యమ్** త్వదాజ్ఞాయాం పురుషార్థే చ వర్తమానేభ్యః ఉపాసకేభ్యః **అముం చరుమ్** సూర్యప్రతిబన్ధకం మేఘమివ ఏతం మోక్షమార్గప్రతిబన్ధకం కదాచారాదికమ్. [చరురితి మేఘనామ. నిఘం ...౧ । ౧౦.] **అపావృధి** దూరీకురు. ॥ ౨ ॥

భావార్థః-యథా సూర్యః స్వప్రకాశసఞ్చారబాధకం మేఘకపాటమపావృత్య భూమణ్డలం ప్రకాశయతి తథైవ జగదీశ్వరోఽస్మాకం మోక్షబాధకమవిద్యాదుష్కర్మాదికమపసార్యాస్మాన్ మోక్షం ప్రాపయతి. ॥ ౨ ॥

౧౬౨౧. ఈ మంత్రములో పరమాత్మను ప్రార్థించబడినది.

పదార్థము :-(వృషన్) సుఖవర్షమును కురిపించువాడవు (సత్రాదావన్) ఏకమొత్తముగ దానమునిచ్చువాడవు, సత్యప్రేరకుడవు, లేక సృష్టియజ్ఞ సంపాదకుడవగు ఓ జగదీశ్వరా! (అప్రతిష్కృతః) అవిచలుడవు (సః) నగు నీవు (అస్మభ్యమ్) మీ యాజ్ఞలో మరియు పురుషార్థముతో వర్తించుచుండు ఉపాసకులమగు మాకొరకు (అముం చరుమ్) సూర్యుని ప్రతిబంధకములగు మేఘములవలె ఈ మోక్షమార్గములో విఘ్నములను గలిగించు అజ్ఞానము, దురాచారము మున్నగువానిని (అపావృధిః) దూరమొనర్చుము.॥ ౨ ॥

భావార్థము :-సూర్యు డెటుల తన ప్రకాశవుయొక్క సంచారవమునందు బాధనుగలిగించునట్టి మేఘరూప తలుపులను తెరచివేసి భూమండలమును ప్రకాశపరచునో,

అటులనే జగదీశ్వరుడు మన మోక్షమార్గములో బాధకములగు అవిద్య, అనగా అజ్ఞానము, దుష్కర్మలు మున్నగువానిని తొలగించి మనకు మోక్షమును ప్రాప్తింపజేయును.॥ ౨ ॥

1621. O Giver of all gifts, Rainer of felicity! Increase our devotional sentiment and quieten this cloud - like restless mind. Thou art irresistible for us O Lord! || 2 ||

౧౬౨౨. ఋషిః - మధుచ్ఛన్దా వైశ్వామిత్రః । దేవతా - ఇన్ద్రః । ఛన్దః - గాయత్రీ । స్వరః - షడ్జః.

అథ కీదృశః పరమాత్మా క ఇవ కాన్ ప్రాప్నోతీత్యాహ.

౧ ౨ ౩ ౨౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
౧౬౨౨. వృషా యూథేవ వంసగః కృష్టీ రియర్త్యోజసా ।
౧ ౨ ౩ ౧ ౨
ఈశానో అప్రతిష్కృతః ॥ 3 ॥

౧ ౨ర ౩ ౨ ౩ ౧ ౨ర ౩ ౨ ౩ ౧౨ర ౧
ప.వి:- వృషా । యూథా - ఇవ । వంసగః । కృష్టీః । ఇయర్తి । ఓజసా । ఈ
౨ర ౧ ౨ర ౩
శానః । అప్రతిష్కృతః - అ - ప్రతిష్కృతః ॥ 3 ॥

పదార్థః-వంసగః వననీయగతిః, కమనీయగమనః **వృషా** వృషభః **యూథా ఇవ** గోయూథాని ఇవ **వృషా** శుభగుణవర్షణకర్తా **వంసగః** వంసం ధర్మసేవినం గచ్ఛతీతి తథావిధః **ఈశానః** జగదీశ్వరః **అప్రతిష్కృతః** కేనాపి అప్రతిరుద్ధః సన్ **ఓజసా** బలేన **కృష్టీః** ఉపాసకాన్ మనుష్యాన్ **ఇయర్తి** ప్రాప్నోతి. ॥ 3 ॥

అత్ర శ్లిష్టోపమాలఙ్కారః. ॥ 3 ॥

భావార్థః-యే శ్రద్ధయా పరమేశ్వరముపాసతే పరమేశ్వరోఽపి తేషాం ధర్మాత్మనాం జనానాం సాహాయ్యమవశ్యం కరోతి తేభ్యో బలం చ దదాతి. ॥ 3 ॥

౧౬౨౨. ఈ మంత్రములో పరమాత్మ ఎటుల ఎవరివలె ఎవరికి ప్రాప్తించునను విషయము కలదు.

పదార్థము :- (వంసగః) జ్ఞానముతో నడచునట్టి (వృషా) ఆబోతు (యూథా ఇవ) గోవుల మందలో ఎటుల ప్రవేశించునో, అటులనే (వృషా) శుభగుణములను వర్షింపజేయునట్టి (వంసగః) ధర్మసేవకులవద్దకి వెళ్లునట్టి (ఈశానః) జగదీశ్వరుడు (అప్రతిష్కృతః) ఎవ్వరితో గూడ నిరోధింపబడకుండ (ఓజసా) బలముతోగూడ (కృష్టీః) ఉపాసకులచెంతకు (ఇయర్తి) చేరుచుండును.॥ 3 ॥

దీనియందు శ్లిష్టోపమాలంకారము గలదు.॥ 3 ॥

భావార్థము :-శ్రద్ధతో పరమేశ్వరుని ఉపాసనయొనర్చువారిని పరమేశ్వరుడు కూడ అట్టి ధర్మాత్ములకు అవశ్యముగా సహకారము నొనర్చుచు వారికికావలసిన శక్తినిచ్చుచుండును.॥ 3 ॥

1622. As the strong bull leads on the herds, He the Rainer of happiness stirs the people with His might, the Ruler irresistible and Fulfiller of all noble desires. || 3 ||

౧౬౨౩. ఋషిః - శంయుర్బార్హస్పత్యః । దేవతా - అగ్నిః ।

ఛన్దః - బార్హతః ప్రగాథః (బృహతీ) । స్వరః - మధ్యమః.

తత్ర ప్రథమా ఋక్ పూర్వార్చికే ౪౧ క్రమాఙ్కే వ్యాఖ్యాతపూర్వా.

అత్ర పరమేశ్వర ఆచార్యశ్చ ప్రార్థ్యతే.

౧ ౨ ౩ ౨ ౩ ౨ఉ ౩ ౧ ౨
౧౬౨౩. త్వం నశ్చిత్ర ఊత్యా వసో రాధాంసి చోదయ ।
౩ ౨ ౩ ౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ర
అస్య రాయస్త్వమగ్నే రథీరసి విదా గాధం తుచే తునః ॥ ౧ ॥

౨ ౩ ౨ ౩ ౨ ౧ ౨ర ౧ ౨ర ౩
ప.విః- త్వమ్ । నః । చిత్రః । ఊత్యా । వసో । రాధాంసి । చోదయ ।
౨ ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౨
అస్య । రాయః । త్వమ్ । అగ్నే । రథీః । అసి । విదాః । గాధమ్ । తుచే । తు ।
౩
నః ॥ ౧ ॥

పదార్థః-హే **వసో** నివాసక పరమేశ్వర ఆచార్య వా! **చిత్రః** అద్భుతగుణః **త్వమ్ ఊత్యా** రక్షయా సార్ధమ్ **నః** అస్మభ్యమ్ **రాధాంసి** విద్యాధనాని సచ్చారిత్ర్యాదిధనాని అధ్యాత్మైశ్వర్యాణి చ **చోదయ** ప్రేరయ. హే **అగ్నే** విద్వన్ అగ్రనాయక తేజస్విన్ పరమేశ్వర ఆచార్య వా! **త్వమ్ అస్య** ఏతస్య **రాయః** విద్యాసదాచారాదిధనస్య **రథీః** స్వామీ **అసి** విద్యసే. అతః **నః** అస్మాకమ్ **తుచే** అపత్యాయ **తు** క్షిప్రమ్ **గాధమ్** తలస్పర్శి పాణ్డిత్యమ్ **విదాః** లమ్భయ. ॥ ౧ ॥

భావార్థః-యథా జగదీశ్వరః సర్వేషామాత్మని జ్ఞానసద్గుణాదికం ప్రేరయతి తథైవ విద్వాంసో గురుజనా గృహస్థాన్ సమ్యగుపదిశన్తు, తేషాం పుత్రపౌత్రాదీంశ్చ గురుకులే సర్వా విద్యా అధ్యాప్య విదుషశ్చరిత్రవతశ్చ కుర్యుః. ॥ ౧ ॥

౧౬౨౩. ఈ మంత్రము పూర్వార్చికయందలి ౪౧వ ఋచయే. అచ్చట దీని వ్యాఖ్యనొనర్చబడినది. ఇప్పుడిచట ప్రకరణాంతరముగ పరమాత్మ మరియు ఆచార్యులను ప్రార్థించబడినది.

పదార్థము :-(వసో) ఓ నివాసక పరమేశ్వరా, లేక ఆచార్యా! (చిత్రః) అద్భుతగుణములుగల

(త్వమ్) మీరు (ఊత్యా) రక్షణతోగూడ (నః) మాకొరకు (రాధాంసి) విద్యాధనము, సచ్చరిత్రత మున్నగు ధనములు మరియు ఆధ్యాత్మిక ఐశ్వర్యముల (చోదయ) ప్రేరితమొనర్పుము (అగ్నే) విద్వాంసులు, అగ్రనాయకులు తేజోవంతులునగు ఓ పరమేశ్వరా! లేక ఆచార్యా! (త్వమ్) నీవు (అస్య) ఈ (రాయః) విద్య, సదాచారము మున్నగు ధనముల (రథీః) స్వామివియై (అసి) ఉన్నావు. కావున (నః) మాయొక్క (తుచే) సంతానముకొరకు (తు) శీఘ్రముగనే (గాధమ్) తలకుమించిన పాండిత్యమును (విదాః) ప్రాప్తింపజేయుము. ॥ ౧ ॥

భావార్థము :- జగదీశ్వరు డెటుల అందరియాత్మలందు జ్ఞానము, సద్గుణములు మున్నగువానిని ప్రేరితమొనర్చునో, అటులనే విద్వాంసులగు గురువులు గృహస్థులకు ఉత్తమమగు ఉపదేశములనొనర్చవలెను. మరియు వారి పుత్ర పౌత్రాదులను గురుకులములందు సకల విద్యలను నేర్పించి విద్వాంసులను మరియు చరిత్రవంతులనుగ నొనర్చవలెను. ॥ ౧ ॥

1623. O All supporting gracious God : Thou art wonderful with thy protective power. Grant unto us material and spiritual wealth in the form of wisdom, peace and bliss. Thou art the Lord and charioteer of all this wealth. Grant prosperity honour and safety for our progency. || 1 ||

౧౬౨౪. ఋషిః - శంయుర్బార్హస్పత్యః । దేవతా - అగ్నిః ।

ఛన్దః - బార్హతః ప్రగాథః (సతోబృహతీ) । స్వరః - పఞ్చమః.

అథ పునరపి పరమేశ్వరమాచార్యం చాహ.

౧ ౨ ౩ ౧ ౨ర ౩ ౨ ౩ ౧ ౨ర ౩ ౧ ౨
౧౬౨౪. పర్షి తోకం తనయం పర్తృభిష్ట్వమదబ్ధైరప్రయుత్వభిః ।
౨౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩
అగ్నే హేడాంసి దైవ్యా యుయోధి
౧ ౨ ౩ ౧ ౨
నోఽదేవాని హ్వారాంసి చ ॥ ౨ ॥

౧౨ర ౩ ౨ ౧౨ర ౩ ౧ ౨ ౧౨ర ౩
ప. వి:- పర్షి । తోకమ్ । తనయమ్ । పర్తృభిః । త్వమ్ । అదబ్ధైః - అ - దబ్ధైః।
౧ ౨ర ౩ ౧౨ర ౧ ౨ర ౧౨ర ౩
అప్రయుత్వభిః - అ - ప్రయుత్వభిః । అగ్నే । హేడాంసి । దైవ్యా । యుయోధి।
౧౨ర ౩ ౧ ౨ర ౩
నః । అదేవాని - అ - దేవాని । హ్వారాంసి । చ ॥ ౨ ॥

పదార్థః-హే **అగ్నే** అగ్రనేతః పరమాత్మన్ ఆచార్య వా! త్వమ్ **అదబ్ధైః** అబాధైః **అప్రయుత్వభిః** అస్మత్తోఽపృథగ్ భూతైః, సదా సంనిహితైరిత్యర్థః. [ప్ర యు మిశ్రణామిశ్రణయోః,

క్వనిప్ ప్రయుత్వా. తతో నఞ్ సమాసః.] **పర్తృభిః** పాలన పూరణ ప్రకారైః [పృ పాలనపూరణయోః, బహులమన్యత్రాపి' ఉ... ౨ । ౯౬ ఇతి తృచ్.] **తోకం తనయమ్** పుత్రం పౌత్రం చ **పర్షి** పాలయ, విద్యాదిభిః పూరయ చ. **నః** అస్మాకమ్ **దైవ్యా** దైవ్యాని, దేవేషు ధార్మికేషు విద్వత్సు ప్రయుక్తాని **హేడాంసి** అనాదరరూపాన్ అపరాధాన్. [హేడృ అనాదరే, భ్వాదిః, 'సర్వధాతుభ్యోఽసున్' ఉ... ౪ । ౧౯౦ ఇత్యసున్.] **అదేవాని చ** అవాఞ్ఛనీయాని చ **హ్వారాంసి** కుటిలాని కర్మాణి **యుయోధి** పృథక్ కురు. ॥ ౨ ॥

భావార్థః-పరమాత్మనః ప్రేరణయా గురూణాం చ శిక్షయా సర్వైర్జనైర్దుర్గుణదుర్వ్యసనాదీని పరిహర్తవ్యాని సద్గుణాః సత్కర్మాణి చ ప్రాప్తవ్యాని. ॥ ౨ ॥

౧౬౨౪. ఈ మంత్రమందును మరల పరమేశ్వరుడు మరియు ఆచార్యుల విషయమే కలదు.

పదార్థము :-(అగ్నే) ఓ పరమాత్మ లేక ఆచార్యా! (త్వమ్) నీవు (అదబ్ధైః) బాధించునట్టి (అప్రయుత్వభిః) వదలిపెట్టనట్టి (పర్తృభిః) పాలన, పోషణ విధములచే (తోకం తనయమ్) పుత్రపౌత్రుల (పర్షి) పాలనమొనర్చుము మరియు వారిని విద్య మున్నగువానితో పరిపూర్ణమొనర్చుము (నః) మాయొక్క (దైవ్యా) ధార్మికవిద్వాంసులయెడచేయబడునట్టి (హేడాంసి) అనాదరరూప అపరాధములను (అదేవాని చ) మరియు అవాంఛనీయ (హ్వారాంసి) కుటిలకర్మలను (యుయోధి) మానుండి వేరుచేయుము.॥ ౨ ॥

భావార్థము :-పరమాత్మప్రేరణచే మరియు గురువుల శిక్షణచే మనుష్యులెల్లరును దుర్గుణములు, దుర్వ్యసనములు మున్నగువానిని వదలివేయవలెను. మరియు సద్గుణములు, సత్కర్మలను స్వంతపరచుకొనవలెను.॥ ౨ ॥

1624. O God! Do Thou save our sons and grandsons with thy preserving indestructible powers, never negligent. Keep far from us the insult of the enlightened truthful persons and wickedness of Godless men. [Let us never insult venerable wise men]. || 2 ||

౧౬౨౫. ఋషిః - వసిష్ఠః । దేవతా - విష్ణుః । ఛన్దః - త్రిష్టుప్ । స్వరః - ధైవతః.

అథ పరమాత్మస్వరూపమాహ.

౧ ౨ర ౩౨౩ ౨ ౩ ౧ ౨ర ౩ ౧
౧౬౨౫. కిమిత్తే విష్ణో పరిచక్షి నామ ప్ర యద్వవక్షే

౨ ౩౧ ౨ ౧ ౨ర ౩౧ ౨ర
శిపివిష్టో అస్మి । మా వర్పో అస్మదప గూహ

౩౨ఉ ౩౧ ౨ ౩ ౨ ౩౧ ౨
ఏతద్ యదన్యరూపః సమిథే బభూథ ॥ ౧ ॥

౨ ౩ ౧ ౨ ౩ ౧౨ర ౧ ౨ర
ప. వి:- కిమ్ । ఇత్ - తే । విష్ణో । పరిచక్షి - పరి - చక్షి । నామ । ప్ర ।
౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౧౨ర ౩౨ ౧౨ర
యత్ । వవక్షే । శిపివిష్టః - శిపి - విష్టః । అస్మి । మా । వర్పః । అస్మత్ । అప ।
౩ ౨ ౩౧ ౨ ౩౨ ౩ ౨ ౩
గూహః । ఏతత్ । యత్ । అన్యరూపః - అన్య - రూపః । సమిథే - సమ్ -
౨ ౩ ౧ ౨
ఇథే । బభూథ ॥ ౧ ॥

పదార్థః- హే **విష్ణో** సర్వవ్యాపక జగదీశ! [యో వేవేష్టి వ్యాప్నోతి చరాచరం జగత్ స విష్ణుః.] **కిమ్ ఇత్ తే** కిమ్ ఏతదేవ తవ **పరిచక్షి** పరిఖ్యాపనీయమ్ **నామ** స్వరూపమ్ అస్తి, **యత్ ప్ర వవక్షే** ప్రబ్రూషే **శిపివిష్టః** రశ్మిభిరావృతః, తేజస్వీత్యర్థః **అస్మి** భవామి ఇతి. తదతిరిక్తమపి త్వదీయం స్వరూపం వర్తతే ఇత్యాహ **ఏతత్ - వర్పః** ఇదం రూపమ్ **అస్మత్** అస్మత్సకాశాత్ **మా అప గూహః** న సంవృణు **యత్ సమిథే** ఉపాసనాయజ్ఞే. [సమిథే ఇతి సంగ్రామనామసు పఠితమ్. నిఘం ...౨ । ౧౭। సంగ్రామవాచినః శబ్దా యజ్ఞవాచినోఽపి దృశ్యన్తే.] **అన్యరూపః** జగత్ప్రపఞ్చాధిష్ఠితాద్ రూపాద్ భిన్నరూపః **బభూథ** భవసి. [తథా చోక్తం పురుషసూక్తే త్రి పాదూర్ధ్వ - ఉదైత్ పురుషః పాదోఽస్యేహాభవత్పునః [ఋ... ౧౦ । ౯౦ । ౪ ఇతి.] ॥ ౧ ॥

యాస్కాచార్యో మన్త్రమిమమేవం వ్యాచష్టే - [శిపివిష్టో విష్ణురితి విష్ణోర్ద్వే నామనీ భవతః. కుత్సితార్థీయం పూర్వం భవతీత్యౌపమన్యవః. కిం తే విష్ణోఽప్రఖ్యాతమేతద్ భవత్యప్రఖ్యాపనీయం యన్నః ప్రబ్రూషే శేప ఇవ నిర్వేష్టితోఽస్మీత్యప్రతిపన్నరశ్మిః. అపి వా ప్రశంసానామైవాభిప్రేతం స్యాత్. కిం తే విష్ణో ప్రఖ్యాతమేతద్ భవతి ప్రఖ్యాపనీయం యదుత ప్రబ్రూషే శిపివిష్టోఽస్మీతి ప్రతిపన్నరశ్మిః. శిపయోఽత్ర రశ్మయ ఉచ్యన్తే, తైరావిష్టో భవతి. మా వర్పో అస్మదపగూహ ఏతత్, వర్ప ఇతి రూపనామ, వృణోతీతి సతః యదన్యరూపః సమిథే సంగ్రామే భవసి సంయతరశ్మిః. నిరు... ౫ । ౮.]

భావార్థః- సూర్యాదౌ జగత్ప్రపంచే పరమాత్మనో యత్ తేజోమయం రూపం తత్ సర్వేషాం దృగ్గోచరం జాయతే, పరం తస్య జగత్ప్రపంచాతీతం యద్ వాస్తవం రూపం తద్ యోగిన ఏవ సాక్షాత్ కుర్వన్తి.॥ ౧ ॥

౧౬౨౫. ఈ మంత్రములో పరమాత్మయొక్క స్వరూపమును వర్ణించబడినది.

పదార్థః- **ఏషా ఉ** ఇయం ఖలు **అపూర్వ్యా** అనుపమా, **ప్రియా** ప్రీతికరీ **ఉషాః** ప్రకాశమయీ ఋతమ్భరా ప్రజ్ఞా **దివః** ద్యోతమానాత్ ఆత్మలోకాత్ **వ్యుచ్ఛతి** ప్రకటీభవతి. హే **అశ్వినా** తయా ఋతమ్భరయా ప్రజ్ఞయా చమత్కృతౌ మన ఆత్మానౌ! అహమ్ **వామ్** యువామ్ **బృహత్** బహు **స్తుషే** స్తౌమి. ॥ ౧ ॥

భావార్థః- యదా యోగినో మానసాకాశే ఋతమ్భరా ప్రజ్ఞారూపిణీ దివ్యోషా ఆవిర్భవతి తదా దేహస్థాన్యాత్మమనోబుద్ధిప్రాణేన్ద్రియాదీని సర్వాణ్యపి దివ్యేన జ్యోతిషా ప్రదీప్తాని జాయన్తే. ॥ ౧ ॥

౧౭౨౮. ఈ మొదటి ఋచ పూర్వార్చికయందలి ౧౭౮వ మంత్రముపై మొదట వ్యాఖ్యానించబడినది. ఇప్పుడిచట ఋతంభరా ప్రజ్ఞ విషయములో వ్యాఖ్యానించబడుచున్నది.

పదార్థము :- (ఏషా ఉ) ఈ (అపూర్వ్యా) అపూర్వమగు (ప్రియా) ప్రియమగు (ఉషాః) ప్రకాశవంతమగు ఋతంభరా ప్రజ్ఞ (దివః) దేదీప్యమానమగు ఆత్మలోకమునుండి (వ్యుచ్ఛతి) ప్రకాశముగుచున్నది. (అశ్వినా) అట్టి ఋతంభరా ప్రజ్ఞచే చమత్కృతమైన ఓ మనసా మరియు ఆత్మలారా! నేను (వామ్) మీ ఇరువురును (బృహత్) చాలగొప్పగా (స్తుషే) స్తుతియొనర్చుచున్నాను.॥ ౧ ॥

భావార్థము :- యోగియొక్క మనస్సు అను ఆకాశములో ఋతంభరాప్రజ్ఞారూప దివ్య ఉష ప్రకాశించునప్పుడు శరీరములో స్థిరమైయున్న ఆత్మ, మనస్సు, బుద్ధి, ప్రాణము, ఇంద్రియములు మున్నగునవన్నియును దివ్యజ్యోతిచే ప్రదీప్తమైపోవును.॥ ౧ ॥

1728. This newly manifested, Divine Dawn of Illumination, the destroyer of darkness (of ignorance) descends from light and delight of a great Yogi. I highly extol your praise teachers and preachers who enable me to manifest this Divine Dawn. || 1 ||

౧౭౨౯. ఋషిః - ప్రస్కణ్వః కాణ్వః । దేవతా - అశ్వినా ।

ఛన్దః - గాయత్రీ । స్వరః - షడ్జః.

అథ మన ఆత్మనోర్గుణ కర్మాణి వర్ణయతి.

౨ ౩౧ర ౨ర ౩౧౨ ౩ ౨
౧౭౨౯. యా దస్రా సిన్ధుమాతరా మనోతరా రయీణామ్ ।
౩ ౨ ౩౧ ౨౩౧౨
ధియా దేవా వసువిదా ॥ ౨ ॥

౨ ౩ ౨ ౧౨ర ౧౨ర ౩ ౧ ౨
ప.వి:- యా । దస్రా । సిన్ధుమాతరా - సిన్ధు - మాతరా । మనోతరా ।
౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧౨ర
రయీణామ్ । ధియా । దేవా । వసువిదా - వసు - విదా ॥ ౨ ॥

పదార్థః-యా యౌ అశ్వినౌ మన ఆత్మానౌ **దస్రా** దోషాణాముపక్షేతారౌ, **సిన్ధుమాతరా** సిన్ధుః ఆనన్దరసస్య స్యన్దయిత్రీ జగదమ్బా మాతా మాతృవత్ పాలయిత్రీ యయోః తౌ, **రయీణామ్** సత్యాహింసాదీనాం స్వాస్థ్యదీర్ఘాయుష్యాదీనాం చైశ్వర్యాణాం **మనోతరా** అతిశయేన దీపయితారౌ. [మన్యతే దీప్తికర్మా. నిరు... ౧౦ । ౨౯.] **దేవా** దేవౌ బలస్య దాతారౌ, **ధియా** ప్రజ్ఞయా కర్మణా చ **వసువిదా** వసువిదౌ యోగసిద్ధిరూపస్యైశ్వర్యస్య లమ్భకౌ స్తః తౌ అహం 'స్తుషే' ఇతి పూర్వేణ సమ్బన్ధః. [అత్ర సర్వత్ర 'సుపాం సులుక్'... అ... ౭ । ౧ । ౩౯ ఇతి ప్రథమాద్వివచనస్యాకారాదేశః.] ॥ ౨ ॥

భావార్థః-మన ఆత్మనోః సాధనేన దోషక్షయః స్వాస్థ్యం దీర్ఘాయుష్యం బలం సత్యాహింసాద్యైశ్వర్యాణి యోగసిద్ధయశ్చ ప్రాప్యన్తే. ॥ ౨ ॥

౧౭౨౯. ఈ మంత్రములో మనస్సు మరియు ఆత్మల గుణకర్మల వర్ణన కలదు.

పదార్థము :-(యా) మనస్సు మరియు ఆత్మలవంటి ఏ అశ్వియుగళము (దస్రా) దోషములను తొలగించునట్టి (సిన్ధుమాతరా) ఆనందమును స్రవింపజేయుజగదంబ ఎవరిని తల్లివలె పాలనమొనర్చునదిగనుండునో అట్టి (రయీణామ్) అహింస, సత్యము మున్నగునవి లేక ఆరోగ్యము, దీర్ఘాయుష్యము మున్నగు ఐశ్వర్యములను (మనోతరా) అత్యంత దీప్తమొనర్చునట్టి (దేవా) బలముయొక్క దాత (ధియా) ప్రజ్ఞ మరియు కర్మలచే (వసువిదా) యోగసిద్ధివంటి ఐశ్వర్యములను ప్రాప్తింపజేయునవిగా నున్నవియో, వానిని నేను (స్తుషే) స్తుతియొనర్చుచుందును. [ఇచ్చట 'స్తుషే'యనుపదము పూర్వమంత్రమునుండి తీసికొనబడినది.]॥ ౨ ॥

భావార్థము :-మనస్సు మరియు ఆత్మలను సాధించుకొనునప్పుడు దోషములు క్షీణించి ఆరోగ్యము, దీర్ఘాయువు, బలము, సత్యాహింసలుమున్నగు ఐశ్వర్యములు మరియు యోగసిద్ధులు ప్రాప్తించగలవు. ।౨॥

1729. O Prana and apana, you are destroyers of internal foes movers of the nerves, helping in the achievement of wealth of wisdom, givers of strength and by the action of controlling, inpellers of the riches of knowledge. [By the practice of Pranayama one is able to check lust, anger etc. and acquire more and more knowledge as his intellect becomes sharper.] || 2 ||

౧౭౩౦. ఋషిః - ప్రస్కణ్వః కాణ్వః । దేవతా - అశ్వినౌ.

ఛన్దః - గాయత్రీ । స్వరః - షడ్జః.

అథ మన ఆత్మనోర్మహత్త్వముచ్యతే.

౩౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩౧౨
౧౭౩౦. వచ్యన్తే వాం కకుహాసో జూర్ణాయామధి విష్టపి ।
౨ ౩ ౨౩ ౨౩ ౧ ౨
యద్వాం రథో విభిష్పతాత్ ॥ ౩ ॥

౩౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౧ ౨ర ౩౧౨
ప.వి:- వచ్యన్తే । వామ్ । కకుహాసః । జూర్ణాయామ్ । అధి । విష్టపి । యత్ ।
౩ ౧౨ర ౩౨ర ౧౨ర
వామ్ । రథః । విభిః । పతాత్ ॥ ౩ ॥

పదార్థః-హే అశ్వినౌ మన ఆత్మానౌ ! **వామ్** యువయోః **కకుహాసః** మహాన్తః స్తోమాః **వచ్యన్తే** ఉచ్యన్తే, **యత్** యతః **జూర్ణాయామ్** జీర్ణాయామ్, వృద్ధాయామ్ **విష్టపి అధి** అవస్థాయామపి **విభిః** ఇన్ద్రియరూపైః అశ్వైః **వామ్** యువయోః **రథః** దేహరథః **పతాత్** గచ్ఛతి. [కకుహాసః, కకుహ ఇతి మహన్నామసు పఠితమ్. నిఘం... ౩ । ౩. వచ్యన్తే సమ్ప్రసారణాచ్చ అ... ౬ । ౧ । ౧౦౮ ఇత్యత్ర 'వా ఛన్దసి' అ. ౬ ॥ ౧ । ౧౦౬ ఇత్యనువృత్తేః పూర్వరూపాభావాద్ యణాదేశః. విష్టప్ ఇతి నిరుక్తే ౨ । ౧౪. ద్యులోకవాచకోఽపి సన్ అత్ర ఆయురవస్థావిశేషవాచకో బోధ్యః. విభిః వయన్తి గచ్ఛన్తీతి వయః అశ్వాః, వీ గత్యాదిషు. పతాత్, పత్లృ ధాతోర్లేటి రూపమ్.] ॥ ౩ ॥

భావార్థః-వృద్ధావస్థాయామపి యచ్ఛరీరం సమ్యక్ కార్యం కరోతి స సర్వోఽపి ప్రాణాపానసహ చరితయోర్మన ఆత్మనోరేవ ప్రతాపః. ॥ ౩ ॥

౧౭౩౦. ఈ మంత్రములో 'ఉష' నామముద్వార జగదంబతో ప్రార్థించబడినది.

పదార్థము :- మనస్సు మరియు ఆత్మలవంటి ఓ అశ్వియుగళమా! (వామ్) మీ ఇరువురి (కకుహాసః) మహాస్తోత్రములు (వచ్యన్తే) గానమొనర్చబడును. (యత్) ఏలన (జూర్ణాయామ్) వృద్ధి (విష్టపి అధి) పరిస్థితియందు (విభిః) ఇంద్రియరూప అశ్వములద్వారా (వామ్) మీ (రథః) శరీరరూప రథము (పతాత్) నడుచుచుండును.॥ ౩ ॥

భావార్థము :- వృద్ధావస్థయందును శరీరము ఉత్తమరీతిలో పనులుచేయుచునేయుండును. అదంతయును ప్రాణాపానముల సహితమైన మనస్సు మరియు ఆత్మయొక్క ప్రతాపమేయైయున్నది.॥ ౩ ॥

1730. O Prana and apana! when this soul in which you enjoy, goes to the admirable emancipated state along with the vital breaths, as an aero-plane goes to the sky, then our praises receive expression. When your chariot becomes old i.e. when you attain old age, then you are extolled on account of your mature experience. || 3 ||

౧౭౩౧.ఋషిః - గోతమో రాహూగణః। దేవతా - ఉషాః।

ఛన్దః - ఉష్ణిక్। స్వరః - ఋషభః.

తత్రాదావుషర్నామ్నా జగదమ్బాం ప్రార్థయతే.

౨ ౩ ౨ ౩ ౧ర ౨ర ౩ ౧ ౨
౧౭౩౧. ఉషస్తచ్చిత్రమా భరాస్మభ్యం వాజినీవతి।
౧ ౨ ౩ ౨ ౩ ౧౨ ౩ ౧ ౨
యేన తోకం చ తనయం చ ధామహే ॥ ౧ ॥

౧౨ర ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర
ప.వి:- ఉషః। తత్ చిత్రమ్। ఆ। భర। అస్మభ్యమ్। వాజినీవతి। యేన।
౩ ౨ ౩ ౧౨ర ౩ ౧ ౨ర
తోకమ్। చ। తనయమ్। చ। ధామహే ॥ ౧ ॥

పదార్థః-హే **వాజినీవతి** వివేకపూర్ణక్రియామయి **ఉషః** తేజోమయి జగన్మాతః. త్వమ్ **అస్మభ్యమ్** అస్మదర్థమ్ **తత్** ప్రసిద్ధమ్ **చిత్రమ్** అద్భుతం భౌతికం దివ్యంచైశ్వర్యమ్ **ఆభర** ఆహర, **యేన** ఐశ్వర్యేణ, వయమ్ **తోకం చ తనయం చ** పుత్రం చ పౌత్రం చ **ధామహే** పుష్ణీయామ. [అత్ర ధాఞ్, ధాతోర్లోటి 'బహులం ఛన్దసి' అ... ౨।౪।౭౬ ఇతి శ్లోరభావః.] ॥ ౧ ॥

యాస్కాచార్యో మన్త్రమిమమేవం వ్యాఖ్యాతవాన్. ('ఉషస్తచ్చిత్రం చాయనీయం మంహనీయం ధనమాహరాస్మభ్యమ్ అన్నవతి యేన పుత్రాంశ్చ పౌత్రాంశ్చ దధీమహి' ఇతి నిరు. ౧౨।౬.] ॥ ౧ ॥

భావార్థః- ఉషర్వత్ తేజోమయీ జగన్మాతా జగద్వ్యవస్థాయై సకలాః క్రియా నిష్పాదయన్తీ స్వసన్తానేభ్యః సర్వమాధ్యాత్మికం భౌతికం చైశ్వర్యం ప్రయచ్ఛన్తీ సుఖకారిణీ జాయతే. ॥ ౧ ॥

౧౭౩౧. ఈ మంత్రములో ఉష నామము ద్వార జగదంబతో ప్రార్థించబడినది.

పదార్థము :-(వాజినీవతి) వివేకవంతమగు (ఉషః) తేజోమయివగు ఓ జగన్మాతా! నీవు (అస్మభ్యమ్) మాకొరకు (తమ్) ఆ ప్రసిద్ధమగు (చిత్రమ్) అద్భుతమగు భౌతిక మరియు దివ్య

ఐశ్వర్యములను (ఆ భర) తెమ్ము (యేన) దానిచే మేము (తోకం చ తనయం చ) పుత్రులు మరియు పౌత్రులను (ధామహే) పుష్టివంతులనుగ నొనర్చెదము.॥ ౧ ॥

భావార్థము :- ఉషవంటి తేజస్విని జగన్మాత జగత్తుయొక్క వ్యవస్థకొరకు సమస్తక్రియల నొనర్చుచు తన సంతానవములకు సమస్త ఆధ్యాత్మిక మరియు భౌతిక ఐశ్వర్యములను ప్రదానమొనర్చుచు సుఖకారిణియగుచున్నది.॥ ౧ ॥

1731. O Divine Dawn of illumination enriched with ample wealth of wisdom, bestow on us that wonderful light (of knowledge) where with we may support our sons and grand sons, as does an accomplished wife. || 1 ||

౧౭౩౨. ఋషిః - గోతమో రాహూగణః । దేవతా - ఉషాః ।

ఛన్దః - ఉష్ణిక్ । స్వరః - ఋషభః. అథ పునరపి స ఏవ విషయ ఉచ్యతే.

౧ ౨ ౩ ౧ ర ౨ ర ౩ ౧ ౨
౧౭౩౨. ఉషో అద్యేహ గోమత్యశ్వావతి విభావరి ।
౩ ౨ ౩ ౧ ౨
రేవదస్మే వ్యుచ్ఛ సూనృతావతి ॥ ౨ ॥

౧ ౨ ర ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ర ౩
ప.వి:- ఉషః । అద్య - అ - ద్య । ఇహ । గోమతి । అశ్వావతి । విభావరి - వి - భావరి । రేవత్ । అస్మే ఇతి । వి । ఉచ్ఛ । సూనృతావతి - సూ - నృతావతి ॥౨॥

పదార్థః- హే **గోమతి** గావః ధేనవః దివ్యప్రకాశాశ్చాస్యాః సన్తీతి తాదృశి, **అశ్వావతి** అశ్వాస్తురగాః ప్రాణబలాని చాస్యాః సన్తీతి తాదృశి. [అత్ర మన్త్రే 'సోమాశ్వేన్ద్రియ విశ్వదేవ్యస్య మతౌ' అ... ౬ । ౩ । ౧౩౧ ఇత్యశ్వశబ్దస్యదీర్ఘః.] **విభావరి** జ్యోతిర్మయి, **సూనృతావతి** సూనృతా ప్రియా సత్యా మధురా చ వేదవాగస్యా అస్తీతి తాదృశి **ఉషః** జగన్మాతః ! త్వమ్ **అద్య** అస్మిన్ దినే **ఇహ** అస్మాకం జీవనే **అస్మే** అస్మభ్యమ్ **రేవత్** దివ్యైశ్వర్యయుక్తం యథా స్యాత్ తథా. [అత్ర రయిశబ్దాన్మతుపి 'రయేర్మతౌ బహులమ్' అ. ౬ । ౧ । ౩౪ వా... ఇతి వార్త్తికేన యకారస్య సమ్ప్రసారణే 'ఛన్దసీరః' అ. ౮ । ౨ । ౧౫ ఇతి మతుపో మస్య వత్వమ్]. **వ్యుచ్ఛ** తమోగుణాధిక్యం వివాసయ. ॥ ౨ ॥

భావార్థః- యథా జ్యోతిర్మయీ ఉషా రాత్రేరన్ధకారం నివారయతి తథైవ జగజ్జననీ స్తోతౄణాం మానసపటలాత్ తమోగుణ సామ్రాజ్యం దూరీకృత్య తాన్ సత్త్వగుణప్రధానాన్ కరోతి. ॥ ౨ ॥

౧౭౩౨. ఈ మంత్రములో మరల అదేవిషయము వర్ణించబడినది.

పదార్థము :-(గోమతి) గోవులు మరియు దివ్యప్రకాశములుగల (అశ్వావతి) అశ్వములు మరియు ప్రాణవతియగు (విభావరి) జ్యోతిర్మయి (సూనృతావతి) ప్రియము, సత్యము, మధురమగు వేదవాణులుగల (ఉషః) ఓ జగన్మాతా! నీవు (అద్య) నేడు (ఇహ) మాయొక్క ఈ జీవితములో (అస్మే) మాకొరకు (రేవత్) దివ్యైశ్వర్యములతోగూడ ఉదయించుచు (వ్యుచ్ఛ) తమోగుణముల అధికత్వములను నివారించుము.॥ ౨ ॥

భావార్థము :- ఎటుల జ్యోతిర్మయియగు ఉష రాత్రియొక్క అంధకారమును తొలగించునో, అటులనే జగన్మాత స్తోతల మనోక్షేత్రమునుండి తమోగుణముల సామ్రాజ్యమును దూరమొనర్చి వానిని సత్వగుణ ప్రధానత్వముగలవానిగ నొనర్చివేయును.॥ ౨ ॥

1732. (1) O Divine Dawn of illumination possessing knowledge and power, radiant lady of sweet strains, shine thou on us this day auspiciously.

(2) The second meaning of both these verses is regarding an accomplished lady, who is highly educated and who speaks true and sweet words. || 2 ||

౧౭౩౩. ఋషిః - గోతమో రాహూగణః । దేవతా - ఉషాః ।

ఛన్దః - ఉష్ణిక్ । స్వరః - ఋషభః.

అథ పునరపి జగదీశ్వరీం మాతరం ప్రార్థయతే.

3 ౧ర ౨ర 3 ౧ ౨ 3౨ 3 ౧ ౨
౧౭౩౩. యుఙ్క్ష్వా హి వాజినీవత్యశ్వాం అద్యారుణాం ఉషః ।
౧ ౨ 3 ౨3 ౧ ౨3 ౧ ౨
అథా నో విశ్వా సౌభగాన్యా వహ ॥ 3 ॥

3 ౨ 3 ౧౨ర 3౨ 3 ౨ 3 ౨
ప.వి:- యుఙ్క్ష్వ । హి । వాజినీవతి । అశ్వాన్ । అద్య - అ - ద్య । అరుణాన్ । ఉషః । అథ । నః । విశ్వా । సౌభగాని - సౌ - భగాని । ఆ - వహ ॥ 3 ॥
3 ౧౨ర 3 ౧౨ర ౧౨ర 3 ౨ 3

పదార్థః-హే **వాజినీవతి** హే ప్రశస్తక్రియామయి **ఉషః** ఉషర్వత్ తేజోమయి, జగన్మాతః! త్వమ్ **అద్య** అస్మిన్ దినే **అరుణాన్** తేజోమయాన్ **అశ్వాన్** ఇన్ద్రియరూపాన్ **యుఙ్క్ష్వ హి** జ్ఞానే క్రియాయాం చ యోజయ ఖలు. **అథ** తతశ్చ **నః** అస్మభ్యమ్ **విశ్వా** సర్వాణి **సౌభగాని** సౌభాగ్యాని **ఆవహ** ప్రాపయ. ॥ 3 ॥

భావార్థః-సైవ మాతా శ్రేష్ఠా మన్యతే యా సన్తానం జ్ఞానే కర్మణి చ ప్రేరయేత్, యతస్తత ఏవ సౌభాగ్యవృద్ధిర్జాయతే. ॥ 3 ॥

౧౭౩౩. ఈ మంత్రమును మరల జగదీశ్వరియగు ఆ తల్లితో ప్రార్థించబడినది.

పదార్థము :-(వాజినీవతి) ప్రశస్తమగు క్రియలుగల (ఉషః) ఉషాదేవివంటి తేజోమయివంటి ఓ జగన్మాతా! నీవు (అద్య) నేడు (అరుణాన్) తేజోవంతమగు (అశ్వాన్) ఇంద్రియరూప అశ్వములను (యుజ్‌క్ష్వ హి) జ్ఞానమును గ్రహించు మరియు కర్మలనాచరించుటలో నియుక్తమొనర్చుము. (అథ) తదనంతరము (నః) మాకొరకు (విశ్వా) సమస్త (సౌభగాని) సౌభాగ్యములను (ఆవహ) ప్రాప్తింపజేయుము.॥ 3 ॥

భావార్థము :-తమ సంతానములను జ్ఞాన, కర్మలలో ప్రేరణయొనర్చునట్టి తల్లిమాత్రమే శ్రేష్ఠమైనదిగ నెంచబడుచున్నది. ఏలన ఆమె వల్లనే సౌభాగ్యములు వృద్ధియగుచుండును.॥ 3 ॥

1733. O Divine Dawn of illumination, who hast a store of wealth of wisdom! Yoke to day thy glowing horses of senses and then bring us all delight and all felicities. || 3 ||

౧౭౩౪.ఋషిః - గోతమో రాహూగణః। దేవతా - అశ్వినౌ।

ఛన్దః - ఉష్ణిక్।స్వరః - ఋషభః.

తత్రాదౌ ప్రాణాపాణ విషయమాహ.

౧ ౨ ౩౨ ౩౧ర ౨ర ౩ ౧ ౨
౧౭౩౪. అశ్వినా వర్తిరస్మదా గోమద్దస్రా హిరణ్యవత్।
౩ ౨ఉ ౩ ౧౨ ౩ ౧ ౨
అర్వాగ్రథం సమనసా ని యచ్ఛతమ్ ॥ ౧ ॥

౧౨ర ౩౨ ౩౧ ౧౨ర ౩ ౧౨ర ౩౨
ప.వి:- అశ్వినా। వర్తిః। అస్మత్ - ఆ। గోమత్। దస్రా। హిరణ్యవత్। అర్వాక్।
౧౨ర ౧౨ర ౩ ౨ ౩
రథమ్। సమనసా - స - మనసా। ని। యచ్ఛతమ్ ॥ ౧ ॥

పదార్థః-హే **దస్రా** దస్రా దోషాణాముపక్షేతారౌ **అశ్వినా** శరీరవ్యాప్తౌ ప్రాణాపానౌ! **అస్మత్** అస్మాకమ్. [అత్ర 'సుపాం సులుక్...' అ... ౭।౧।౩౯ ఇతి షష్ఠ్యా లుక్.] **వర్తిః** గృహమ్ **ఆ** సమన్తాత్ **గోమత్** గోభిర్యుక్తమ్, **హిరణ్యవత్** సువర్ణాదిభిర్ధనైశ్చ యుక్తం భవేదితి హేతోః, యువామ్ **సమనసా** సమనసౌ మనసా సంయుక్తౌ భూత్వా **రథమ్** అస్మాకం దేహరూపం శకటమ్ **అర్వాగ్** అనుకూలం యథాస్యాత్తథా **ని యచ్ఛతమ్** నియన్త్రితం కురుతమ్. ॥ ౧ ॥

భావార్థః-దేహే స్వస్థే సత్యేవ పురుషార్థం కృత్వా గోహిరణ్యాదీని ధనాని ప్రాప్తుం శక్యన్తే, స్వాస్థ్య ప్రాప్తేశ్చ ప్రాణాయామో ముఖ్యం సాధనమ్. ॥ ౧ ॥

౧౭౩౪. ఈ మంత్రములో ప్రాణ, అపానముల విషయము వర్ణించబడినది.।

పదార్థము :-(దస్రా) దోషములను హరించివేయునట్టి (అశ్వినా) శరీరములో వ్యాపించియున్న ఓ ప్రాణాపానములారా! (అస్మత్) మాయొక్క (వర్తిః) గృహము (ఆ) నలుదిశలనుండి (గోమత్) ధేనువులతో మరియు (హిరణ్యవత్) సువర్ణము మున్నగు ధనములచే పూర్ణమైనదిగ నుండవలెను. ఈ కారణమున నీవు (సమనసా) మనస్సుగలదానివిగనై (రథమ్) మా శరీరరూపరథమును (అర్వాక్) అనుకూలరూపములో (నియచ్ఛతమ్) నియంత్రితమొనర్చుము.॥ ౧ ॥

భావార్థము :-శరీరము ఆరోగ్యవంతముగ నున్నప్పుడు మాత్రమే పురుషార్థమొనర్చి గోవులు, సువర్ణము మున్నగు ధనములను పొందగలుగుదుము. మరియు ఆరోగ్యమును పొందుటకొరకు ప్రాణాయామము ముఖ్యసాధనమై యున్నది.॥ ౧ ॥

1734. O Prana and apana wonderful in act, destroyers of diseases, do ye being united with our minds direct our chariot of the body along with the senses and full of splendour, keeping it under your control. || 1 ||

౧౭౩౫. ఋషిః - గోతమో రాహూగణః । దేవతా - అశ్వినౌ ।

ఛన్దః - ఉష్ణిక్ । స్వరః - ఋషభః.

అథ ప్రాణాయామవిషయ ఉచ్యతే.

౨ఉ ౩ ౧ ౨ ౩ ౩ ౧ర ౨ర
౧౭౩౫. ఏహ దేవా మయోభువా దస్రా హిరణ్యవర్తని ।
౩ ౧ ౨ ౩ ౧ ౨
ఉషర్బుధో వహన్తు సోమపీతయే ॥ ౨ ॥

౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౩ ౨
ప.వి:- ఆ - ఇహ । దేవా । మయోభువా - మయః - భువా । దస్రా ।
౧ ౨ర ౧ ౨ర ౩ ౧౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౩
హిరణ్యవర్తనీ - హిరణ్య - వర్తనీ ఇతి । ఉషర్బుధః - ఉషః -బుధః । వహన్తు ।
౧ ౨ర ౧ ౨ర ౩
సోమపీతయే - సోమ - పీతయే ॥ ౨ ॥

పదార్థః- ఉషర్బుధః యే ఉషసి బుధ్యన్తే బోధం ప్రాప్నువన్తి తే జనాః **సోమపీతయే** సోమస్య సుఖస్యాప్తదీర్ఘాయుష్య శాన్త్యాదేః పీతిః రక్షణం తస్మై **ఇహ** దేహే **దేవా** దేవౌ, గమనాగమనకారిణౌ, **మయోభువా** సుఖస్య భావయితారౌ, **దస్రా** దోషాణాముపక్షేతారౌ, **హిరణ్యవర్తనీ** హిరణ్యం శారీరం మానసం చ తేజో వర్తయన్తౌ అశ్వినౌ ప్రాణాపానౌ **ఆ వహన్తు** ఆనయన్తు, ప్రాణాయామం సాధ్నువన్త్వితి భావః. ॥ ౨ ॥

భావార్థః- యోగాఙ్గేన ప్రాణాయామేన సర్వాన్ శారీరాన్ మానసాంశ్చ దోషాన్ దగ్ధ్వా యోగసిద్ధిం ప్రాప్య జనైరభ్యుదయనిఃశ్రేయసే సాధనీయే. ॥ ౨ ॥

౧౭౩౫. ఈ మంత్రములో ప్రాణాయామ విషయము గలదు.

పదార్థము :- (ఉషర్బుధః) ఉషః కాలమునందు బోధను పొందుచుండువారు (సోమపీతయే) సుఖము, ఆరోగ్యము, దీర్ఘాయుష్యము, శాంతి మున్నగువాని రక్షణకొరకు (ఇహ) ఈ శరీరములో (దేవా) గమనాగమనముల నొనర్చునట్టి (మయోభువా) సుఖముల నిచ్చునట్టి (దస్రా) దోషములను క్షీణింపజేయునట్టి (హిరణ్యవర్తనీ) శారీరిక మరియు మానసిక తేజములనిచ్చునట్టి ప్రాణాపానరూప అశ్వినులను (ఆ వహన్తు) తెచ్చుకొనవలెను. అనగా ప్రాణాయామమును సాధించుకొనవలెను.॥ ౨ ॥

భావార్థము :- మనుష్యులు యోగాంగమగు ప్రాణాయామముద్వారా సకల శారీరిక మరియు మానసిక దోషములను భస్మమొనర్చివేసి యోగసిద్ధిని పొంది అభ్యుదయము, నిఃశ్రేయసమును సాధించుకొనవలెను.॥ ౨ ॥

1735. (1) May they who wake at the dawn, bring here teachers and preachers, who are enlightened and truthful, givers of happiness, dispellers of the darkness of ignorance and whose conduct is beneficial and charming, inorder to drink deep of the Soma (juice of various herbs) which we have prepared.

(2) Let those Yogis who Wake at the dawn bring under control the Prana and the Apana which are destroyers of diseases, givers of happiness and beneficial, in order to enjoy the bliss of God. || 2 ||

౧౭౩౬. ఋషిః - గోతమో రాహూగణః । దేవతా - అశ్వినా ।

ఛన్దః - ఉష్ణిక్ । స్వరః - ఋషభః.

అథ పునస్తమేవ విషయమాహ.

౨ ３౨ఉ ３ ౨ ３౨ఉ ３౧౨ ３౧౨
౧౭౩౬. యావిత్థా శ్లోకమా దివో జ్యోతిర్జనాయ చక్రథుః ।
౨ ３ ౧ ౨ ３ ౨
ఆ న ఊర్జం వహతమశ్వినా యువమ్ ॥ ３ ॥

౨ ３౨ ౧ ౨ర ３౨ ౧ ౨ర ౧౨ర ３౧౨
ప.వి:- యా । ఇత్థా । శ్లోకమ్ - ఆ । దివః । జ్యోతిః । జనాయ । చక్రథుః ।
３ ౧౨ర ３ ３
ఆ । నః । ఊర్జమ్ । వహతమ్ । అశ్వినా । యువమ్ ॥ ３ ॥

పదార్థః-హే **అశ్వినౌ** జీవనవ్యాప్తౌ ప్రాణాపానౌ! **యౌ** యౌ యువామ్ **ఇత్థా** సత్యమ్ **జనాయ** యోగసాధకాయ మనుష్యాయ **దివః** ద్యోతమానస్య జీవాత్మనః **శ్లోకమ్** ఉపశ్లోక్యం స్తుత్యమ్ **జ్యోతిః** ప్రకాశమ్ **చక్రథుః** కురుతః, తౌ **యువమ్** యువామ్ **నః** అస్మభ్యమ్ **ఊర్జమ్** బలమ్. [ఊర్జబలప్రాణనయోః, చురాదిః.] **ఆ వహతమ్** ప్రాపయతమ్. ॥ 3 ॥

భావార్థః- **ప్రాణాయామేన ప్రకాశావరణక్షయాత్ జ్యోతిష్ప్రాప్తౌ సత్యామ్ ఆత్మప్రాణయోర్బలే చ ప్రాప్తే ధారణాసు మనసో యోగ్యతా జాయతే. ॥ 3 ॥**

అస్మిన్ ఖణ్డే ప్రకృతికా దివ్యాయాశ్చోషసః ఋతమ్భరాయాః ప్రజ్ఞాయా ఆత్మమనసోర్జ గదమ్బాయాః ప్రాణాపానయోశ్చ విషయాణాం వర్ణనాదేతత్ఖణ్డస్య పూర్వఖణ్డేన సంగతిరస్తి.

ఇత్యేకోనవింశోఽధ్యాయే ద్వితీయః ఖణ్డః సమాప్తః.

౧౭౩౬. ఈ మంత్రములో మరల పైవిషయమే వర్ణించబడినది.

పదార్థము :-(అశ్వినౌ) జీవితములో వ్యాప్తమైయున్న ఓ ప్రాణాపానములారా! (యౌ) ఏ మీరిరువురు (ఇత్థా) వాస్తవముగా (జనాయ) యోగసాధకులగు మనుష్యులకొరకు (దివః) తేజస్వియగు జీవాత్మకొరకు (శ్లోకమ్) స్తుతియోగ్యమగు (జ్యోతిః) జ్యోతిని (చక్రథుః) ఉత్పన్నమొనర్చుదురు. అట్టి (యువమ్) మీరిరువురు (నః) మాకు (ఊర్జమ్) బలమును (ఆవహతమ్) ప్రాప్తింపజేయుడు.॥ 3 ॥

భావార్థము :-ప్రాణాయామముద్వారా ప్రకాశముపై కప్పబడియున్న ఆవరణము క్షీణించినందున జ్యోతియొక్క ప్రాప్తి, ఆత్మ మరియు ప్రాణబలము ప్రాప్తించిన తరువాత ధారణలయందు మనస్సు యోగ్యముగనైపోవును.॥ 3 ॥

ఈ ఖండములో ప్రాకృతిక మరియు దివ్య 'ఉష' ఋతంభరా ప్రజ్ఞ ఆత్మ, మనస్సు, జగదంబ మరియు ప్రాణాపానముల వర్ణన యుండుటచే ఈ ఖండమునకు పూర్వఖండముతో సంబంధము కలదు.

పంతొమ్మిదవ అధ్యాయమునందలి రెండవఖండము సమాప్తమైనది.

1736. O Ashvins (Teachers and preachers) who bring down the hymns by God's grace and thereby give a light to men, do ye, bring strength and joy hither unto us. [The teachers and preachers reflect upon the hymns of the Veda and spread their gospel for the benefit of humanity]. || 3 ||



౧౭౩౭. ఋషిః - వసుశ్రుత ఆత్రేయః । దేవతా - అగ్నిః ।

ఛన్దః - పఙ్క్తిః । స్వరః - పఞ్చమః.

తత్ర ప్రథమా ఋక్ పూర్వార్చికే ౪౨౫ క్రమాజే వ్యాఖ్యాతపూర్వా.

అత్రాగ్నినామ్నా జగదీశ్వరస్య పరిచయః ప్రస్తూయతే.

౩౧౨ ౨౨౩ ౨౩ ౩ ౨౩ ౧౨
౧౭౩౭. అగ్నిం తం మన్యే యో వసురస్తం యం
౨౨౩౧౨ ౨౩౧౨ ౩౨౩ ౩
యన్తి ధేనవః । అస్తమర్వన్త ఆశవోఽస్తం
౧౨ ౩ ౨౩ ౧౨ ౩ ౨ ౩ ౧ ౨
నిత్యాసో వాజిన ఇషం స్తోతృభ్య ఆభర ॥ ౧ ॥

౩ ౨ ౩ ౨ ౧ ౨౨ ౧ ౨౨ ౧ ౨౨
ప.వి:- అగ్నిమ్ । తమ్ । మన్యే । యః । వసుః । అస్తమ్ । యమ్ । యన్తి ।
౩౧౨ ౧౨౨ ౧౨౨ ౩౧౨ ౧౨౨ ౧౨౨ ౩౧౨ ౧౨౨
ధేనవః । అస్తమ్ । అర్వన్తః । ఆశవః । అస్తమ్ । నిత్యాసః । వాజినః । ఇషమ్ ।
౩ ౧ ౨ ౨
స్తోతృభ్యః । ఆ । భర ॥ ౧ ॥

పదార్థః-అహమ్ **అగ్నిమ్** అగ్నిశబ్దవాచ్యం జగదీశ్వరమ్ **తం మన్యే** తం జానామి **యః వసుః** యః ధర్మాత్మనాం నివాసకో వర్తతే. [వాసయతీతి **వసుః**. వస నివాసే.] **అస్తమ్ యమ్** శరణరూపం యమ్. [అస్తమితి గృహనామ. నిఘం ౩. ౪.] **ధేనవః** పయస్విన్యో గావః **యన్తి** మాతృత్వప్రాప్త్యర్థం గచ్ఛన్తి, **అస్తమ్** శరణరూపమ్ యమ్ **ఆశవః** శీఘ్రగామినః **అర్వన్తః** అశ్వాః **యన్తి** వేగప్రాప్త్యర్థం గచ్ఛన్తి, **అస్తమ్** శరణరూపం యమ్ **నిత్యాసః** అనాద్యనన్తాః **వాజినః** బలవన్తో జీవాత్మానః **యన్తి** బలప్రాప్త్యర్థం గచ్ఛన్తి. హే అగ్నే జగదీశ్వర! త్వమ్ **స్తోతృభ్యః** స్తావకేభ్యః, త్వద్గుణకర్మ స్వభావ **కీర్తన పరేభ్యో** జనేభ్యః **ఇషమ్** అభీష్టమ్ అభ్యుదయనిఃశ్రేయసరూపం ఫలమ్ **ఆభర** ఆహర. ॥ ౧ ॥

భావార్థః-సర్వేఽపి స్వస్వశక్తిప్రాప్త్యర్థం యముపగచ్ఛన్తి స పరమేశ్వర ఏవ ముఖ్యతోఽగ్ని శబ్దవాచ్యోఽస్తి. ॥ ౧ ॥

౧౭౩౭. ఈ మొదటిఋచ పూర్వార్చికయందలి ౪౨౫వ మంత్రముపై వ్యాఖ్యయొనర్చబడినది. ఇప్పుడిచట అగ్నినామముతో జగదీశ్వరుని పరిచయము చేయబడుచున్నది.

పదార్థము :-నేను (అగ్నిమ్) అగ్నినామక పరమాత్మను (తం మన్యే) నమ్ముదును. (యః వసుః) ఆయన ధర్మాత్ములకు నివాసమునిచ్చువాడై యున్నాడు (అస్తం యమ్) శరణరూపములో ఎవరివద్ద (ధేనవః) పాడియావులు (యన్తి) మాతృత్వ ప్రాప్తికొరకు చేరుచుండునో (అస్తమ్)

శరణరూపముగ ఎవరివద్ద (ఆనవః) శీఘ్రగాములగు (అర్వన్తః) అశ్వములు (యన్తి) వేగమును పుంజుకొనుటకొరకు చేరుచుండునో (అస్తమ్) శరణరూపముగ ఎవరివద్ద (నిత్యాసః) అనాది మరియు అనంతమగు (వాజినః) జీవాత్మలు (యన్తి) బలముకొరకు చేరుచుండునో, ఓ అగ్ని జగదీశ్వరా! నీవు (స్తోతృభ్యః) స్తోతలకు అనగా నీయొక్క గుణ, కర్మ, స్వభావములను కీర్తనయొనర్చుచుండు మనుష్యులకు (ఇషమ్) అభీష్టసిద్ధి, అభ్యుదయము మరియు నిఃశ్రేయస్సు రూప ఫలమును (ఆ భర) ప్రాప్తింపజేయుము.॥ ౧ ॥

భావార్థము :- ఎల్లరును తమ తమ శక్తులను పొందుటకొరకు ఎవని శరణమునకు చేరుచుందురో ఆయనయే పరమేశ్వరుడు. ముఖ్యముగ ఆయన అగ్నిశబ్దవాచ్యుడు.॥ ౧ ॥

1737. I regard Him as God Who is the Support of all, to Whom the Vedic Hymns and the words of the devotees lead us to our True Home; Who is approached by all wisemen taking people across the ocean of misery as their Abode, as kine to their shed, Who is adored by all immortal emancipated souls. O Supreme Leader, (God) Grant to Thy devotees true knowledge which is like spiritual food. || 1 ||

౧౭౩౮. ఋషిః - వసుశ్రుత ఆత్రేయః । దేవతా - అగ్నిః ।

ఛన్దః - పఙ్క్తిః । స్వరః - పఞ్చమః.

అథ సోఽగ్నినామ్నా జగదీశ్వరః కిం కరోతీత్యాహ.

౩ ౨ఉ ౩ ౧ ౨ ౩౧ ౨ర ౨ర ౩ ౧ ౨
౧౭౩౮. అగ్నిర్హి వాజినం విశే దదాతి విశ్వచర్షణిః ।

౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩
అగ్నీ రాయే స్వాభువం స ప్రీతో యాతి

౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨
వార్యమిషం స్తోతృభ్య ఆభర ॥ ౨ ॥

౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౨ ౩
ప.వి:- అగ్నిః । హి । వాజినమ్ । విశే। దదాతి । విశ్వచర్షణిః -విశ్వ - చర్షణిః।
౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩౨ ౩ ౧౨ర
అగ్నిః । రాయే । స్వాభువమ్ - సు - ఆభువమ్ । సః । ప్రీతః । యాతి । వార్యమ్।
౧ ౨ర ౩ ౧ ౨ ౩
ఇషమ్ । స్తోతృభ్యః । ఆ । భర ॥ ౨ ॥

పదార్థః- విశ్వచర్షణిః విశ్వద్రష్టా **అగ్నిః హి** అగ్నిశబ్దాభిధేయో జగదీశ్వరః ఖలు **విశే** ప్రజాయై **వాజినమ్** బలవన్తం ప్రాణమ్ **దదాతి** ప్రయచ్ఛతి. **అగ్నిః** స ఏవాగ్నిశబ్దవాచ్యో జగదీశ్వరః **సు - ఆభువమ్** సమ్యగ్ దేహగృహీతజన్మానం జీవమ్ **రాయే** ఐశ్వర్యాయ, ప్రేరయతీతి శేషః. **ప్రీతః** శుభకర్మభిః ప్రసన్నః **సః** అగ్నిర్జగదీశ్వరః **వార్యమ్** వరణీయమ్ ఉపాసకమ్ **యాతి** ప్రాప్నోతి. హే జగదీశ! **స్తోతృభ్యః** త్వద్గుణకర్మ స్వభావకీర్తన పరేభ్యో జనేభ్యః తమ్ **ఇషమ్** అభీష్టమ్ అభ్యుదయనిఃశ్రేయసరూపం ఫలమ్ **ఆభర** ఆహర. ॥ 2 ॥

భావార్థః-కోఽపి సమ్రాడ్ యథా ప్రజాః శుభకర్మసు ప్రేరయన్ తాభ్యః సుఖమైశ్వర్యం చ దదాతి తథైవ జగదీశ్వర ఉపాసకేభ్యోఽభ్యుదయనిఃశ్రేయసరూపం ఫలం ప్రదాయ తేషాం కల్యాణం కరోతి. ॥ 2 ॥

1738. ఈ మంత్రములో ఆ అగ్నినామక జగదీశ్వరు డేమిచేయుచుండు నను విషయము కలదు.

పదార్థము :- (విశ్వచర్షణిః) విశ్వముయొక్క ద్రష్ట (అగ్నిః హి) అగ్నిశబ్దవాచ్యుడగు జగదీశ్వరుడే (విశే) ప్రజలకు (వాజినమ్) శక్తివంతమగు ప్రాణమును (దదాతి) ఇచ్చును (అగ్నిః) ఆ అగ్నిశబ్దవాచ్య జగదీశ్వరుడే (సు ఆభువమ్) ఉత్తమముగా శరీరమునందు జన్మను గ్రహించిన జీవునకు (రాయే) ఐశ్వర్యములకు ప్రేరణనిచ్చును (ప్రీతః) శుభకర్మలచే ప్రసన్నుడైయున్న (సః) ఆ అగ్నిజగదీశ్వరుడు (వార్యమ్) వరణీయ ఉపాసకులకు (యాతి) ప్రాప్తించును. ఓ జగదీశ్వరా! (స్తోతృభ్యః) నీయొక్క గుణ, కర్మ, స్వభావముల స్తుతియొనర్చువారగు మనుష్యులకు నీవు (ఇషమ్) వారి అభీష్టములగు అభ్యుదయము మరియు నిఃశ్రేయసరూప ఫలమును (ఆ భర) ప్రదానమొనర్చుము.॥ 2 ॥

భావార్థము :- సామ్రాట్టు ప్రజల నెటుల శుభకర్మలందు ప్రేరితమొనర్చునో, వారికి ఐశ్వర్యములను ప్రదానమొనర్చునో, అటులనే జగదీశ్వరుడు ఉపాసకులకు అభ్యుదయము మరియు మోక్షరూపఫలములనిచ్చి వారికి శుభములను కలిగించును.॥ 2 ॥

1738. Omniscient Lord of all mankind gives nourishing food and heroic off-spring to the man who worships Him. When God is propiciated through the performance of noble deeds, He makes the riches flow in on us, which are produced in many places and are productive of fame and which may serve for gifts. O God, bring desirable spiritual food of wisdom for those who celebrate Thy praise. || 2 ||

౧౨౩౯.ఋషిః – వసుశ్రుత ఆత్రేయః । దేవతా – అగ్నిః ।

ఛన్దః – పఙ్క్తిః । స్వరః – పఞ్చమః.

అథ పునరప్యగ్నినామానం జగదీశ్వరం వర్ణయతి.

౨ ౩౧ర ౨ర౩ ౨ఉ ౩ ౧ ౨ ౩౧౨
౧౨౩౯. సో అగ్నిర్యో వసుర్గృణే సం యమాయన్తి ధేనవః ।
౧ర ౨ర ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩
సమర్వన్తో రఘుద్రువః సం సుజాతాసః సూరయః
౧౨ ౩ ౨ ౩ ౧ ౨
ఇషం స్తోతృభ్య ఆభర ॥ ౩ ॥

౨ ౩౨ ౧౨ర ౩ ౨ ౩ ౧ ౨ ౩
ప.వి:– సః । అగ్నిః । యః । వసుః । గృణే । సమ్ । యమ్ । ఆయన్తి – ఆ–
౧ ౨ర ౩౧౨ ౧౨ర ౩ ౧౨ ౩ ౧౨ర ౩ ౧౨
యన్తి । ధేనవః । సమ్ । అర్వన్తః । రఘుద్రువః – రఘు – ద్రువః । సమ్ । సుజాతాసః–
౩ ౧౨ ౩ ౧ ౨ ౧౨ర ౩ ౧ ౨ ౩
సు – జాతాసః । సూరయః । ఇషమ్ । స్తోతృభ్యః । ఆ । భర ॥ ౩ ॥

పదార్థః-సః స ఏవ **అగ్నిః** అగ్నిశబ్దవాచ్యో జగదీశ్వరోఽస్తి, **యః వసుః** యః సర్వాచ్ఛాదకః సర్వవ్యాపకో వర్తతే. [వస్తే ఆచ్ఛాదయతి సర్వం స వసుః.] తమహమ్ **గృణే** స్తౌమి, **యమ్ ధేనవః** స్తోతౄణాం వాచః. [ధేనురితి వాఙ్నామ. నిఘం ౧ ।౧౧.] **సమాయన్తి** సంప్రాప్నువన్తి. **రఘుద్రువః** శీఘ్రగామినః **అర్వన్తః** పృథివీచన్ద్రాదయో లోకాః **సమ్** సమాయాన్తి, సమ్ప్రాప్నువన్తి, **సుజాతాసః** సుప్రసిద్ధాః **సూరయః** విద్వాంసః **సమ్** సమాయన్తి, సమ్ప్రాప్నువన్తి. హే అగ్నే జగదీశ్వర! త్వమ్ **స్తోతృభ్యః** త్వద్ గుణకర్మస్వభావకీర్తనపరేభ్యో జనేభ్యః **ఇషమ్** అభీష్టమ్ అభ్యుదయనిఃశ్రేయసరూపం ఫలమ్ **ఆభర** ఆహర. ॥ ౩ ॥

భావార్థః- గావోఽశ్వాః మనుష్యాః సూర్యచన్ద్రనక్షత్రపృథివీమంగల బుధ బృహస్పత్యాదయో లోకాః నద్యః పర్వతాః సముద్రా నిర్ఝరా వృక్షా వీరుధః సర్వేఽపి స్వాన్ స్వాన్ గుణాన్ యస్మాద్ విన్దన్తి స ఏవాగ్నిశబ్దవాచ్యో జగదీశ్వరోఽస్తి. ॥ ౩ ॥

౧౨౩౯. ఈ మంత్రములో అగ్నినామక జగదీశ్వరుని వర్ణనయొనర్చబడుచున్నది.।

పదార్థము :-(సః) అదే (అగ్నిః) అగ్నిశబ్దవాచ్య జగదీశ్వరుడు (యః) ఏ (వసుః) కప్పివేయు అనగా సర్వవ్యాపకుడు కలడో, ఆయనను నేను (గృణే) స్తుతించుచుందును (యమ్)

ఎవరివద్దికి (ధేనవః) స్తోతలవాణులు (సమాయన్తి) చేరునో వారివద్దికి (రథుద్రువః) వేగవంతములగు (అర్వన్తః) పృథివి, చంద్రుడు మున్నగు లోకములు (సమ్) చేరుచుండును. (సుజాతాసః) సుప్రసిద్ధుడగు (సూరయః) విద్వాంసులు (సమ్) చేరుచుందురు. ఓ జగదీశ్వరా! నీవు (స్తోతృభ్యః) నీయొక్క గుణ, కర్మ, స్వభావముల స్తుతి యొనర్చువారికి (ఇషమ్) అభీష్టములు, అభ్యుదయము మరియు నిఃశ్రేయసరూప ఫలమును (ఆ భర) ప్రదానమొనర్చుము.॥ 3 ॥

భావార్థము :-గోవులు, అశ్వములు, మనుష్యులు, పృథివి, సూర్యుడు, చంద్రుడు [కుజుడు మంగళుడు, లేక అంగారకుడు, బుధుడు, బృహస్పతి, శుక్రుడు, శనైశ్చరుడు] మున్నగు లోకములు, నదులు, పర్వతములు, సముద్రములు, సెలయేరులు, వృక్షములు, లతలు మున్నగునవన్నియును తమ తమ గుణముల నెవరితో పొందుచుండునో, ఆయనయే అగ్నిశబ్దవాచ్యుడగు జగదీశ్వరుడు.॥ 3 ॥

1739. I praise that Omniscient God Who is kind and all - protecting, Whom all the Vedic speech approaches, Who is glorified by all earnest and active devotees of good nature. O Lord! grant knowledge and wisdom to those who sing Thy praise. || 3 ||

౧౭౪౦.ఋషిః - సత్యశ్రవా ఆత్రేయః । దేవతా - ఉషాః ।

ఛన్దః - పఙ్క్తిః । స్వరః - పఞ్చమః.

తత్ర ప్రథమా ఋక్ పూర్వార్చికే ౪౨౧ క్రమాఙ్కేఽధ్యాత్మ ప్రభావిషయే వ్యాఖ్యాతా.

అత్ర జగన్మాతా సమ్బోధ్యతే.

3 ౧ ౨ 3 ౧ ౨ 3 ౧ ౨ 3 ౨ 3 ౧ ౨
౧౭౪౦. మహే నో అద్య బోధయోషో రాయే దివిత్మతి ।
౧ ౨ 3 ౧ ౨ 3 ౧ ౨ 3 ౧ర
యథా చిన్నో అబోధయః సత్యశ్రవసి వాయ్యే
౨ర 3 ౧ ౨
సుజాతే అశ్వసూనృతే ॥ ౧ ॥

3 ౨ 3 ౨ 3 ౨ 3 ౧౨ర 3 ౨ 3 ౧ ౨
ప.వి:- మహే। నః । అద్య - అ - ద్య । బోధయ । ఉషః । రాయే । దివిత్మతీ।
౧ ౨ర 3 ౧ ౨ర 3 ౧ ౨ 3 ౨ 3 ౨ ౧
యథా । చిత్ । నః । అబోధయః । సత్యశ్రవసి - సత్య - శ్రవసి । వాయ్యే । సు
౨ర 3 ౧౨ర ౧౨ర 3
జాతే - సు -జాతే । అశ్వసూనృతే - అశ్వ - సూనృతే ॥ ౧ ॥

పదార్థః-హే **సుజాతే** సుప్రసిద్ధే **అశ్వసూనృతే** అశ్వా వ్యాప్తా సూనృతా ప్రియసత్యాత్మికా వేదవాగ్ యస్యాః తాదృశి **ఉషః** ఉషర్వత్ జాగరయిత్రీ జగన్మాతః! **దివిత్మతీ** దివ్యప్రకాశేన దేదీప్యమానా త్వమ్ **నః** అస్మాన్ **మహే రాయే** మహతేఽభ్యుదయనిఃశ్రేయసరూపాయ ఐశ్వర్యాయ **అద్య** అస్మిన్ దినేఽపి **బోధయ** జాగరూకాన్ కురు **యథాచిత్** యేన ప్రకారేణ, త్వమ్ **సత్యశ్రవసి** సత్యయశసి **వాయ్యే** వాతుం యోగ్యే తన్తువత్ సన్తాననీయేఽస్మాకం పూర్వజీవనే. [వేఞ్ తన్తుసన్తానే, ణ్యత్.] **నః** అస్మాన్ **అబోధయః** జాగరూకాన్ కృతవతీ ॥ ౧ ॥

భావార్థః- యథా ప్రాకృతికృ్యుషాః సర్వాన్ ప్రాణినః కాచిన్మాతా వా స్వసన్తానాన్ జాగరయతి సత్కర్మసు సంలగ్నాంశ్చ కరోతి తథైవ జగదీశ్వరీ జగన్మాతాఽబోధానస్మానాజన్మన ఆమరణం స్వకర్తవ్యాచరణాయ దివానిశం ప్రబోధయేద్ యేన వయం కీర్తిమభ్యుదయం నిఃశ్రేయసం చ లభేమహి ॥ ౧ ॥

౧౭౪౦. ఈ మొదటి ఋచయొక్క వ్యాఖ్య పూర్వార్చికయందలి ౪౨౧వ మంత్రమున ఆధ్యాత్మప్రభ విషయములో చేయబడియుండెను. ఇప్పుడిచట జగన్మాతను సంబోధించబడినది.

పదార్థము :-(సుజాతే) సుప్రసిద్ధమగు (అశ్వసూనృతే) వ్యాపక ప్రియమైన సత్యవేదవాణులు (ఉషః) ఉషవలె మేల్కొలుపునట్టి ఓ జగన్మాత! (దివిత్మతీ) దివ్యప్రకాశముచే దేదీప్యమానమగు నీవు (నః) మాకు (మహే రాయే) మహా అభ్యుదయము మరియు మోక్షమువంటి ఐశ్వర్యములకొరకు (అద్య) నేడు కూడ (బోధయ) అదేవిధంగా జాగరణమైనది. (యథా చిత్) ఎటుల నీవు (సత్యశ్రవసి) సత్యమగు కీర్తిమంతులు (వాయ్యే) సూదిబెజ్జములో దారమువలె వ్యాప్తమొనర్చదగిన మా పూర్వజన్మములో (నః) మమ్ము మేల్కొలిపియుంటివో అటులనే ఇప్పుడును (అబోధయః) మేల్కొలుపుము.॥ ౧ ॥

భావార్థము :-ప్రాకృతిక 'ఉష' సకల ప్రాణులను తల్లి తన సంతానముల నెటుల మేల్కొలుపునో మరియు శ్రేష్ఠకార్యములందు నియమించునో అటులనే జగదీశ్వరియగు తల్లి అజ్ఞానులమగు మనను జన్మించినది మొదలుకొని మృత్యుపర్యంతము మన కర్తవ్యపాలనకొరకు రేయింబవళ్లు మేల్కొలుపుచుండవలెను. అందువల్ల మనము కీర్తి, అభ్యుదయము మరియు మోక్షమును పొందుచుందుము.॥ ౧ ॥

1740. O Dawn of Divine Illumination! O bright burner of all sins! awaken us to-day to the acquisition of the great spiritual wealth. Thou art full of true wisdom, manifest thyself beautifully within our hearts, enabling us to listen to the inner voice or sweet and true message of God. || 1 ||

౧౭౪౧.ఋషిః - సత్యశ్రవా ఆత్రేయః । దేవతా - ఉషాః ।

ఛన్దః - పజ్క్తిః । స్వరః - పఞ్చమః.

అథ పునరపి జగన్మాతరం ప్రార్థయతే.

౧ ౨ ౩౧ ౨ ౩౧ర ౨ర
౧౭౪౧. యా సునీథే శౌచద్రథే వ్యౌచ్ఛో దుహితర్దివః ।
౧ ౨ ౩ ౧౨ ౩౧ ౨ ౩ ౧ర
సా వ్యుచ్ఛ సహీయసి సత్యశ్రవసి వాయ్యే
౨ర౩ ౧౨
సుజాతే అశ్వసూనృతే ॥ ౨ ॥

ప.వి:- యా । సునీథే - సు - నీథే । శౌచద్రథే - శౌచత్ - రథే । వ్యౌచ్ఛః- వి - ఔచ్ఛః । దుహితః । దివః । సా । వి । ఉచ్ఛ । సహీయసి । సత్యశ్రవసి - సత్య- శ్రవసి । వాయ్యే । సుజాతే - సు-జాతే । అశ్వసూనృతే - అశ్వ - సూనృతే ॥ ౨ ॥

పదార్థః-హే **సుజాతే** సుప్రసిద్ధే **అశ్వసూనృతే** అశ్వా వ్యాప్తా సూనృతా ప్రియసత్యాత్మికా వేదవాగ్ యస్యాః తాదృశి **దివః దుహితః** దివ్యప్రకాశదోగ్ధ్రి ఉషః జగన్మాతః ! **యా** ప్రసిద్ధా, త్వమ్ **శౌచద్రథే** శుచత్ పవిత్రో రథః ఆత్మరూపో రథో యస్య స శుచద్రథః, అతిశయేన శుచద్రథః శౌచద్రథః తస్మిన్. [ఛన్దసి అపత్యప్రత్యయా అతిశయార్థేఽపి భవన్తి.] **సునీథే** సునేతరి మనుష్యే **వ్యౌచ్ఛః** ప్రకాశం కరోషి, సా తాదృశీ త్వమ్ **సహీయసి** అతిశయేన సోఢ్రు సహీయః తస్మిన్ **సత్యశ్రవసి** సత్యయశసి **వాయ్యే** వాతుం యోగ్యే తన్తువత్ సన్తాననీయే మమ జీవనేఽపి **వ్యుచ్ఛ** వివేకఖ్యాతేః ప్రకాశం కురు. ॥ ౨ ॥

భావార్థః-యే పవిత్రాచరణా నేతారో జనా భవన్తి తేషు పవిత్రతాం నేతృత్వబలం చ జగన్మాత్రైవ నిదధాతి, తథైవ సాఽస్మాకమపి జీవనం పవిత్రం విధాయ వివేకఖ్యాతిప్రకాశం జనయిత్వాఽస్మాన్నిఃశ్రేయసాధికారిణః కరోతు. ॥ ౨ ॥

౧౭౪౧. ఈ మంత్రమునందును మరల జగన్మాతతో ప్రార్థించబడినది.

పదార్థము :-(సుజాతే) సుప్రసిద్ధ (అశ్వసూనృతే) వ్యాపకముగు ప్రియ సత్యవేదవాణులు గల (దివః దుహితః) దివ్యప్రకాశమును పితికి యిచ్చునట్టి ఓ జగన్మాతా! (యా) ఏ ప్రసిద్ధమగు నీవు (శౌచద్రథే) అత్యంత పవిత్రమగు ఆత్మరూప రథముగల (సునీథే) ఉత్తమ నేతృత్వమునొనర్చు

మనుష్యునిలో (వ్యౌచ్ఛః) ప్రకాశమగుచుందువో (సా) అట్టి నీవు (సహీయసి) అతి సహనశీలురు (సత్యశ్రవసి) సత్యమగు కీర్తిమంతులు (వాయ్యే) సూదిబెజ్జములో దారమువలె వ్యాప్తమొనర్చదగిన నా జీవితమందును (వ్యుచ్ఛ) వివేక ఖ్యాతిని ప్రకాశపరచుము.॥ ౨ ॥

భావార్థము :-పవిత్ర ఆచరణగల నాయకులగువారియందు పవిత్రత మరియు నేతృత్వ మను శక్తిని ఆ జగన్మాతయే నిహితమొనర్చును. ఆవిధముగనే ఆమె మా జీవితములందు పవిత్రతను నింపివేయవలెను. వివేకఖ్యాతి యను ప్రకాశమును ఉత్పన్నమొనర్చి మమ్ము మోక్షమున కధికారులనుగ నొనర్చవలెను.॥ ౨ ॥

1741. O Divine Dawn of illumination, O bringer of light of knowledge as thou dispellest the darkness in the person, who is treading upon the path of righteousness and whose chariot of body is bright (pure and healthy), so dispel our darkness and awaken us to the acquisition of great spiritual wealth. Thou art full of true wisdom, manifest thyself beautifully within our hearts and enable us to listen to the inner voice or sweet and true message of God. || 2 ||

౧౭౪౨. ఋషిః - సత్యశ్రవా ఆత్రేయః । దేవతా - ఉషాః ।

ఛన్దః - పఙ్క్తిః । స్వరః - పఞ్చమః.

అథ పునస్తమేవ విషయమాహ.

౧ ౨ ౩౨ ౩౧ ౨౩క౨ర
౧౭౪౨. సా నో అద్యాభర ద్వసుర్వ్యుచ్ఛా దుహితర్దివః ।
౨ఉ ౩ ౧౨ ౩౧ ౨ ౩ ౧ర
యో వ్యౌచ్ఛః సహీయసి సత్యశ్రవసి వాయ్యే
౨ర౩ ౧౨
సుజాతే అశ్వసూనృతే ॥ ౩ ॥

౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧౨ ౩ ౨ ౩
ప.వి:- సా। నః । అద్య - అ - ద్య । ఆభరద్వసుః - ఆభరత్ - వసుః ।
౨ ౩ ౨ ౩ ౧ ౨ర ౩ ౧ ౨ర ౧ ౨ర
వి। ఉచ్ఛ । దుహితః । దివః । యా । ఉ । వ్యౌచ్ఛః - వి - ఔచ్ఛః । సహీయసి।
౩౧ ౨ ౩ ౨ ౩ ౨ ౧ ౨ర ౨ ౧౨ర
సత్యశ్రవసి - సత్య - శ్రవసి । వాయ్యే । సుజాతే - సు -జాతే । అశ్వసూనృతే-
౧ ౨ర ౩
అశ్వ - సూనృతే ॥ ౩ ॥

పదార్థః-హే **సుజాతే** సుప్రసిద్ధే, **అశ్వసూనృతే** అశ్వా వ్యాప్తా మహతీ సూనృతా ప్రియసత్యాత్మికా వేదవాగ్ యస్యాః తాదృశి **దివః దుహితః** దివ్యప్రకాశస్య దోగ్ధ్రి జగన్మాతః ! **ఆభరద్ వసుః** ఆహరతి దివ్యాని వసూని యా తాదృశీ **సా** త్వమ్ **అద్య** అస్మిన్ దినే **నః** అస్మభ్యమ్ **వ్యుచ్ఛ** తమోగుణమవిద్యాన్ధకారం చ వివాస్య సత్త్వగుణస్య విద్యాయాశ్చ ప్రకాశం జనయ, **యా ఉ** యా ఖలు త్వమ్ **సహీయసి** అతిశయేన సహనశీలే, **సత్యశ్రవసి** సత్యయశసి **వాయ్యే** సత్సంగాయ ప్రాప్తవ్యే కస్మింశ్చిన్మహాపురుషే. [వా గతి గన్ధనయోః, ణ్యత్.] **వ్యౌచ్ఛః** ప్రకాశం జనయసి. ॥ 3 ॥

భావార్థః-జగదీశ్వరీ మాతా యథా మహాపురుషాణాం హృదయే ప్రకాశం జనయతి తథైవాస్మానపి దివ్యప్రకాశప్రదానేనానుగృహ్ణాతు. ॥ 3 ॥

౧౭౪౨. ఈ మంత్రమునందును మరల పైవిషయమే కలదు.

పదార్థము :-(సుజాతే) సుప్రసిద్ధమగు (అశ్వసూనృతే) వ్యాపకమగు ప్రియ సత్యవేదవాణులు గల (దివః దుహితః) దివ్యప్రకాశమును పితికి ఇచ్చునట్టి ఓ జగన్మాతా! (ఆభరద్వసుః) దివ్యధనములను తెచ్చునట్టి (సా) నీవు (అద్య) నేడు (నః) మాకొరకు (వ్యుచ్ఛ) తమోగుణము, లేక అవిద్యాంధకారమును దూరమొనర్చి వివేకఖ్యాతియను ప్రకాశమును వ్యాప్తపరచుము (యా ఉ) అట్టి నీవు (సహీయసి) అతి సహనశీలురు (సత్యశ్రవసి) సత్యయశస్సుగల (వాయ్యే) సత్సంగముకొరకు వచ్చియున్న ఏ మహాత్మునియందో (వ్యౌచ్ఛః) ప్రకాశము నుత్పన్నమొనర్చెదవు.॥ 3 ॥

భావార్థము :-జగదీశ్వరియగు మాత యెటుల మహాపురుషుల హృదయములో ప్రకాశము నుత్పన్నమొనర్చునో అటులనే మమ్ముకూడ దివ్యప్రకాశముచే అనుగ్రహించుగాక! ॥ 3 ॥

1742. O Divine Dawn of illumnation ! O bringer of light! grant us to day the wealth of wisdom The rest as in the previous verse. || 3 ||

౧౭౪౩.ఋషిః - అవస్యు రాత్రేయః । దేవతా - అశ్వినౌ ।

ఛన్దః - పఙ్క్తిః । స్వరః - పఞ్చమః.

తత్ర ప్రథమా ఋక్ పూర్వార్చికే ౪౧౮ క్రమాఙ్కే-ఽధ్యాత్మవిషయే శిల్పవిషయే చ వ్యాఖ్యాతా. అత్ర యోగాభ్యాసవిషయ ఉచ్యతే.

౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
౧౭౪౩. ప్రతి ప్రియతమం రథం వృషణం వసువాహనమ్ ।
౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౨ ౩
స్తోతా వామశ్వినావృషి స్తోమేభిర్భూషతి ప్రతి మాధ్వీ
౧ ౨ ౩ ౧ ౨
మమ శ్రుతం హవమ్ ॥ ౧ ॥

ప. వి: - ప్రతి । ప్రియతమమ్ । రథమ్ । వృషణమ్ । వసువాహనమ్ - వసు - వాహనమ్ । స్తోతా । వామ్ । అశ్వినా । ఋషిః । స్తోమేభిః । భూషతి । ప్రతి । మాధ్వీఇతి । మమ । శ్రుతమ్ । హవమ్ ॥ ౧ ॥

పదార్థః- హే **అశ్వినౌ** యోగశాస్త్రాధ్యాపకయోగక్రియా ప్రశిక్షకౌ! **ప్రియతమమ్** అతిశయేన ప్రియమ్, **వృషణమ్** బలవన్తమ్, **వసువాహనమ్** వసుభిః నివాసకైః మనః ప్రాణేన్ద్రియాదిభిః ఉహ్యతే ఇతి వసువాహనః తమ్ **రథమ్** ఆత్మాధిష్ఠితం దేహరథమ్ ప్రతి ఉద్దిశ్య శిష్యేషు అధ్యాత్మ శారీరయోగ ప్రశిక్షణాయేత్యర్థః **స్తోతా** యుష్మత్ప్రశంసకః **ఋషిః** తత్త్వద్రష్టా ఆచార్యః **స్తోమేభిః** ప్రశంసావచనైః **వామ్** యువామ్ **ప్రతిభూషతి** అలఙ్కరోతి, యువాం ప్రశంసతీత్యర్థః. హే **మాధ్వీ** ప్రాణానాం మధువిద్యావిదౌ! యువామ్ **మమ** యోగప్రశిక్షణార్థినః **హవమ్** ఆహ్వానమ్ **శ్రుతమ్** శృణుతమ్. ॥౧॥

భావార్థః- యే యోగప్రశిక్షణం ప్రాప్తుమిచ్ఛేయుస్తే యోగకలాకుశలౌ ప్రాణవిద్యావిదౌ యోగాధ్యాపక యోగక్రియాప్రశిక్షకౌ ప్రాప్యాష్టాఙ్గయోగవిధినా యోగమభ్యస్య సకలదుఃఖ-మోక్షమధిగచ్ఛేయుః. ॥ ౧ ॥

౧౭౪౩. ఈ మొదటిఋచ పూర్వార్చికయందలి ౪౧౮వ మంత్రము. అచ్చట ఆధ్యాత్మ విషయము మరియు శిల్ప విషయములో వ్యాఖ్యానించబడినది. ఇప్పుడిచట యోగాభ్యాస విషయములో చెప్పబడుచున్నది.

పదార్థము :- (అశ్వినౌ) యోగశాస్త్రముయొక్క అధ్యాపకులు మరియు యోగక్రియల ప్రశిక్షకులారా! (ప్రియతమమ్) అత్యంత ప్రియమగు (వృషణమ్) శక్తిశాలురు (వసువాహనమ్) నివాసకమగు మనస్సు, ప్రాణము, ఇంద్రియములు మున్నగువానిచే నడుపబడునట్టి (రథమ్) ఆత్మచే అధిష్ఠితమగు శరీరరథమును (ప్రతి) లక్ష్యముననుంచుకొని, అనగా అధ్యాత్మ మరియు శరీరరథమునకు శిక్షణనిచ్చుటకొరకు (స్తోతా) నీయొక్క ప్రశంసకులగు (ఋషిః) తత్త్వదర్శులగు ఆచార్యులు (స్తోమేభిః) ప్రశంసవచనములతో (వామ్) మీ యిరువురను (ప్రతిభూషతి) అలంకృతమొనర్చుచున్నారు. అనగా నీ ప్రశంసల నొనర్చుచున్నారు. (మాధ్వీ) ప్రాణముల మధువిద్యనెరిగినట్టి ఓ విద్వాంసులారా! మీరు (మమ) యోగశిక్షణను కోరునట్టి మాయొక్క (హవమ్) పిలుపును (శ్రుతమ్) వినుడు.॥ ౧ ॥

భావార్థము :- యోగశిక్షణను పొందదలచువారు యోగకళయందు కుశలురు, ప్రాణవిద్యనెరిగినట్టి, యోగశాస్త్రమును చదివించునట్టి మరియు యోగక్రియల ప్రశిక్షణ నొనర్చునట్టి విద్వాంసులవద్దికివెళ్లి అష్టాంగయోగముయొక్క విధులచే యోగాభ్యాసమునొనర్చి సమస్త దుఃఖములనుండి విముక్తిని పొందవలెను.॥ ౧ ॥

1743. O breaths, the vehicles and dwelling place of the soul, O showerers of joy when properly controlled, the most beloved soul, the observer in every chariot like body, the describer of all true qualities, graces you both with Vedic hymns. O learned people, well versed in the sweet Brahma Yajna, do listen to my invocation. || 1 ||

౧౭౪౪. ఋషిః - అవస్యు రాత్రేయః । దేవతా - అశ్వినా ।

ఛన్దః - పఙ్క్తిః । స్వరః - పఞ్చమః.

అథ పునరపి యోగాభ్యాసవిషయమాహ.

౩౧ ౨ ౩౧ర ౨ర ౩౧ర ౨ర
౧౭౪౪. అత్యాయాతమశ్వినా తిరో విశ్వా అహం సనా ।
౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧౨ ౩
దస్రాహిరణ్యవర్తనీ సుషుమ్నా సిన్ధువాహసా
౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
మాధ్వీ మమ శ్రుతం హవమ్ ॥ ౨ ॥

౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౩ ౨ ౧ ౨ర
ప.విః- అత్యాయాతమ్ - అతి - ఆయాతమ్ । అశ్వినా । తిరః । విశ్వాః ।
౩ ౨ ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౩ ౧ ౨ ౧ ౨ర
అహమ్ । సనా । దస్రా । హిరణ్యవర్తనీ - హిరణ్య - వర్తనీఇతి । సుషువమ్ణా -
౩ ౧ ౨ర ౧ ౨ర ౩ ౨ ౩ర ౧ ౨ ౧ ౨ర ౩
సు - సువమ్ణా । సిన్ధువాహసా - సిన్ధు - వాహసా । మాధ్వీఇతి । మమ । శ్రుతమ్ ।
౧ ౨ర
హవమ్ ॥ ౨ ॥

పదార్థః- హే **అశ్వినా** యోగాధ్యాపకయోగ క్రియాప్రశిక్షకౌ! **అత్యాయాతమ్** ఇతరాణి కార్యాణ్యతిక్రమ్య అస్మాన్ యోగం శిక్షయితుమ్ ఆగచ్ఛతమ్. అహమపి యోగం శిక్షితుమ్ **సనా** సదా **విశ్వాః** సర్వాః బాధాః **తిరః** తిరస్కరోమి. హే **దస్రా** యోగవిఘ్నానామ్ ఉపక్షేతారౌ, **హిరణ్యవర్తనీ** యోగవిద్యాప్రశిక్షణే ప్రశస్తమార్గావలమ్బినౌ, **సుషుమ్నా** సుసుమ్నౌ, శోభనం సుమ్నం సుఖం యాభ్యాం తౌ సుప్రశస్తానన్దదాతారౌ, **సిన్ధువాహసా** జ్ఞాననదీనాం వాహకౌ, **మాధ్వీ** ప్రాణానాం మధువిద్యావిదౌ యోగాధ్యాపకయోగ ప్రశిక్షకౌ! యువామ్ **మమ** యోగజిజ్ఞాసోః **హవమ్** ఆహ్వానమ్ **శ్రుతమ్** శృణుతమ్. [అత్ర 'దస్రా', 'సుషుమ్నా', 'మాధ్వీ' ఇతి సమ్బోధనాన్తేషు పదేషు పాదాదిత్వాత్ షాష్ఠేనాద్యుదాత్తత్వమ్. తతః పరం 'హిరణ్యవర్తనీ, సిన్ధువాహసా ఇత్యత్రాపి 'ఆమన్త్రితం పూర్వమవిద్యమానవత్'. అ... ౮ ।౧ । ౭౨ ఇతి పూర్వామన్త్రితస్యావిద్యమానత్వాత్ పాదాదిత్వే సతి షాష్ఠేనాద్యుదాత్తత్వమేవ, న త్వాష్టమికేన నిఘాత ఇతి జ్ఞేయమ్.]॥ ౨ ॥

భావార్థః-తావేవ యోగాధ్యాపకయోగప్రశిక్షకౌ ప్రశస్తౌ మన్యేతే యౌ యోగమార్గే సమాగతాన్ వ్యాధిస్త్యానసంశయాలస్యాదీన్ విఘ్నాన్ సరలేన విధినా దూరీకర్తుం శిక్షయతోఽపి చ మధువిద్యాఖ్యాయాః ప్రాణవిద్యాయాః ప్రదానేఽష్టాంగయోగప్రశిక్షణే చ నిపుణౌ భవతః. ॥ ౨ ॥

౧౭౪౪. ఈ మంత్రమందును మరల యోగాభ్యాస విషయమే కలదు.

పదార్థము :- (అశ్వినా) ఓ యోగముయొక్క అధ్యాపకులు మరియు యోగక్రియల ప్రశిక్షకులారా! మీ యిరువురు (అత్యాయాతమ్) సకల విఘ్నములను దూరమొనర్చి మాకు యోగమును నేర్పుటకొరకు విచ్చేయుడు. నేనుకూడ యోగమును నేర్పుటకొరకు (సనా) సదా (విశ్వాః) సమస్త బాధలను (తిరః) తిరస్కరించివేయుదును. (దస్రా) యోగవిఘ్నములను నష్టమొనర్చునట్టి (హిరణ్యావర్తనీ) ప్రశస్తమార్గము నవలంభించునట్టి (సుషుమ్ణా) ఉత్కృష్టమగు సుఖములనిచ్చునట్టి (సిన్ధువాహసా) జ్ఞాననదులను ప్రవహింపజేయునట్టి (మాధ్వీ) ప్రాణములందు విద్య నెరిగినట్టి యోగముయొక్క ఓ అధ్యాపకులారా! మరియు యోగ ప్రశిక్షకులారా! మీరు ఉభయులు (మమ) యోగ జిజ్ఞాసువునగు నాయొక్క (హవమ్) పిలుపును (శ్రుతమ్) వినుడు.॥ ౨ ॥

భావార్థము :- యోగ అధ్యాపకులు మరియు యోగప్రశిక్షకులుగ ఎట్టివారు ప్రశంసించబడుదురన, యోగమార్గములో వచ్చునట్టి వ్యాధి, స్త్యానము అనగా సమూహములు, సంశయములు, సోమరితనము మున్నగు విఘ్నములను సరళరీతిలో దూరమొనర్చుటను నేర్పునట్టి, మధువిద్యయను పేరుగల ప్రాణవిద్య నిచ్చుటయందు మరియు అష్టాంగయోగముయొక్క ప్రశిక్షణయందు చతురులైనవారు మాత్రమే ప్రశంసించబడుదురు.॥ ౨ ॥

1744. O teachers and preachers who are destroyers of ignorance and sins, who ride in a golden chariot or whose chariot of body is full of splendour, wonderful, most gracious, givers of joy, and bringers of the flood of happiness and light, lovers of sweetness, skilled in pleasure - conferring knowledge, listen to my invocation. || 2 ||

౧౭౪౫. ఋషిః – అవస్యు రాత్రేయః । దేవతా – అశ్వినౌ ।

ఛన్దః – పఙ్క్తిః । స్వరః – పఞ్చమః. అథ పునస్తమేవ విషయమాహ.

౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨౩ ౧౨ ౩ ౧౨ ౩ ౨
౧౭౪౫. ఆ నో రత్నాని బిభ్రతా వశ్వినా గచ్ఛతం యువమ్ ।
౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩
రుద్రా హిరణ్యవర్తనీ జుషాణా వాజినీవసు
౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
మాధ్వీ మమ శ్రుతం హవమ్ ॥ ౩ ॥

౨ ౩ ౧౨ర ౧౨ర ౧౨ర ౧౨ర ౩ ౨ ౧ ౨ర
ప.వి:- ఆ । నః । రత్నాని । బిభ్రతా । అశ్వినా । గచ్ఛతమ్ । యువమ్ । రుద్రా।
౧౨ర ౧౨ర ౩ ౧౨ ౩ ౨ ౩ ౧౨
హిరణ్యవర్తణీ - హిరణ్య - వర్తనీఇతి । జుషాణా । వాజినీవసూ - వాజినీ - వసూఇతి।
౩ర౧౨ ౧ ౨ర ౩ ౧ ౨ర
మాధ్వీఇతి । మమ । శ్రుతమ్ । హవమ్ ॥ ౩ ॥

పదార్థః-హే **అశ్వినా** అశ్వినౌ యోగాధ్యాపకయోగప్రశిక్షకౌ! **రత్నాని** రమణీయాని యోగసిద్ధ్యైశ్వర్యాణి **బిభ్రతా** ధారయన్తౌ **యువమ్** యువామ్ నః యోగజిజ్ఞాసూనస్మాన్ **ఆగచ్ఛతమ్** ఆయాతమ్. హే **రుద్రా**, రుద్రౌ, రుదం రోదకం యోగవిఘ్నాదికం ద్రావయతో యౌ తౌ, **హిరణ్యవర్తనీ** తేజస్విమార్గావలమ్బినౌ, **జుషాణా** జుషాణౌ ప్రీతిం కుర్వన్తౌ, **వాజినీవసూ** వాజినీ బలవతీ యోగాభ్యాసక్రియా ఏవ వసు ధనం యయోస్తౌ, **మాధ్వీ** మధుమయప్రాణవిద్యావిదౌ యోగాధ్యాపకప్రశిక్షకౌ! యువామ్ **మమ** యోగజిజ్ఞాసోః **హవమ్** ఆహ్వానమ్ **శృతమ్** శృణుతమ్.॥౩॥

భావార్థః-తావేవ యోగాధ్యాపకయోగప్రశిక్షకౌ యోగవిద్యాప్రదానే సఫలౌ జాయేతే యౌ స్వయం యోగసిద్ధిసమ్పన్నౌ యోగవిద్యాధురంధరౌ భవతః. ॥ ౩ ॥

అస్మిన్ ఖణ్డే జగదీశ్వరస్య జగన్మాతుర్యోగాభ్యాసస్య చ విషయాణాం వర్ణనాదేతత్ఖణ్డస్య పూర్వఖణ్డేన సంగతిరస్తి.

ఇత్యేకోనవింశోఽధ్యాయే తృతీయః ఖణ్డః సమాప్తః.

౧౭౪౫. ఈ మంత్రములో మరల పైవిషయవర్ణనయే కలదు.

పదార్థము :-(అశ్వినా) ఓ యోగ శాస్త్రాధ్యాపకా! మరియు యోగవిధుల ప్రశిక్షకులారా! (రత్నాని) యోగసిద్ధియొక్క రమణీయ ఐశ్వర్యములను (విభ్రతా) ధారణమొనర్చునట్టి (యువమ్) మీరిరువురు (నః) యోగజిజ్ఞాసువులమగు మావద్దికి (ఆగచ్ఛతమ్) విచ్చేయుడు (రుద్రా) రోదకములగు యోగవిఘ్నములు మున్నగువానిని తొలగించునట్టి (హిరణ్యవర్తనీ) తేజోవంతమగు మార్గము నవలంభించునట్టి (జుషాణా) ప్రీతియొనర్చునట్టి (వాజినీవసూ) యోగాభ్యాసక్రియయే ధనముగనెంచునట్టి (మాధ్వీ) మధురమగు ప్రాణవిద్యనెరుగునట్టి యోగాధ్యాపకులారా! మరియు యోగ ప్రశిక్షకులారా! మీ రుభయులు (మమ) యోగజిజ్ఞాసకులమగు మాయొక్క (హవమ్) పిలుపును (శ్రుతమ్) వినుడు.॥ ౩ ॥

భావార్థము :-స్వయముగ యోగసిద్ధులతోగూడి యోగవిద్యయందు దురంధరులగు విద్వాంసులుమాత్రమే యోగాధ్యాపకులు మరియు యోగ ప్రశిక్షకులుగ యోగవిద్య నిచ్చుటయందు సఫలీకృతులగుదురు. ॥ ౩ ॥

ఈ ఖండములో జగదీశ్వరుడు, జగన్మాత మరియు యోగాభ్యాస విషయముల వర్ణన యుండుటచే ఈ ఖండమునకు పూర్వఖండముతో సంబంధము గలదు.

పంతొమ్మిదవ అధ్యాయములో మూడవఖణ్డము సమాప్తము.

1745. Come to us o ye teachers and preachers, bringing your precious treasures of truth and peace etc., come you are devotees of God and your conduct is full of truth, rejoicing and loving, with your store of wealth of wisdom, skilled in pleasure - cemferring knowledge, come. Listen to my invocation. || 3 ||

★★★

౧౭౪౬. ఋషిః - బుధగవిష్ఠిరావాత్రేయౌ । దేవతా - అగ్నిః ।

ఛన్దః - త్రిష్టుప్ । స్వరః - ధైవతః.

తత్ర ప్రథమా ఋక్ పూర్వార్చికే ౭౩ క్రమాఙ్కే

యజ్ఞవిషయే పరమాత్మవిషయే చ వ్యాఖ్యాతా.

అత్ర యజ్ఞాగ్ని వర్ణనముఖేన జీవాత్మపరమాత్మనోర్విషయః సూచ్యతే.

౧ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
౧౭౪౬. అబో ధ్యగ్నిః సమిధా జనానాం ప్రతి ధేనుమివా
౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౨
యతీముషాసమ్ । యహ్వా ఇవ ప్ర వయా
౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨
ముజ్జిహానాః ప్ర భా నవః స స్రతే నాకమచ్ఛ ॥ ౧ ॥

౧ ౨ర ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౧ ౨ర ౧ ౨ర ౩ ౨
ప. వి:- అబోధి । అగ్నిః । సమిధా - సమ్ - ఇధా । జనానామ్ । ప్రతి । ధేనుమ్ ।
౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౨
ఇవ । ఆయతీమ్ - ఆ - యతీమ్ । ఉషాసమ్ । యహ్వాః । ఇవ । ప్ర । వయామ్ ।
౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౧ ౨ర ౧ ౨ర
ఉజ్జిహానాః । ఉత్ - జిహానాః । ప్ర । భానవః । సస్రతే । నాకమ్ । అచ్ఛ ॥౧॥

పదార్థః- **ధేనుమివ** పయస్వినీం గామివ **ఆయతీమ్** ఆగచ్ఛన్తీమ్ **ఉషాసమ్ ప్రతి** ఉషసమ్ అభిలక్ష్య **జనానామ్** యజమానానామ్ **సమిధా** సమిద్ధోమేన **అగ్నిః** యజ్ఞాగ్నిః **అబోధి** ప్రబుద్ధోఽస్తి. **వయామ్** శాఖామ్ **ప్ర ఉజ్జిహానాః** ప్రోద్గమయన్తః **యహ్వాః** ఇవ మహాన్తో వృక్షాః ఇవ **భానవః** యజ్ఞాగ్నేర్జ్వాలాః **నాకమ్ అచ్ఛ** సూర్యం ప్రతి **ప్ర సస్రతే** ప్రసరన్తి. ॥ ౧ ॥

అత్ర స్వభావోక్తి రూపమాలఙ్కారశ్చ. ॥ ౧ ॥

భావార్థః-యథోషసి సమాగతాయాం యజ్ఞాగ్నిః సూర్యం ప్రత్యుద్గచ్ఛతి తథైవో- పాసకానామాత్మాగ్నిః పరమాత్మానం ప్రతి ప్రసరతి. ॥ ౧ ॥

౧౭౪౬. ఈ మొదటి ఋచయొక్క వ్యాఖ్య పూర్వార్చికయందలి ౭౩వ మంత్రమున యజ్ఞము మరియు పరమాత్మ విషయములో యొనర్చబడినది. ఇప్పుడిచట యజ్ఞాగ్ని వర్ణనద్వారా జీవాత్మ పరమాత్మల విషయమును సూచించబడుచున్నది.

పదార్థము :- (ధేనుమ్ ఇవ) పాడియావులవలె (ఆయతీమ్) వచ్చుచు (ఉషసమ్ ప్రతి) ఉషాదేవిని లక్ష్యమునందుంచుకొని (జనానామ్) యజమానుల (సమిధా) సమిధుల హోమముచే (అగ్నిః) యజ్ఞాగ్ని (అబోధి) ప్రకాశవంతమైనది. (వయామ్) శాఖను (ప్ర ఉజ్జిహానాః) పైకెత్తుచు (యహ్వాః ఇవ) గొప్ప గొప్ప వృక్షములవలె (భానవః) అగ్నిని ప్రజ్వలింపజేయవలెను. (నాకం అచ్ఛ) సూర్యునివైపునకు (ప్ర సస్రతే) లేచుచున్నది.॥ ౧ ॥

దీనియందు స్వభావోక్తి మరియు ఉపమాలంకారము గలదు.॥ ౧ ॥

భావార్థము :- ఎటుల ఉష వచ్చుటతోనే యజ్ఞాగ్ని సూర్యునివైపువెళ్లునో అటులనే ఉపాసకుల ఆత్మరూప అగ్ని పరమాత్మవైపునకు వెళ్లిపోవును.॥ ౧ ॥

1746. As fir is wakened by the peoples' fuel to meet the dawn which cometh like a milch cow and like young trees shooting upon high their branches (or like the flocks of moving birds) its flames are mounting to the vault of heaven so is the divine spiritual fire enkindled by the fuels of Prana i.e. by the practice of Pranayama at down. Great souls being full of splendour like the rays of the sun, go to all-pervading God (Meditate on Him) and enjoy perfect bliss. || 1 ||

౧౭౪౭.ఋషిః - బుధగవిష్ఠిరావాత్రేయౌ । దేవతా - అగ్నిః ।

ఛన్దః - త్రిష్టుప్ । స్వరః - ధైవతః.

అథ పునస్తమేవ విషయమాహ.

౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౨
౧౭౪౭. అబోధి హోతా యజథాయ దేవానూర్ధ్వో అగ్నిః
౩ ౧ ౨ ౩ ౧ ౨ ౧ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
సుమనాః ప్రాతరస్థాత్ । సమిద్ధస్య రుశదదర్శి పాజో
౩ ౨ ౩౧ర ౨ర ౩ ౧ ౨
మహాన్ దేవస్తమసో నిరమోచి ॥ ౨ ॥

౧ ౨ర ౧ ౨ర ౩ ౧ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౨ ౩ ౧ ౨
ప.వి:- అబోధి । హోతా। యజథాయ । దేవాన్ । ఊర్ధ్వః । అగ్నిః । సుమనాః -
౩ ౧ ౨ర ౩ ౨ ౩ ౧౨ర ౩ ౧ ౨ర ౩
సు - మనాః । ప్రాతః । అస్థాత్ । సమిద్ధస్య - సమ్ - ఇద్ధస్య । రుశత్ । అదర్శి
౧ ౨ర ౩ ౨ ౩ ౨ ౧౨ర ౩
పాజః । మహాన్ । దేవః । తమసః । నిః । అమోచి ॥ ౨ ॥

పదార్థః-హోతా హోమసాధనః అగ్నిః **యజథాయ** యజనాయ **దేవాన్** విదుషో యజమానాన్ **అబోధి** ప్రబోధయతి. **ప్రాతః** ప్రభాతే **సుమనాః** శోభనాని మనాంసి యస్మాత్ తాదృశః **అగ్నిః** యజ్ఞాగ్నిః **ఊర్ధ్వః** ఊర్ధ్వోన్ముఖః **అస్థాత్** తిష్ఠతి. **సమిద్ధస్య** ప్రదీప్తస్య అస్య యజ్ఞాగ్నేః **రుశత్** రోచమానమ్ **పాజః** రూపమ్ **అదర్శి** దృశ్యతే. **మహాన్** మహిమోపేతః **దేవః** ప్రకాశకః ఏషోఽగ్నిః, తమసః అన్ధకారాత్ **నిరమోచి** నిర్మోచితవానస్తి. ॥ ౨ ॥

అత్రాపి స్వభావోక్తిరలఙ్కారః. ॥ ౨ ॥

భావార్థః-యథా ప్రజ్వలిత ఊర్ధ్వజ్వాలో రోచమానో యజ్ఞాగ్నిస్తమసో నిర్మోచయతి తథైవ దేదీప్యమాన ఊర్ధ్వయాత్రో రోచిష్ణురాత్మా మనోబుద్ధ్యాదీన్ తమోగుణాద్ నిర్మోచయతి. ॥ ౨ ॥

౧౭౪౭. ఈ మంత్రమునందును పై విషయవర్ణనయే కలదు.

పదార్థము :-(హోతా) యజ్ఞసాధనమగు అగ్ని (యజథాయ) యజ్ఞమొనర్చుటకొరకు (దేవాన్) విద్వాంసులు యజమానులను (అబోధి) మేల్కొలిపినారు (ప్రాతః) ప్రభాతకాలమున (సుమనాః) మనస్సులకు శుభమును గలిగించునట్టి (అగ్నిః) యజ్ఞాగ్ని (ఊర్ధ్వః) ఊర్ధ్వోన్ముఖముగ (అస్థాత్) స్థిరమైపోయినది. (సమిద్ధస్య) ప్రజ్వలితమైన ఈ యజ్ఞాగ్నియొక్క (రుశత్) ప్రకాశించుచుండు (పాజః) రూపము (అదర్శి) కాన్పించుచున్నది. (మహాన్) మహనీయమగు (దేవః) ప్రకాశరూప అగ్ని (తమసః) అంధకారమునుండి (నిరమోచి) విముక్తమొనర్చినది.॥ ౨ ॥

ఈ మంత్రమునందును స్వభావోక్తి అలంకారము గలదు.॥ ౨ ॥

భావార్థము :- ఎటుల ఉజ్వలితమై ఉన్నతజ్వాలలు గలిగిన, ప్రకాశించుచుండు యజ్ఞాగ్ని చీకటులనుండి విడిపించునో, అటులనే దేదీప్యమానమగు ఊర్ధ్వయాత్రనొనర్చు తేజస్వియగు ఆత్మ, మనస్సు, బుద్ధి మున్నగువానిని తమోగుణమునుండి విముక్తపరచును.॥ ౨ ॥

1747. Omniscient God Who is Giver of happiness and bliss, is praised by the devotees in order to please the enlightened truthful persons and to get divine virtues. When God is thus glorified, He Who is so Kind, rises aloft in the morning in the hearts of the wise devotees. When kindled within with the fuel of the Prana by the practice of Pranayama, His radiant might is made apparent and then the Great God dispels all darkness (of ignorance.) || 2 ||

౧౭౪౮. ఋషిః - బుధగవిష్ఠిరావాత్రేయౌ ; దేవతా - అగ్నిః ।

ఛన్దః - త్రిష్టుప్ । స్వరః - ధైవతః.

అథోపాస్యోపాసక విషయమాహ.

౧ ౨ ౩౧౨ ౩౧ర ౨ర౩ ౧ ౨ ౩
౧౭౪౮. యదీం గణస్య రశనామజీగః శుచిరఙ్క్తే

౧ ౨౩౧ ౨౩౨ ౧ర ౨ర
శుచిభిర్గోభిరగ్నిః । ఆ ద్దక్షిణా యుజ్యతే

౩ ౧ ౨ ౩ ౨ ౩ ౧ ౨ ౩ ౧ ౨
వాజయన్త్యుత్తానా మూర్ధ్వో అధయజ్జుహూభిః ॥ ౩ ॥

౨ ౩ ౧౨ ౩ ౨ ౧౨ర౩౧౨ ౧౨ర ౩
ప.వి:- యత్ । ఈమ్ । గణస్య । రశనామ్ । అజీగరితి । శుచిః । అఙ్క్తే ।
౧౨ర ౧౨ర ౩౨ ౧౨ర ౩ ౧ ౨ ౩ ౨
శుచిభిః । గోభిః । అగ్నిః । ఆత్ । దక్షిణా । యుజ్యతే । వాజయన్తీ । ఉత్తానామ్ ।
౩ ౨ ౩ ౧ ౨
ఊర్ధ్వః । అధయత్ । జుహూభిః ॥ ౩ ॥

పదార్థః-యత్ యదా **ఈమ్** అయమ్ ఉపాసకః **గణస్య** స్తోత్రసమూహస్య **రశనామ్** శృఙ్కలామ్ **అజీగః** గృణాతి శబ్దయతి. [గృ శబ్దే ధాతోర్లడర్థే లుఙ్.] తదా **శుచిః** పవిత్రః శోచమానశ్చ **అగ్నిః** పరమేశ్వరః **శుచిభిః** పవిత్రైః శోచమానైశ్చ **గోభిః** తేజోభిః **అఙ్క్తే** తం ప్రకాశయతి. [అఞ్జూ వ్యక్తిమ్రక్షణకాన్తి గతిషు.] **ఆత్** తదనన్తరమ్ **వాజయన్తీ** ఉపాసకం బలినం కుర్వతీ **దక్షిణా** ఆత్మసమర్పణక్రియా **యుజ్యతే** ప్రవర్తతే. **ఊర్ధ్వః** సర్వోన్నతో జగదీశ్వరః **జుహూభిః** వాగ్భిః. [వాగ్ జుహూః. తైః ... ఆ... ౨।౧౭।౨.] **ఉత్తానామ్** ఉద్గతాం స్తుతిమ్ **అధయత్** పిబతి. ॥ ౩ ॥

భావార్థః- ఉపాసకస్య హృదయాన్నిర్గతాం పవిత్రాం స్తుతిం జగదీశ్వరోఽవశ్యం స్వీకరోత్యుపాసకం చ కృతకృత్యం విదధాతి. ॥ ౩ ॥

౧౭౪౮. ఈ మంత్రములో ఉపాస్య, ఉపాసకుల విషయవర్ణనకలదు.

పదార్థము :- (యత్) ఎపుడు (ఈమ్) ఈ యుపాసకులు (గణస్య) స్తుతిసమూహముల (రశనామ్) గొలుసుల (అజీగః) ధ్వనినొనర్చుదురో, అపుడు (శుచిః) పవిత్రము మరియు దేదీప్యమానముగు (అగ్నిః) పరమేశ్వరుడు (శుచిభిః) పవిత్రము మరియు దేదీప్యమానముగు (గోభిః)

తేజముతో (అఙ్క్తే) దానిని ప్రకాశపరచును (ఆత్) తదనంతరము (వాజయన్తీ) ఉపాసకులను బలశాలురనుగ నొనర్చుచు (దక్షిణా) ఆత్మసమర్పణక్రియను (యుజ్యతే) ప్రవృత్తిచేయును (ఊర్ధ్వః) అపుడు సర్వోన్నత జగదీశ్వరుడు (జుహూభిః) వాణులద్వార (ఉత్తానామ్) ఉచ్చారణమొనర్చుచున్న స్తుతులను (అధయత్) పానమొనర్చును.॥ 3 ॥

భావార్థము :- ఉపాసకుల హృదయములనుండి వెడలినట్టి పవిత్రమగు స్తుతులను పరమేశ్వరుడు అవశ్యముగ స్వీకరించును. మరియు ఉపాసకులను కృతకృత్యులనుగ నొనర్చును.॥ 3 ॥

1748. When the Supreme Leader (God) takes the hand of the band of devotees, it (the band of devotees) becoming pure by the pure speech of God, (contained in the Veda) begins to understand the real nature of Dharma, (righteousness) adharma (un-righteousness) truth and untruth etc., it shines forth with brilliant rays of wisdom. Then it becomes full of increasing power and being elevated, enjoys that power with the mind. || 3 ||

౧౭౪౯. ఋషిః - కుత్స ఆఙ్గిరసః । దేవతా - ఉషాః । ఛన్దః - త్రిష్టుప్ । స్వరః - ధైవతః.

అథోపర్యుషాస్తేనాధ్యాత్మికీం ప్రభాం వర్ణయతి.

౧౭౪౯. ఇదం శ్రేష్ఠం జ్యోతిషాం జ్యోతిరాగాచ్చిత్రః ప్రకేతో
అజనిష్ట విభ్వా । యథా ప్రసూతా సవితుః సవాయైవా
రాత్ర్యుషసే యోనిమారైక్ ॥ ౧ ॥

ప.వి:- ఇదమ్ । శ్రేష్ఠమ్ । జ్యోతిషామ్ । జ్యోతిః - ఆ - అగాత్ । చిత్రః । ప్రకేతః - ప్ర - కేతః । అజనిష్ట । విభ్వా - వి - భ్వా । యథా । ప్రసూతా - ప్ర- సూతా । సవితుః । సవాయ । ఏవ । రాత్రి । ఉషసే । యోనిమ్ । ఆరైక్ ॥ ౧ ॥

పదార్థః- ఇదమ్ ఏతత్ **జ్యోతిషామ్** అగ్నివిద్యుదాదీనాం మధ్యే **శ్రేష్ఠమ్** ప్రశస్యతమమ్ **జ్యోతిః** ఉషాః **ఆగాత్** ఆగమత్. **చిత్రః** అద్భుతః **విభ్వా** విభుః. [అత్ర 'సుపాం సులుక్' ... అ... ౭ ।౧ ।౩౯ ఇతి విభక్తేరాకారాదేశః.] **ప్రకేతః** ప్రకాశః **అజనిష్ట** ఉత్పన్నోఽస్తి. **యథా** యేన ప్రకారేణ

ప్రసూతా ఉత్పన్నా ఏషా ఉషాః **సవితుః** ఆదిత్యస్య **సవాయ** ఉత్పత్తయే భవతి **ఏవా** ఏవమ్ **రాత్రీ** నిశా. [అత్ర 'రాత్రేశ్చాజసౌ' అ. ౪ । ౧ । ౩౯ ఇతి రాత్రిశబ్దాన్ జీప్.] **ఉషసే** ఉషసో జన్మార్థమ్ **యోనిమ్** అన్తరిక్షమ్ **ఆరైక్** అరిచత్. [రిచిర్ విరేచనే, లుజి 'ఇరితో వా'. అ. ౩ । ౧ । ౫౭ ఇతి చ్లేర్వైకల్పికేఙి జి 'అరిచత్, అరైక్షీత్' ఇతి ప్రాప్తే ఛాన్దస శ్లేర్లుక్.] ॥ ౧ ॥

యాస్కాచార్యో మన్త్రమిమమేవం వ్యాఖ్యాతవాన్ - [ఇదం శ్రేష్ఠం జ్యోతిషాం జ్యోతిరాగమత్. చిత్రం ప్రకేతనం ప్రజ్ఞాతతమమ్ అజనిష్ట విభూతతమమ్. యథా ప్రసూతా సవితుః ప్రసవాయ రాత్రిరాదిత్యస్య, ఏవం రాత్ర్యుషసే యోని మరిచత్ స్థానమ్. నిరు. ౬ । ౧౯.]

అత్రోపమాలఙ్కారః స్వభావోక్తిశ్చ. 'జ్యోతి' ఇత్యస్యావృత్తౌ యమకమ్, 'సవి, సవా' ఇత్యత్ర ఛేకానుప్రాసః. ప్రాకృతిక్యా ఉషసో వర్ణనేనాధ్యాత్మిక్యుషా వ్యజ్యతే. ॥ ౧ ॥

భావార్థః- యథా రాత్ర్యన్ధకారం సమాప్య జ్యోతిష్మత్యుషా గగనే ప్రాదుర్భవతి జ్యోతిష్మత్తరం సూర్యం చావిర్భావయతి తథైవావిద్యాయా గాఢం తమో విచ్ఛిద్య జ్యోతిష్మత్యధ్యాత్మప్రభా ప్రాదుర్భూయ జ్యోతిష్మత్తమాం పరమాత్మప్రభాం ప్రకటయతి ॥ ౧ ॥

౧౭౪౯. ఈ మంత్రములో ఉషయొక్క దృష్టాంతముచే ఆధ్యాత్మిక ప్రభయొక్క వర్ణన చేయబడినది.

పదార్థము :- (ఇదమ్) ఈ (జ్యోతిషామ్) అగ్ని విద్యుత్తు మున్నగు జ్యోతులలో (శ్రేష్ఠమ్) శ్రేష్ఠమగు (జ్యోతిః) ఉషాజ్యోతి (ఆగాత్) వచ్చియున్నది. (చిత్రః) అద్భుతమగు (విభ్వా) వ్యాపకమగు (ప్రకేతః) ప్రకాశము (అజనిష్ట) ఉత్పన్నమైనది (యథా) ఎటుల (ప్రసూతా) ఉత్పన్నమైన ఈ ఉష (సవితుః) సూర్యుని (సవాయ) ఉత్పన్నముకొరకు ఆకాశమును వట్టిగ, అనగా ఖాళీ చేసినది. (ఏవా) ఇదేవిధముగ (రాత్రీ) రాత్రియును (ఉషసే) ఉషయొక్క జన్మముకొరకు (యోనిమ్) ఆకాశమును (ఆరైక్) ఖాళీచేసివేసినది.

